Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com








| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 92 | గురువారం | డిసెంబర్ 11, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No :92 | Thursday | 11 December 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే గడుపుతున్నారు

**ప్రియాంకా గాంధీ కౌంటర్**

న్యూఢిల్లీ:

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందిం చారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపు తున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు.

- మిగతా 2లో..

## పనిని బట్టి ఫలితమే కాదు



**అధికారుల వ్యవహార శైలీ బాగుండాలి**

- నెగటివ్ వద్దు...పాజిటివ్ ఆలోచనలతో పనిచేయండి
- ప్రభుత్వ ఆదేశాలు ఎలా అమలు చేయాలో చూడాలి
- హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : హెచ్వోడీలు, కార్యదర్శుల సదస్సులో వారిని ప్రేరేపించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు. అధికారులు ఎవరూ ప్రతికూల ఆలోచనలు చేయవద్దన్నారు. ఏ పని చెప్పినా, ఏ కార్యక్రమం తలపెట్టినా కొందరు ప్రతికూల ఆలోచనలు చేస్తున్నారని, ఎలా ఆ పనిచేయకుండా ఉండాలి అనే విధంగా కొంతమంది ఆలోచిస్తున్నారని అన్నారు. ఈ పద్ధతిని విడనాడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒక కార్యక్రమం తలపెట్టినా, ఒక ఆదేశం ఇచ్చినా సానుకూలంగా తీసుకుని దాన్ని అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వంలో ఏ స్థాయిలో అధికారి అయినా పాజిటివ్ ఆలోచనలతో పనిచేయాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. "

2 లో

చాలా మంది అధికారులు ఎంతో అదుతేంగా పనిచేస్తారు...మంచి ఫలితాలు చూపిస్తారు అయితే వారి వ్యవహార శైలి, అనుసరించే విధానం కూడా బాగుండాలి. ప్రజలు, అర్జీదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించే విధానాన్ని అలవర్చుకోవాలి. ఎంత మంచి ఫలితం సాధించినా...ఆ అధికారి ప్రవర్తన కూడా కూడా ముఖ్యమే" అని సీఎం అన్నారు. "ప్రభుత్వంలో అనేక శాఖల్లో 18 నెలల్లో చాలా మార్పులు తెచ్చాం. అయితే దేవాదాయ, రెవెన్యూ శాఖల్లో ఇంకా చాలా మార్పులు రావాల్సి ఉంది. ఈ రెండు శాఖలు ఇంకా పికప్ అవ్వాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత తిరుమల శ్రీవారి ఆలయంలో అనేక మార్పులు తెచ్చాం. ఆ తరహా మార్పులు దేవాదాయ శాఖలోని ప్రతి దేవాలయంలో రావాలి. ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ ఆన్ లైన్‌లో పొందే పరిస్థితి రావాలి. అన్ని సేవలు ఆన్ లైన్‌లో రావడానికి జనవరి 15 డెడ్ లైన్. దానికి అవసరమైన కసరత్తు పూర్తి చేసి ఆన్ లైన్ సేవలు అందుబాటులో ఉంచాలి"అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## నా శాఖలో 10 వేల ప్రమోషన్లు ఇచ్చాం


- పవన్ కల్యాణ్
- ఉద్యోగులతో పవన్ కల్యాణ్ మాటామంతీ
- టీటీడీలో అవినీతిని బయటకు తీస్తామన్న డిప్యూటీ సీఎం
- జీతాలు ఆలస్యం చేస్తున్న సర్పంచ్‌లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

గత ప్రభుత్వ హయాంలో బదిలీలు, పదోన్నతులకు రేట్ కార్డ్ పెట్టి వ్యాపారం చేశారని, తమ ప్రభుత్వంలో మాత్రం పారదర్శకంగా అర్హతకే ప్రాధాన్యత ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగుల తో నిర్వహించిన 'మాటామంతీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా తన శాఖలో పెండింగ్‌లో ఉన్న 10 వేల పదోన్నతులను పూర్తి చేశామని ఆయన వెల్లడించారు.



2 లో..



## పాలన అంటే ప్రజలు మెచ్చేలా ఉండాలి

- ప్రజా శ్రేయస్సు కోసం బిజినెస్ రూల్స్ మార్చండి
- మాట ఇచ్చాం..విద్యుత్ ఛార్జీలు పెంచం
- వినూత్న ఆలోచనలతో ప్రజలకు సేవలు..అభివృద్ధి పనులు
- చాలా శాఖలు గాడిన పడ్డాయి
- ఇంకొన్ని మరింత గేరప్ కావాలి
- రాష్ట్రానికున్న అప్పులన్నింటినీ రీ-షెడ్యూల్ చేస్తున్నాం
- ఏపీ బ్రాండ్ తిరిగి తెచ్చాం... పెట్టుబడులు వచ్చాయి
- మంత్రులు, కార్యదర్శులు, హెచ్వోడీల సమావేశంలో ప్రారంభ ఉపన్యాసంలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ప్రజలు మెచ్చే పాలన అందించే దిశగా ప్రతి విభాగం, ప్రతి అధికారి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్ సవరించుకోవాలని సూచించారు. సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీల కానారేన్సు జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులు హాజరయ్యారు.

వ ృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. అలాగే మూడు, నాలుగు త్రైమాసికాల్లో సాధించాల్సిన లక్ష్యాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

2 లో



## కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన

- వైయస్సార్సీపీ ఉద్యమానికి అన్నివర్గాల ప్రజల మద్దతు
- 175 నియోజకవర్గాల పరిధిలో కోటికి పైగా సంతకాలు
- సంతకాల ప్రతులను డిజిటలైజ్ చేసి గవర్నర్‌కి సమర్పిస్తాం
- ఈనెల 18న మాజీ సీఎం వైయస్ జగన్ గారి నేతృత్వంలో గవర్నర్‌కి అందజేత
- వైయస్సార్సీపీ నాయకురాలు విడదల రజని

వివరాలు 2లో..

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

- బొత్స సత్యనారాయణ
- చంద్రబాబుది ఎప్పుడూ కార్పొరేట్ పక్షపాతమేనని విమర్శ
- కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామన్న బొత్స
- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజయనగరంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.



వివరాలు 2లో..



## జనవరి నుండి రద్దైన 85,000 వీసాలు

వాషింగ్టన్ : జనవరి నుండి 85,000 వీసాలు రద్దు చేయబడ్డాయని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. ట్రంప్ యంత్రాంగం వలసదారుల నిబంధనలను కఠినతరం చేయడం, సరిహద్దు ఆంక్షలతో ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రకటించింది. "జనవరి నుండి 85,000 వీసాల రద్దయ్యాయి.

- మిగతా 2లో..

## రాజ్యాంగాన్నే సవరించారు

- బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటి!
- ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదు
- అనవసర ఫైళ్లు సృష్టించే విధానం పోవాలి
- 18 నెలల పాలనపై సమీక్షించుకుందాం
- భవిష్యత్‌పై లక్ష్యాలు పెట్టుకుందాం!
- మంత్రులు, హెచ్‌ఓడీలు, సెక్రటరీలతో సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

మంత్రులు, హెచ్వోడీలు, సెక్రటరీలతో సదస్సులో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజ్యాంగాన్నే అనేక సార్లు సవరించుకున్నాం. ప్రజలకు మంచి చేయడానికి బిజినెస్ రూల్స్ మార్చుకుంటే తప్పేంటని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఫైళ్ల క్లియరెన్స్ వేగవంతం చేయడమే కాదని...అనవసర ఫైళ్లు స ృష్టించే విధానం మారాలని స్పష్టం చేశారు. దీని కోసం అవసరం అయితే బిజినెస్ రూల్స్‌ను మార్చాలని సీఎం అన్నారు. పాలనను సులభతరం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని...దీని కోసం అధికారులు అనవసరంగా ఉన్న నిబంధనలను తొలగించాలన్నారు. శాఖల్లో పూర్తిస్థాయి మార్పులు తీసుకురావాలని..

2 పేజీలో..



## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు

- కేసు దర్యాప్తునకు సీఐడీ, ఏసీబీకి గ్రీన్ సిగ్నల్
- నిందితుడి ఆస్తులు, లోక్ అదాలత్ రాజీపై విచారణకు ఆదేశం
- అప్పటి టీటీడీ అధికారి పోస్టుమార్టం నివేదిక సమర్పించాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేచ్ఛనిస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది.

వివరాలు 2లో..



ప్రజాభూమి
గురువారం, డిసెంబర్ 11, 2025


# పాలన అంటే ప్రజలు మెచ్చేలా ఉండాలి

మొదటి పేజీ తరువాయి

జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా డ్రివెన్ గవర్నెన్సు అంశాలపై సూచనలు చేశారు. దీంతో పాటు సూపర్ సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్సు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారంపై హెచ్ఓడీలకు సీఎం సూచనలు చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు వాటి ఫలితాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ..'18 నెలల పాలను సమీక్షించుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాల గురించి చర్చించకుని ఆ దిశగా అందరూ పని చేయాలి. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది... ప్రజలు మెచ్చే పాలన అందించాలి. ఫైళ్లు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారంతో డేటా లేక్ వ్యవస్థ సిద్ధం అయ్యింది. ఈ సమాచారంతో ఇకపై డేటా డ్రివెన్ గవర్నెన్స్ దిశగా అందరూ పని చేయాలి. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోంది. అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయి. విశాఖలో 1 గిగా వాట్ సామర్ధ్యంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ప్రధానిని మైక్రో సాఫ్ట్ సీఈఓ సత్యనాదెళ్ల కలిశారు. రూ.1.50 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమని చెప్పారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చు. ప్రజల అవసరాల కోసం రాజ్యాంగాన్నే చాలాసార్లు సవరణలు చేశారు. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ ఆఫీసులకు వచ్చే పరిస్థితి ఉండకూడదు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరే పరిస్థితి రావాలి. గత పాలకులు పూర్తిగా కేంద్ర ప్రాయోజిత పథకాలను అస్తవ్యస్తం చేశారు. గత ప్రభుత్వం అవలంభించిన విధానాలతో కేంద్ర ప్రభుత్వం ఏకంగా నిబంధనలే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్దరించాం. వీటిని మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలి. గత పాలకుల నిర్వాకం వల్ల ఏపీ బ్రాండ్ దెబ్బతింది. దానివల్ల అభివ ృద్ధి ఆగిపోయింది. ఆదాయం తగ్గింది. క్రెడిట్ రేటింగ్ తగ్గిపోవటం వల్ల వడ్డీల భారం పెరిగింది. ఇప్పుడు ఉన్న అప్పును, వడ్డీలను రీ-షెడ్యూలింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి. అన్ని ప్రభుత్వ శాఖలూ, విభాగాలు ఆడిట్ పరిధిలోకి రావాల్సిందే. ప్రధాని నరేంద్ర మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి సుపరిపాలన, అభివ ృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ హామీ ఇచ్చాం. ఆ దిశగా పాలన సాగేలా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ పని చేయాలి"అని సీఎం స్పష్టం చేశారు.

**విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గిస్తాం :** 'స్వరా?ంధ్ర విజన్ యూనిట్లను రేషనలైజ్ చేసి గ్రామ, పట్టణ ప్రాంతాల్లో అవసరమైనట్టుగా విధులు చేపట్టేలా మార్చుకుందాం. ప్రతీ ప్రభుత్వ శాఖ ఓ మంచి ఫలితాల కోసమే పనిచేస్తోంది. ఆ ప్రయోజనాలు ప్రజలకు తెలియాలి. విద్య, విద్యుత్, నీటి భద్రత, వ్యవసాయం, వైద్యం సహా వివిధ శాఖల్లో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ప్రజలపై భారం పడకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే... సంస్కరణల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా చూస్తున్నాం. పీపీఏలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ.9 వేల కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్ లో యూనిట్ విద్యుత్ ను రూ.5.19 చొప్పున కొనుగోలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దానిని రూ.4.92కు తగ్గించాం. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చింది. కానీ దీని వల్ల ప్రజలపై భారం పడుతుంది. అందువల్ల ఈఆర్సీ సూచనల అమల ఆలోచన చేయడం లేదు. ప్రజలపై భారం వేయకూడదని నిర?యించాం. విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. ఐదేళ్లల్లో విద్యుత్ కొనుగోలు ధరను రూ. 4కు తగ్గించేలా క ృషి చేస్తున్నాం. అందరం కలిసి సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం. ఒక్క పెన్షన్లలోనే ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్లకు పైగా పేదలకు పంపిణీ చేశాం. ఏపీ బ్రాండ్ అనేది చాలా స్ట్రాంగ్ బ్రాండ్. గత పాలకుల వల్ల ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ బ్రాండ్ తిరిగి తీసుకురాగలిగాం. విశాఖ సదస్సులో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. మన యువతకు ఉద్యోగాలు కూడా వస్తాయి. ఎప్పటికప్పుడు ఎస్ఐపీబీలు పెట్టుకుని పెట్టుబడులకు ఆమోదం తెలుపుతున్నాం. మొదటి త్రైమాసికంలో 12.02 శాతం గ్రోత్ రేట్ వచ్చింది. రెండో త్రైమాసికంలో 11.28 శాతం వ ృద్ధి నమోదు అయ్యింది. 8.70 శాతం జాతీయ సగటు కంటే ఎక్కువ ప్రగతి సాధించగలిగాం. ఇక భవిష్యత్ కాలానికి 17.11 శాతం లక్ష్యంగా పెట్టుకున్నాం. నీటి భద్రత విషయంలో ముందు చూపుతో పని చేశాం. సాగు నీటి ప్రాజెక్టుల్లో 944 టీఎంసీల నిల్వ చేసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**అధికారుల ఆలోచనా విధానం మారాలి :** "ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచన చేసి అభివ ృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... అభివ ృద్ధి పనులు ఆగకుండా చూడాలి. ఈ విధంగా చేయాలంటే అధికారులు వినూత్నంగా ఆలోచన చేయాల్సి ఉంటుంది. రాష్ట్రాన్ని జోన్లుగా, రీజియన్లుగా, కారిడార్లుగా, క్లస్టర్లుగా హబ్ లుగా విభజించుకుని అభివ ృద్ధి చేయాలని నిర?యించాం. అన్ని శాఖలు, అన్ని ప్రభుత్వ సేవల్లో ప్రజల్లో సంత ృప్త స్థాయిని నమోదు చేస్తున్నాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చక్కగా వ్యవహరించాలి. టీటీడీ పనితీరు మెరుగు అవుతోంది. కానీ దేవదాయ శాఖ పని తీరు మెరుగు పడడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలి. జనవరి 15 నాటికి అన్ని సేవలూ ఆన్ లైన్లో సేవలందించే పరిస్థితి రావాలి."అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !



లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యలు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించడ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పలను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ తోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్ప పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్ప లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి
నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్ప పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్ప పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

## ప్రపంచంలో ఎక్కడా ఇలా జరగడంలేదు

ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టామని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేత ృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పుడూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉంటుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని బొత్స ఆరోపించారు. దీనివల్ల మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) నుంచి అనుమతులు రాకుండా పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంపై ఉన్న రూ. 2.60 లక్షల కోట్ల అప్పుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. గుర్ల మండలంలో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విషయంలో రైతుల అభిప్రాయానికే తమ ప్రాధాన్యత అని బొత్స స్పష్టం చేశారు. ఎక్కువ మంది రైతులు వ్యతిరేకిస్తే, వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు



కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది.ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది. అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేష స్పందన

**ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన మెమోలే ఈ కోటి సంతకాలని, ప్రజల నిర్ణయాలను గౌరవించకుండా నియంతలా ముందుకెళితే ఈ కూటమి ప్రభుత్వం పతనం కావడం ఖాయమని వైయస్సార్సీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా మూర?ంగా వ్యవహరిస్తే ఆ నిర్ణయమే ఈ ప్రభుత్వానికి మరణశాసనంగా మారుతుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైటీకరణను వ్యతిరేకిస్తూ రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వైయస్సార్సీపీ నిర్వహించిన ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, యువత, ఉద్యోగులు, మేథావులు, వివిధ రంగాల నిపుణులు స్వచ్ఛందంగా తరలివచ్చి కోటి సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారని విడదల రజని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో సూదికి దూదికి కూడా కరువొచ్చిందని, అంబులెన్సులు మూతబడ్డాయని, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందని ఆమె మండిపడ్డారు. చివరికి మంత్రి సైతం ఈ విషయాన్ని అంగీకరించారని వెల్లడించారు. గత వైయస్సార్సీపీ హయాంలో వైద్యారోగ్య రంగంలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు, ఇప్పుడు కూటమి పాలనలో నిర్వీర్యం అవుతున్న తీరుని ప్రజలు గ్రహించారు కాబట్టే కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి మద్ధతు పలుకుతున్నారని విడదల రజని వివరించారు. వైయస్సార్సీపీ సేకరించిన కోటి సంతకాల ప్రతులను డిజిటలైజ్ చేసి ఆ రికార్డులను డిసెంబర్ 18న మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ నేతృత్వంలో గవర్నర్ కి అందజేయడం జరుగుతుందని మాజీ మంత్రి విడదల రజని వెల్లడించారు.

ప్రజా ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా వైయస్సార్సీపీ అలుపెరుగని పోరాటాలు చేస్తోంది. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైయస్సార్సీపీని లేకుండా చేయాలన్న కూటమి కుట్రలను అధిగమిస్తూ యువత, ఉద్యోగులు, మహిళలు, కార్మికుల పక్షాన పోరాడుతున్నాం. వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం.. ఏ వర్గానికి ఆపదొచ్చినా వారి పక్షాన నిలబడి వైయస్సార్సీపీ గళమెత్తుతోంది. ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించే దిశగా ఏడాదిన్నరగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై నినదిస్తూనే ఉన్నాం. అందులో భాగంగానే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణతో వైయస్సార్సీపీ ఒక పెద్ద ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించింది. చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకునేందుకు వైయస్సార్సీపీ తలపెట్టిన ఉద్యమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారు ఇచ్చిన ఈ పిలుపునకు ప్రజలు భారీగా తరలి వచ్చి సంతకాలతో మద్దతు పలికారు. చంద్రబాబు తీసుకున్న ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోటి మందికి పైగా ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే సంతకాలు చేశారు. లోకేష్ చెప్పే టీడీపీ ఫేక్ సభ్యత్వాలు మాదిరిగా కాకుండా, చంద్రబాబు ప్రకటించే ఫేక్ పెట్టుబడుల ఒప్పందాల మాదిరిగా కాకుండా, సూపర్ సిక్స్ ఫేక్ హామీల మాదిరిగా కాకుండా ప్రజలు స్పష్టంగా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగంగా పేపర్లపైన చేసిన సంతకాలు. కిక్ బ్యాగ్స్ కోసం పేద విద్యార్థుల మెడికల్ సీటు కలను పణంగా పెడుతూ, వైద్యాన్ని పేదలకు అందని ద్రాక్షగా మారుస్తూ జరుగుతున్న కుట్రలను గుర్తించిన ప్రజలు ప్రైవేటీకరణ వద్దని నినదిస్తూ ప్రభుత్వానికిచ్చిన మెమోనే ఈ కోటి సంతకాలు. వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేసేలా నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే కూటమి ప్రభుత్వం వచ్చీ రాగానే పెండింగ్ పనులు పూర్తి చేయకుండా ఆ నిర్మాణాలను ఎక్కడికక్కడ ఆపేసింది. 108, 104 అంబులెన్స్‌లు కనుమరుగు చేసింది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ను తీసేసింది. బిల్లులు పెండింగ్ పెట్టి ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసింది. వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తే కూటమి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టేసింది. ఎకరా వంద రూపాయల చొప్పున మెడికల్ కాలేజీల భూములను అప్పనంగా ప్రైవేటుకు ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతిటితో ఆగకుండా ప్రభుత్వ ఆస్పత్రులను వారికే ఇచ్చేసింది. అందులో పనిచేస్తున్న వైద్యులు, ఇతర సిబ్బందికి రెండేళ్లపాటు ప్రభుత్వమే జీతాలు ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. పేదల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కమీషన్ల కోసం చంద్రబాబు చేస్తున్న ధన యజ్ఞాన్ని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారు. దానికి సాక్ష్యమే వైయస్సార్సీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు వచ్చిన అపూర్వ స్పందన. ప్రైవేటీకరణ నిర్ణయం చాలా గొప్పదన్నట్టు కూటమి నాయకులు చేస్తున్న ప్రచారం ఆపేస్తే మంచిది. ఇప్పటికైనా ప్రజల నిర్ణయాన్ని గౌరవించి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు వెనక్కి తీసుకోవాలి.కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని భారీగా విజయవంతం చేసిన వైయస్సార్సీపీ శ్రేణులందరికీ పార్టీ తరఫున కృతజ్ఞతాభినందనలు. రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 10న రచ్చబండ పేరుతో ప్రతి గ్రామంలో మొదలైన కోటి సంతకాల ఉద్యమంలో ఎంతోమంది విద్యార్థులు, యువత, మేథావులు, వివిధ రంగాల నిపుణులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేశారు. ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు తగ్గకుండా చేయాలనుకుంటే అంతకుమించి అనూహ్య స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా నవంబర్ 12న రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించి మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాం. గడిచిన రెండు నెలలుగా స్టాప్ ప్రైవేటైజేషన్ పేరుతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో చర్చలు జరుపుతూ నష్టాలను వివరిస్తూ వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అవగాహన కల్పించారు. తమకు ఎదురైన అనుభవాలను పార్టీ నాయకులు మీడియాకు వివరించడం కూడా జరిగింది. 26 జిల్లాల్లో ఊహించని స్పందన వచ్చింది. ఇప్పటికే నియోజకవర్గాల్లో సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రాలకు తరలించడం జరిగింది. ప్రత్యేక బాక్సుల్లో జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయానికి తరలించడం జరుగుతుంది. ఈ నెల 18న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారి నేతృత్వంలో పార్టీ నాయకులు రాష్ట్ర గవర్నర్‌కి సమర్పించడం జరుగుతుంది. ప్రజలే తమ పేరు నియోజకవర్గం, గ్రామం, మొబైల్ నంబర్, సంతకాలను పేపర్లపై పొందుపరిచారు. ఈ మొత్తం సంతకాలను డిజిటలైజ్ చేసి గవర్నర్‌కి అందించడం జరుగుతుంది. కోటి మంది ప్రజల గుండె చప్పుడుగా ఈ కోటి సంతకాలను ప్రభుత్వం పరిగణించి పీపీపీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ప్రజా నిర్ణయాన్ని కాదని ముందుకెళితే ఈ కోటి సంతకాలు ప్రభుత్వం పతనానికి శాసనంగా మారతాయని వైయస్సార్సీపీ హెచ్చరిస్తుంది.

ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని మంత్రి స్వయంగా చెప్పాడంటే వైద్యారోగ్య రంగం నిర్వీర్యం అయిందని ప్రభుత్వమే అంగీకరించినట్టు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో వైద్యారోగ్య రంగాన్ని పథకం ప్రకారమే నిర్వీర్యం చేస్తూ వచ్చింది. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ లక్ష్యంగా దూది సూది కూడా అందుబాటులో లేనివిధంగా ప్రభుత్వ వైద్యశాలలను మార్చేశారు. వైద్యం ప్రభుత్వ బాధ్యత కాదన్నట్టు వ్యవహరిస్తున్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం ఈ ప్రభుత్వానికి మరణశాసనంగా మారబోతోంది. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే దించేసే రోజులు త్వరలోనే రాబోతున్నాయని స్పష్టంగా చెబుతున్నా. ఇప్పటికే దేశంలోని కొన్ని రాష్ట్రాలు ఈ ప్రైవేటీకరణ నిర్ణయం మంచిది కాదని వెనక్కి తీసుకున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి. హిట్లర్ మాదిరిగా నియంత పాలన సాగిస్తున్న చంద్రబాబుకి హిట్లర్‌కి పట్టిన గతే పడుతుందని విడదల రజని హెచ్చరించారు.

## మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే గడుపుతున్నారు

డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు. రాహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్విందర్ సింగ్ తెలిపారు.

## నా శాఖలో 10 వేల ప్రమోషన్లు ఇచ్చాం

పల్లెలే దేశానికి వెన్నెముక అనే నమ్మకంతోనే పంచాయతీరాజ్ శాఖను తాను తీసుకున్నానని పవన్ తెలిపారు. తన తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగేనని, ప్రమోషన్ కోసం ఒక కుటుంబం ఎలా ఎదురుచూస్తుందో తనకు తెలుసని గుర్తుచేసుకున్నారు. అందుకే బాధ్యతలు చేపట్టగానే పదోన్నతులపై ద ృష్టి సారించానన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు చేసినా అర్హత, అనుభవం, పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఇచ్చామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొందరు ఉద్యోగులు తమ సమస్యలను పవన్ ద ృష్టికి తీసుకొచ్చారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు, బిల్లులు ఆలస్యమవుతున్నాయని వాపోయారు. దీనిపై తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్, నిర్లక్ష్యంగా వ్యవహరించే సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల జీతాలు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారిపై ఎవరు దాడులు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామన్నారు. పవిత్రమైన లడ్డూ ప్రసాదం, పరకామణి వ్యవహారాల్లో అవకతవకలకు పాల్పడిన వారిని చట్టంతో పాటు దేవుడు కూడా శిక్షిస్తాడని వ్యాఖ్యానించారు.

## రాజ్యాంగాన్నే సవరించారు

టెక్నాలజీ, డేటాలేక్ ద్వారా మరింత సమర్థంగా పాలన అందించాలన్నారు. ప్రతి శాఖలో ఆడిటింగ్ జరగాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారి, ప్రతిశాఖ పనితీరు ఏ విధంగా ఉందో ప్రభుత్వం వద్ద పూర్తిస్థాయిలో సమాచారం అందుబాటులో ఉందని...దీన్ని ద ృష్టిలో పెట్టుకుని పనిచేయాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ...విజన్‌తో ప్రతి అధికారి పనిచేయాలని సీఎం సూచించారు.

## జనవరి నుండి రద్దైన 85,000 వీసాలు

ట్రంప్ మరియు కార్యదర్శి మార్క్ రూబియో ఒక సాధారణ ఆదేశానికి కట్టుబడి ఉన్నారు. ఇది త్వరలో ఆగదు" అని విదేశాంగ శాఖ మంగళవారం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. కఠినమైన వలసల నిబంధనల కొనసాగింపును ఈ ప్రకటన హైలెట్ చేస్తోంది. రద్దు చేయబడిన వీసాల్లో 8,000 కంటే ఎక్కువ విద్యార్థులవేనని స్టేట్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. మద్యం తాగి వాహనం నడపడం, దొంగతనం మరియు దాడి వంటి నేరాలు ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయని, ఈ కారణాలతోనే గతేడాది సుమారు సగం వీసాలు రద్దయ్యాయని అన్నారు. 2025లో మిగిలిన వీసాల రద్దు గురించి అధికారి స్పందించలేదు. వీసా గడువు ముగియడం, ఉగ్రవాదానికి మద్దతుతో ముడిపడి ఉన్న కేసులు గతంలో ఈ విభాగం నుండి వచ్చిన వివరణ పేర్కొంది. చార్లీ కిర్క్ హత్యను వేడుకగా జరుపుకున్నారన్న ఆరోపణలతో అక్టోబర్‌లో పలు వీసాలను ట్రంప్ యంత్రాంగం రద్దు చేసింది. గాజాకు మద్దతుగా నిరసనల్లో పాల్గొన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలపై వేటు వేసింది.

# కోటి సంతకాల పత్రాలను అట్టహాసంగా జిల్లా కార్యాలయానికి తరలింపు

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

3

గురువారం, డిసెంబరు 11, 2025

- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- జగ్గయ్యపేట నియోజకవర్గం వ్యాప్తంగా 61600 (అరవై ఒక వెయ్యి ఆరు వందలు) సంతకాల సేకరణ
- కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన నియోజకవర్గం పరిశీలకులు ఆళ్ళ చల్లారావు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాల పరిరక్షణకు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమం విజయవంతం అయిందని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు అన్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరావు మరియు నియోజకవర్గ పరిశీలికలు ఆళ్ల చల్లారావు ఈ సంతకాల స్వీకరణ పత్రాలను ఒక ప్రత్యేకమైన వాహనంతో జెండా ఊపి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నుంచి విజయవాడ జిల్లా కార్యాలయానికి పార్టీ





నాయకులు కలిసి పంపించారు.జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి ప్రత్యేకమైన వాహనంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ ర్యాలీగా విజయవాడ రోడ్డు మీదగా చిలకల్లు వరకు వెళ్లి ఆ ప్రత్యేకమైన వాహనాన్ని విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావుమాట్లాడుతూ _నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంత కాల కార్యక్రమంలో భాగ్యస్వాములయ్యా రు అని, భవిష్యత్తు తరాల కోసం ఈ సంతకం ఉపయోగపడాలని ఆకాంక్షిం చారు, ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ ప్రకటిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాలను ప్రజల నుంచి స్వీకరించాలని, వైఎస్ఆర్సిపి నిర్ణయించింది అన్నారు.రాష్ట్రంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చిన విషయం తెలిసిందే 2023 -24 కాలంలోనే అందులో ఐదు కళాశాలలో ప్రారంభించారు, మిగతా కళాశాలల్లో వివిధ దశల్లో ఉన్నాయి, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా ప్రయోజనాలను కాదని కేవలం రాజకీయ కక్షతో వీటికి మంగళం పాడి తన బాధ్యత నుండి తప్పుకొని పీపీపీ విధానాల్లోకి వీటిని ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు సిద్ధమయిందని అదే జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించాలన్న కళ నెరవేరకుండా పోతుంది. అని పేర్కొన్నారు.ప్రజల పక్షాన నిలిచిన వైసిపి ప్రభుత్వ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడానికి వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమానికి పార్టీ నేతలు సంతకాల స్వీకరణకు శ్రీకారం చుట్టారనీ ఇందులో భాగంగా ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల స్వీకరణ చేపట్టి రాష్ట్ర గవర్నర్ గారికి అందజేయాలని నిర్ణయించుకున్నారు అన్నారు.

అక్టోబర్ లో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని ఈ నెల మూడో తేదీ వరకు నియోజకవర్గంలో సంతకాల స్వీకరణ పూర్తయిందని ఈనెల 10 అంటే ఈరోజు సంతకాల కరపత్రాలు ప్రత్యేక వాహనం ద్వారా జిల్లా కేంద్రాలకు తరలిస్తున్నామని అనంతరం 15వ తేదీన జిల్లా కార్యాలయం నుం చి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తామని అక్కడి నుంచి ఈ నెల 17న జగన్మోహన్ రెడ్డి తో కలిసి గవర్నర్ గారికి వెళ్లి ప్రజా అభిప్రాయాన్ని అందజేస్తామని అన్నారు. _ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు మండవ శ్రీనివాస్ గౌడ్, గింజుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కాపూర్ గాంధీ, రాష్ట్ర అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు & కార్యదర్శులు సంపత్ విజిత, కన్నమాల కన్నమాల శామ్యూల్, బత్తుల రామారావు, పెంటి శ్రీనివాసరావు, దర్శనాల వెంకటరమణ, కాటేపల్లి రవికుమార్, శివరాత్రి పృథ్వీరాజ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహ రావు, పొన్నం కోటేశ్వరరావు, జగ్గయ్య పేట నియోజకవర్గ వైఎస్ఆ ర్ సీపీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మహిళలు, వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఈనెల 13న వేదాద్రి జ్వాలా నరసింహస్వామి ఘాట్ రోడ్ ప్రారంభోత్సవం



### త్రిదండి చిన్న జీయర్ స్వామి రాక

### రానున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో సహా పలువురు ప్రముఖులు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో కొండపై వేంచేసి ఉన్న శ్రీ జ్వాలా నరసింహస్వామి వారికి నూతనంగా ఏర్పాటుచేసిన ఘాట్ రోడ్డు ప్రారంభోత్సవం ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వెలగపూడి లక్ష్మణ ఇందిరాధత్, ఆలయ కార్యానిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు లు తెలిపారు. డాక్టర్ ఉప్పలపాటి శ్రీహరి మరియు వారి సహచరుల సహకారంతో నిర్మించిన ఘాట్ రోడ్డును ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటల 45 నిమిషాలకు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి వై సత్య కుమార్ యాదవ్ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేసినేని శివనాథ్ ( చిన్ని), జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఇతర దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని యావన్మంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు కోరారు.

# భక్తుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి


- మోడల్ గెస్ట్ హౌజ్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్
- 24 గంటలూ అందుబాటులో సమన్వయ శాఖల అధికారులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

ఈ నెల 11వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ వరకు జరగ నున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి సంబంధించి భక్తుల భద్రతతో పాటు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ.. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్, పోలీస్, వీఎంసీ తదితర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఘాట్ల వద్ద జల్లు స్నానాలు, కేశ ఖండన శాల, హోల్డింగ్ ఏరియాలు, గిరి ప్రదక్షిణ, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్న ప్రసాదం తదితరాలకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ దాదాపు ఆరు లక్షల మంది భవానీ భక్తులు వచ్చేందుకు అవకాశముందని, ఈ నేపథ్యంలో భక్తుల భద్రతతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, వివిధ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. మోడల్ గెస్ట్ హౌజ్ వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు మూడు షిఫ్ట్‌ల్లో వివిధ శాఖల అధికారులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తారన్నారు. ఇరుముడి పాయింట్లు, హోమ గుండం, వినాయక టెంపుల్, హోల్డింగ్ ఏరియాలు, టోల్ గేట్, ఘాట్లు తదితర ప్రాంతాల్లోనూ సమన్వయ శాఖల బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ కోరారు.

# విద్య, వైద్యానికి నిధులు కేటాయించాలి



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

విద్య, వైద్యానికి నిధులు కేటాయించాలని అలాగే ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసిపి ఐటి విభాగం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్యాన్ని ప్రైవేటీకరణ చేస్తూ కూటమి ప్రభుత్వం ద్రోహం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం నిరాకరిస్తున్నాయి.. చాలా ఆసుపత్రుల్లో డబ్బులు కట్టించుకొని వైద్యం చేస్తున్నారు.. ఇదేంటని అడిగితే ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదు అని సమాధానం ఇస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం హయాంలో గతంలో రూ.25 లక్షల పరిమితికి ఆరోగ్యశ్రీ పెంచితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం రూ.5 లక్షల నిధులు కూడా ఇవ్వడం లేదు అని విమర్శించారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిని వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ.20 కోట్ల రూపాయలతో కొత్త భవనాలు, వైద్య పరికరాలు, బ్లడ్ బ్యాంక్, దయాలసిస్ సెంటర్ కేటాయించి అబివృద్ధి చేస్తే ఈ కూటమి ప్రభుత్వం కనీసం మందులు, డాక్టర్లను కూడా కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.కనీసం వైద్యసిబ్బంది ని కూడా పెంచలేదు. మందులు లేక రోగులు బయట తెచ్చుకొని వైద్యం చేయించుకుంటున్నారు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్, మేధావుల సంఘంపట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు మద్దికెర ప్రతాప్, రఘురామ్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

లక్కిరెడ్డిపల్లిమత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకువిద్యార్థులు బాటలు వేసుకోవాలనిఎస్సై రవీంద్రబాబు పేర్కొన్నారు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం ఏపీ మోడల్ స్కూల్లో క్రైమ్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ 9 10 ఇంటర్మీడియట్ లో విద్యార్థి మత్తు పానీయాలకు అలవాటు పడితే జీవితము సర్వనాశనం అవుతుందన్నారు తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివించుకోవాలని ఎంతో కలలు కంటూ ఉంటారని విద్యార్థులు మాత్రం చెడ అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు చాలా మంది ఇంటర్మీడియట్ బాలికలు కళాశాలకు సకాలంలో వచ్చి చదువు కోరన్నారు ఆటో డ్రైవర్లు ఆకతాయిలు మాటలకు దూరంగా ఉండాలన్నారు కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు అంతేకాకుండా చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసుకుంటే చట్టరీత్యా నేరమన్నారు చదువులకు చెడు అలవాటులకు దూరంగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారని ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు సెల్ ఫోన్లు ఎక్కువగా ఉపయోగించడం ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ ఫేస్బుక్ వీటికి దూరంగా ఉండాలన్నారు సెల్ ఫోన్ వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వరాల రమేష్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజశేఖర్ శివశంకర్ రెడ్డి నాగయ్య క్రైమ్ టీం పీరమ్మ గీత ,సాగర్ రెడ్డి , శంకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# 13న జరగబోయే హిందూ సమ్మేళనం విజయంతం చేయండి

### హిందూ సమ్మేళన నిర్వాహక సమితి కమిటీ సభ్యులు

ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లెలో ఈ నెల 13 తేదీన శనివారం జరగబోయే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందూ బంధువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ సమితి కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక పట్టణంలోని మధురెడ్డి కళ్యాణ మండపం ప్రాంగణంలో ఈ నెల 13 న హిందూ బంధువుల సహకారంతో ఈ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కులాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా హిందూ బంధువులందరూ ఏకధాటిగా కలిసి మెలసి ఐక్యతగా మెలగాలనే సంకల్పంతో హిందూ సమ్మేళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సనాతన ధర్మాన్ని ప్రసంగించేందుకు కడపకు చెందిన చిన్మయ మిషన్ పీఠాధిపతి తురియానంద స్వామి, శ్రీనివాస మంగాపురం కు చెందిన లలితాపీఠ వ్యవస్థాపక పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి, ఆర్ ఎస్ ఎస్ విభాగ్ ప్రచారక్ లక్ష్మణ్ జీ పాల్గొంటారని తెలిపారు. ప్రతి హిందువులో సనాతన ధర్మాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుట కొరకై, హిందువులు కలిసిమెలిసి ఐకమత్యంతో ఉండాలన్న లక్ష్యంతో ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హిందూ సోదరులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు.



# జాయింట్ ఎల్పిఎం కొరకు డిసెంబర్ 31 లోగా దరఖాస్తులు సమర్పించాలి

### డిసెంబర్ 31 వరకు దరఖాస్తు రుసుము 50 రూపాయలు మాత్రమే

### జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

రాయచోటిజిల్లాలో సొంత భూమి కలిగిన భూ యజమానులందరూ జాయింట్ ఎల్ పి ఎం విభజన కొరకు దరఖాస్తులను ఈ నెల 31 లోపు తప్పనిసరిగా సంబంధిత సచివాలయాలు లేదా మీసేవ కేంద్రాలలో సమర్పించవలసిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక అవకాశం వల్ల డిసెంబర్ 31 వరకు దరఖాస్తు రుసుం కేవలం రూ.50 మాత్రమే ఉంటుందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. డిసెంబర్ 31 తర్వాత ఈ రుసుం రూ.550 కి పెరుగుతుందన్నారు. అందువల్ల ఈ సదవకాశాన్ని వినియోగించుకుని, జాయింట్ ఎల్పిఎం విభజన చేయించుకోని భూ యజమానులు వెంటనే తమ సచివాలయాలు / మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.భూ రికార్డులు సక్రమంగా ఉండడం భవిష్యత్తులో భూ సంబంధిత అన్ని సేవలు పొందటానికి అత్యంత అవసరమని అందువల్ల భూయజమానులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు.

# భవిత కేంద్రలో ప్రపంచ దివ్యాంగుల వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని భవిత దివ్యాం గుల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈవో లు వెంక టరామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్, ఉషా కిరణ్ హైస్కూల్ కరస్పాండెంట్ రమణారెడ్డి, శ్రీ చైతన్య హైస్కూ ల్ కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి, వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, మల్లేశ్వరి, ఫిజియోథెరపి వైద్యులు యోగీశ్వర బాబు, డాక్టర్ ఆనంద్, ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ సులోచన మేడం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ భవిత కేంద్రం జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు వచ్చినది. ఫిజియోథెరపీ డాక్టర్ ఆనంద్ చక్కని సేవలు అందిస్తున్నారు. భవిత కేంద్రంలోని చిన్నారులందరు చక్కగా పలకరిస్తారని భవిత సిబ్బంది చక్కని సేవలు చేస్తున్నారని అన్నారు. దివ్యాంగ చిన్నారులు అందరికీ అన్ని సౌకర్యాలు అందుతున్నాయని తెలిపారు. జిల్లా స్థాయి ఆటలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఎంపికైనటువంటి వెంకట తేజ 2000, వీరేంద్రకు 2000 ఉషాకిరణ్ కరస్పాండెంట్ రమణారెడ్డి బహుమతిగా ఇచ్చారు. రాష్ట్రస్థాయి కి చిన్నారులు ఎంపిక పట్ల అందరూ అభినందించారు. భవిత కేంద్రానికి రూ.10000 రూపాయలు శ్రీ చైతన్య హైస్కూల్ చైర్మన్ చక్రపాణి రెడ్డి విరాళం ప్రకటిం చారు. ఏపీపీఎస్ మెయిన్ పాఠశాల సిబ్బంది మరియు కాలేజ్ లెక్చరర్లు పాఠశాలకి ఇతర సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరికీ అలరించాయి. ఫిజియోథెరఫీ వైద్యులు యోగీశ్వర బాబు చిన్నారులకి బహుమతులు ప్రధానం చేశారు. వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ సిసి విద్యార్థులు చిన్నారులకి బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకి అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సిబ్బంది యశోద, సుజాత, సిజివి సుజాత, తల్లిదండ్రులు, ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాల సిబ్బంది రాజేశ్వరి, చంద్రకళ, ఎంఆర్సి సిబ్బంది సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ఫుడ్ కమిషన్ సభ్యురాలు

ప్రజాభూమి, లేపాక్షి:



లేపాక్షి వీరభద్రాలయాన్ని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపం, లతా మంటపం, నాట్యమంటపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాల చరిత్రను తెలుసుకున్నారు. వేలాడే స్తంభాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఆమె వెంట తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఏ ఎస్ ఓ సింధు, అంబేద్కర్ గురుకుల డిపిఓ జయలక్ష్మి, గురుకుల కన్వీనర్ జమున భాయ్, లీగల్ మెట్రోలజీ శివ శంకర్, ఎంఈఓ లు నాగరాజు కుళ్లాయప్ప, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
గురువారం 11, డిసెంబర్ 2025

## నేరాలకు పాటుపడుతున్న నలుగురు వ్యక్తులు అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రజలు తమ నివాస సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలను అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ సూచించారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో నేరాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాన ద్వారకాతిరుమల పోలీసులు అరెస్ట్ చేశారు. నుండి 184 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 ద్విచక్ర వాహనాలు, రెండు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తంగా 35 లక్షలగా జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.వీరితో పాటుగా ఇద్దరు రిసీవర్లను కూడా అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు.ప్రజలు తమ ఇండ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించిన భీమడోలు సిఐ విల్సన్, ద్వారక తిరుమల ఎస్సై సుధీర్ బాబులను జిల్లా ఎస్పీ అభినందించారు. ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కేసును చేదించినట్లు ఎస్పీ తెలిపారు.

## కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏలూరు నియోజకవర్గం నుండి సంతకాల సేకరణను విజయవంతంగా పూర్తి చేసామని నాయకులు మామిళ్ళపల్లి జయప్రకాష్ వెల్లడించారు.మా అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు దీపావళి పండుగ నుండి ఏలూరు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యక ర్తలు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ఇంటింటికి వెళ్లి ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ క్రమంలో ఏలూరు నియోజకవర్గం మొత్తం 67 వేలకు పైగా సంతకాలు సేకరించడం జరిగిందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పవర్‌పేట నుండి జీవీ మాల్ సమీపంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు రోడ్లపై నిలబడి స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేసి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ప్రజల స్పందన అద్భుతంగా ఉండటంతో ఈ కార్యక్రమం భారీ విజయాన్ని సాధించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్, జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహితమే తన అభిమతం

**-ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



ప్రజాహితమే తన అభిమతమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. దానిలో భాగం గానే ప్రజలకు మరిన్ని మేళు చేకూర్చేందుకు కంకణం కట్టుకున్నామని ఆయన వెల్లడించారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం వారినుండి వినతులు స్వీకరించి, సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. నేనున్నానంటూ వారికి భరోసా కల్పించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్య లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. దానిలో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. అలాగే ప్రజాసమస్యల పరిష్కారానికి కూడా సత్వర చర్యలు చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైవే పెట్రోలింగ్ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల పై, నేషనల్ హైవేపై విధులు నిర్వహించే హైవే పెట్రోలింగ్ సిబ్బందికి ఉద్యోగ నిర్వహణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై కీలక అవగాహన సమావేశం నిర్వహించారు.అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్ర రావు సిబ్బందికి ఉద్యోగ నిర్వహణపై పలు సూచనలు చేశారు. తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి చూపించారు.వాహనాల నిలుపుదల నియంత్రణ: నేషనల్ హైవేపై ఎటు వంటి వాహనాలను నిలపకుండా చూసు కోవాలి. అత్యవసరం కాని వాహనాలను హైవే దగ్గర ఏర్పాటు చేసిన బస్ బేస్‌లు లేదా వెహికల్ పార్కింగ్ ప్లేస్‌లకు తరలించాలని తెలియజేశారు.ముందస్తు జాగ్రత్తలు ప్రమాదాలు జరగకుండా నిరోధించ డానికి హైవేపై సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి, వేగ నియంత్రణ, డ్రైవింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గోల్డెన్ అవర్ ప్రాధాన్యత తక్షణ స్పందన ఏదైనా ప్రమాదం జరిగి నప్పుడు, హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే స్పందించాలని తెలియజేశారు.

వైద్య సహాయం ప్రమాదానికి గురైన వ్యక్తులను తొలి గంట (ఫస్ట్ వన్ అవర్)ను గోల్డెన్ అవర్‌గా భావించి, ఈ కీలక సమయంలోనే బాధితులను వెంటనే 108 అంబులెన్స్ లేదా పోలీస్ పెట్రో లింగ్ వెహికల్ లో ప్రభుత్వ ఆసుపత్రికి లేదా దగ్గరలోని ఆసుపత్రికి తరలించి, వైద్యం అందేలా చూడాలని సూచించారు. ఈ తక్షణ సహాయం ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.అదనపు ఎస్పీఎన్. సూర్య చంద్ర రావు మాట్లాడుతూ ప్రతి సిబ్బం ది తమ విధు లను సక్రమంగా, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని, తద్వారా హైవేపై ప్రయాణాలు సురక్షితంగా మారుతాయని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్. భీమడోలు సిఐ విల్సన్, నిడమర్రు సీఐ రజనీ కుమార్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు.

### ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు మృతిచెందగా, మరొక యువకుడు తీవ్ర గాయాల పాలయ్యాడు ఈ ఘటన పెదవేగి మండలం వంగూరు జానంపేట మధ్య చోటు చేసుకుంది. ప్రమాదానికి చెందిన కారు ఎక్సైజ్ స్క్వాడ్ సిఐ భోగేశ్వరరావు ఆవాహనం హయ్యర్ చేసుకుని వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది. టూవీలర్ ముందుగా వెళుతున్న క్రమంలో కారు డ్రైవరు వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ చైతన్య వరప్రసాద్ 19 అనే యువకుడు మృతి చందగా, ఇంకొక యువకుడు చికిత్స పొందుతున్నాడు.

## గ్రామాల్లో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణ పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి రామానాయుడు ఆదేశాలతో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో 30 బస్తాలు, గోరింటాడులో 30 బస్తాలు, అర్ధకట్లలో 60 బస్తాలు పశువుల దాన పంపిణీ జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సర్పంచ్ కదలి నాగమణి, సర్పంచ్ మండేల పావని, ఎంపీటీసీ మామిడి శెట్టి లలిత కుమారి, ఎంపీటీసీ సాయిబాబు, ఎంపిటిసి సాగ సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు పాముల రజని కుమార్, జనరల్ సెక్రెటరీ, కలిదిండి రామచంద్ర రాజు పెనుమత్స సత్యనారాయణ రాజు, పణుతుల సూరిబాబు అందెకోటి వీరభద్రం, సాధనల దుర్గబాబు జనసేన, శీలం అశోక్ కుమార్, మండేల త్రిమూర్తులు, కండిబోయిన బాలసుబ్రమణ్యం చెల్లబోయిన సహదేవుడు, మల్లుల రవీంద్ర కుమార్, కట్ట కనకదుర్గ, గుడాల సతీష్, చింతపల్లి శ్రీను, సాగ సత్యనారాయణ గ్రామ ప్రజలు రైతులు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ఆదివాసి సత్యాగ్రహ యాత్రను విజయవంతం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగాలలో స్థానిక ఆదివాసులకు రిజర్వేషన్లు కల్పిస్తానని పోలవరం ముంపు మండలాలతో ప్రత్యేక ఆదివాసి జిల్లా ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసులకు మాటిచ్చారని ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేసిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లోని షెడ్యూల్ భూభాగాన్ని కలిపి జిల్లాకు కారం తమన్న దొర పేరు పెట్టాలని ఆదివాసి సత్యాగ్రహ యాత్ర రథసారథి ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ ఏ ఎస్ ఆర్ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ ఏజెన్సీకి నియమించిన నాన్ ట్రైబల్ టీచర్స్ ని వెనక్కి పంపించి ఆ పోస్టుల్లో స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు కుక్కునూరు మండలం నెమలిపేట గుండుగూడెం గుండంబోరు గ్రామంలో దాచారం సర్పంచ్ కంటిపల్లి రామకృష్ణ మాజీ సర్పంచ్ వర్షా నాగేశ్వరరావు పీసా ఉపాధ్యక్షులు కార్యదర్శులు కంటిపల్లి చిరంజీవి వెంకటేశ్ ల ఆధ్వర్యంలో సాగిన యాత్రలో రామారావు దొర పాల్గొన్నారు ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చదువుకున్న ఆదివాసి యువతకు ఉద్యోగ భద్రత చట్టం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈ శాంతి యుత సత్యాగ్రహ యాత్రకు ఆదివాసిలు అంతా స్వచ్ఛందంగా పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలపాలని రామారావుదొర పిలుపునిచ్చారు జీవో త్రీ రద్దయిన కారణంగా ఐదేళ్లలో ఏకలవ్య గురుకుల కేజీబీవీ ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలు పాడేరు మెడికల్ కళాశా లలో వైద్య ఆరోగ్యం మొదలైన వివిధ శాఖల లో సుమారు 20వేల ఉద్యోగాలు కోల్పో యామన్నారు జీవో రద్దుతో రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంతం ఆదివాసీల విద్యా ఉద్యోగ ఉపాధి సామాజిక ఆర్థిక రాజకీయ రంగంలో పురోగతిని కోల్పోయామని అన్నారు ఈ కార్యక్రమంలో కుక్కునూరు మాజీ సర్పంచ్ మడకం నాగేశ్వరరావు ఆదివాసి సంక్షేమ పరి షత్ కన్వీనర్ మడకం చంద్రావు చోడేసాదు నాగరాజు వెంకటేష్ కంటి పల్లి రాజు జెడ్డి శ్రీను ఊ కే భద్రయ్య వెంకటేశ్వర్లు మడకం వీరయ్య గజ్జి రాజులు శీలం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల తోటలకు నష్టమే

### పచ్చటి తోటలన్నీ చౌడు బారే ప్రమాదం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రాజెక్టు దిగువ ప్రాంతాలైన తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల లోని దిగువ ప్రాంతాలు లోగల కొబ్బరి, అరటి, తదితరు తోటలు కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు అంటున్నారు. 2027 వ సంవత్సరానికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని,రూ. 55 వేల కోట్లు నిధులతో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రాజెక్టుల ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, తో పాటు, లక్షలాది మందికి తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం తదితర ప్రయోజనాలు చేకూరుతాయని చెబుతున్న విషయం తెలిసిందే.

**ప్రాజెక్టు దిగువ ప్రాంతంలోని పచ్చటి పొలాలు దెబ్బ తినేది ఇలా :**

పోలవరం ప్రాజెక్టు ఇంకా పూర్తిగా కాకుండా ఉన్న ప్రస్తుత సమయంలోనే ఇంతవరకు నిత్యం సముద్రంలో వరకు గోదావరి నీళ్లు సముద్రంలో కలుస్తుంటాయి. దీనివల్ల సముద్రం నీళ్లు పైకి ఎక్కకుండా ఉంటున్నాయి. అదే గనుక పోలవరం ప్రాజెక్టు పూర్తయితే నీళ్లు ప్రాజెక్ట్ వద్దే నిల్వ ఉంచాల్సిన పరిస్థితి. అప్పుడు సముద్రం నీళ్లన్నీ ప్రాజెక్టు దిగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టు వరకు కింద భూమి పొరల నుంచి ఎగబాకి ప్రమాదం లేకపోలేదని పలువురు అంటున్నారు. దీనివల్ల పచ్చటి పొలాలన్నీ, కొబ్బరి తోటలన్ని చౌడుబారి పోతాయని, అంటూ రైతులు సైతం చెబుతున్నారు. దీనివల్ల పంటలు పండుకుండా ఉంటాయని అంటున్నారు. ఇప్పటికే రాజోలు ప్రాంత సమీపంలో కొబ్బరి తోటలు చౌడుబారిపోయి తలలు విరిగి పడి, మోడు బారిన విషయం తెలిసిందే. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే నీటి నిల్వ చేస్తారు కనుక నీటి సరఫరా తగ్గిపోయి, సముద్రంలోని ఉప్పు ప్రాజెక్టు వరకు చేరిపోతుందని అంటున్నారు. దీనివల్ల పచ్చడి కొబ్బరి తదితరు తోటలు, చౌడువారిపోయి ఎందుకు పనికిరాకుండా పోతాయి అంటున్నారు.

**ఎత్తు తగ్గిస్తే కొంత ఊరటే**

పోలవరం ప్రాజెక్ట్ ఎత్తు తగ్గిస్తే కొంత వూరట లభిస్తుంది అని పలువురు చెబుతున్నారు.దీనివల్ల పైనుండి వచ్చే అదనపు నీరు అయిన దిగువ ప్రాంతానికి వెళ్లడం వల్ల సముద్రం నుండి ఎగ తన్నే ఉప్పు నీటి ఉద్రుతి తగ్గుతుంది అని చెబుతున్నారు. లేదంటే కొన్ని కానాలు (తలుపులు) అయినా నిరంతరం తెరచి ఉంచి నీటిని నిరంతరం సముద్రం లోకి వదలాలి అని దీనివల్ల కూడా ఉప్పు నీరు ఎగతన్నే ఉధృతి తగ్గించ వచ్చాంటున్నారు.

## ఏలూరు పార్లమెంట్ అభివృద్ధి పైనే దృష్టి

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- ఏలూరు అభివృద్ధికి కేంద్రం సహకారం ఉంది.
- పెండింగ్ పనులన్నీ త్వరలోనే పూర్తి.
- ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డు, కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ పనులకు త్వరలోనే ఆమోదం.
- పామాయిల్ రైతులు, జ్యూట్ మిల్లు కార్మికుల సమస్య త్వరలో పరిష్కారం.
- తప్పిపోయిన వ్యక్తుల కేసుల దర్యాప్తు కోసం ఎంఐబి బిల్లు.
- కేంద్ర రాష్ట్ర నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్‌తో అభివృద్ధి పరుగులు.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు పార్లమెంటు పరిధిలో కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న పనుల సాధనకు, కొత్త అభివృద్ధి పనుల మంజూరుకు పార్లమెంటు శీతాకాల సమావేశాలను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చక్కగా ఉపయోగించుకుంటున్నారు. పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటూనే సమయం దొరికినప్పుడల్లా వివిధ శాఖల మంత్రులను కలుస్తూ ఏలూరు పరిధిలోని పెండింగ్ పనులను, అర్జీలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత పది రోజులుగా ఢిల్లీలో పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొంటూ ఏలూరు పార్లమెంట్ కు సంబంధించిన వివిధ పెండింగ్ పనులను, కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన విషయాలను వివరించారు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఏలూరు- జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా విస్తరించాల్సిన అవసరాన్ని గట్టిగా చెప్పినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలియజేసారు. ఈ రహదారిపై ప్రధానమంత్రికి కూడా లేఖ రాసినట్లు, త్వరలో ప్రధాని అపాయింట్మెంట్ తీసుకుని కలిసి ఏలూరు-జంగారెడ్డిగూడెం రహదారిపై మాట్లాడానున్నట్లు ఎంపీ వెల్లడించారు. అదేవిధంగా కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ డీపీఆర్ ఆమోదించి త్వరగా పనులు మొదలు పెట్టాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా, వచ్చే క్యాబినెట్ సమావేశంలో ఈ రైల్వే లైన్ పై నిర్ణయం తీసుకోనున్నట్లు కేంద్రమంత్రి తెలియచేసినట్లు చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎక్కువగా సాగు చేస్తున్న పామాయిల్ రైతుల ప్రయోజనార్థం ముడి పామాయిల్ పై ఇంపోర్ట్ డ్యూటీని మరో 10 శాతం పెంచాల్సిందిగా కేంద్ర వాణిజ్య మంత్రిని కోరినట్లు తెలిపారు. మూతపడిన ఏలూరు, కొత్తూరులోని జ్యూట్ మిల్లు ఉద్యోగులు ఇటీవల తనని కలిసి ఈఎస్ఐ నుంచి రావాల్సిన ప్రయోజనాలు కోసం ఇచ్చిన వినతిపత్రాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తీసుకెళ్లగా మంత్రికి సానుకూలంగా స్పందించారని త్వరలోనే వారి బకాయిలు విడుదల అవకాశం ఉందని ఎంపీ తెలిపారు. లోక్ సభలో మిస్సింగ్ ఇండివిడ్యువల్స్ బ్యూరో బిల్లును ప్రవేశపెట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. దేశంలో ఏటా కొన్ని లక్షల మంది మహిళలు, చిన్నారులు తప్పిపోతున్నారని, మిస్సింగ్ అయిన బాలికలు, మహిళలను వేగంగా గుర్తించకపోతే మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీకి గురయ్యే అవకాశం ఉన్న కారణంగా ఇలా తప్పిపోయిన వ్యక్తులను గుర్తించేందుకు, వేగంగా దర్యాప్తు చేసేందుకు ఒక ప్రత్యేక బ్యూరో అవసరం ఎంతైనా ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తెలుగుదేశం పార్టీ తరపున తాను లోక్ సభలో ప్రైవేటు బిల్లుగా మిస్సింగ్ ఇండివిడ్యువల్స్ బ్యూరో (ఎంఐబి) బిల్లుని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై పార్లమెంట్లో చర్చ బిల్లు రూపొం దించడం జరిగితే దేశంలో మహిళలు చిన్నారులకు మరింత భద్రత లభిస్తుందని ఎంపీ అభిప్రాయపడ్డారు.



తాజాగా ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏఐ కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ఓఎన్జీసీ సంస్థ నుంచి 2.5 కోట్ల నిధులు తీసుకువచ్చామని చెప్పారు. అదేవిధంగా గ్రామాలలో స్మశాన వాటికలకు స్థలం కొరత పెద్ద సమస్యగా మారిందని, ఇటీవల అనేక గ్రామాల నుంచి తనకు వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి, ఉపాధి హామీ నిధులు తీసుకువచ్చి గ్రామాలలో స్మశానవాటికల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ముందస్తుగా 10 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపిన ఎంపీ, త్వరలో వీటి పనులు మొదలు పెడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్లపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.తాను ఢిల్లీలో ఉన్నప్పటికీ తన పార్లమెంటు పరిధిలోని ప్రజలు ఎవరైనా ఏలూరులోని తన కార్యాలయ సిబ్బందిని కలిసి తమ సమస్యలను తెలియ చేయవచ్చని ఎంపీ పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన నిధులను, ప్రాజెక్టులను సాధించి ఏలూరు పార్లమెంటును అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ప్రజల మద్దతుతో ఏలూరు పార్లమెంటును నెంబర్ 1గా నిలపగలనన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

5

గురువారం 11, డిసెంబర్ 2025


# పల్లె ప్రగతికి కూటమి బాటలు

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 41 కి.మీల 21 రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులకు గానూ రూ.28.89 కోట్ల పరిపాలన అనుమతులు జారీ
- ఇచ్చిన అన్ని ప్రతిపాదనలకు అంగీకరించినందుకు సీఎం, డిప్యూటీ సీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్
- గ్రామీణ రోడ్ల పటిష్టతకు చర్యలు తీసుకున్న కూటమి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్
- త్వరలోనే నూతన రోడ్లపై సురక్షిత ప్రయాణం చేయవచ్చని వెల్లడి
- అభివృద్ధికి పర్యాయపదంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్న మంత్రి దుర్గేష్
- మంత్రి దుర్గేష్ పనితీరుతో సంతృప్తి వ్యక్తం చేస్తోన్న నిడదవోలు నియోజకవర్గ ప్రజలు





ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంతింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఎస్పీ) తొలి దశ క్రింద నిడదవోలు నియోజకవర్గంలో 41 కి.మీల 21 రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులకు గానూ రూ.28.89 కోట్ల ప్రత్యేక పీఆర్ఆర్ (ప్లాన్) నిధులను కేటాయిస్తూ వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా కూటమి ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేయడంపై మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఉండ్రాజవరం మండలంలో 9 పనులకు రూ.15.56 కోట్లు, పెరవలి మండలంలో 5 పనులకు గానూ 8.71 కోట్లు, నిడదవోలు మండలంలో 7 పనులకు గానూ రూ.4.62 కోట్లు కేటాయించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రూ.72.39 కోట్లతో 125 కి.మీల గ్రామీణ రహదారులకు మహర్దశ రానుందని అన్నారు. మెరుగైన నాణ్యతతో రోడ్లు నిర్మించడం, మరమ్మతులు చేయడం తద్వారా రవాణా సౌకర్యాలను మెరుగుపర్చే ఉద్దేశంతో అభివృద్ధికి పర్యాయపదంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఏపీ గ్రామీణ ప్రాంతాల రోడ్లు పట్టణ రోడ్లకు ధీటుగా నిర్మాణం జరుపుకోనున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

గడిచిన ఐదేళ్లలో నిడదవోలు నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా అధ్వాన్న స్థితికి చేరుకొని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఆ పరిస్థితిని గమనించి ఆయా రోడ్ల అభివృద్ధికి మోక్షం కలిగించాలని మంత్రి కందుల దుర్గేష్ తొలి నుండి కృతనిశ్చయంతో ఉన్నారు. తట్టెడు మట్టి కూడా వేయని గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అడుగుకొక గుంత ఏర్పడి ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు వర్ణనాతీతం అన్నారు. ఈ క్రమంలో రోజూవారీ ప్రయాణాలతో పాటు పంట ఉత్పత్తులు తరలించేందుకు రైతులు, ప్రజలు, వాహనదారులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చాలని నిర్ణయించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంబంధిత అంశాన్ని మంత్రి దుర్గేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతి మేరకు నిడదవోలు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో దెబ్బతిన్న రహదారులు నిర్మించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణానికి బాటలు వేయాలని కోరుతూ పదుల సంఖ్యలో ప్రభుత్వానికి ఇచ్చిన అన్ని ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అంగీకరించి రోడ్లను మంజూరు చేయడంపై మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ క్రింద కొన్ని రహదారులు మరమ్మతులకు నోచుకున్నాయని, ప్రస్తుతం అధునాతన పరిజ్ఞానంతో నిర్మించే రోడ్లతో రహదారి వ్యవస్థ మరింత పటిష్టంగా కానుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట మాట ప్రకారం అందమైన రహదారులు నిర్మిస్తానని చెప్పిన మంత్రి కందుల దుర్గేష్ ఆ దిశగా ముందుకు సాగుతుండటంపై ప్రజల్లో సంతృప్తి నెలకొంది. త్వరలోనే సరికొత్త రహదారులతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగడమే గాక పల్లెల్లో ప్రగతి వికసిస్తుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్రామంలో దడ పుట్టిస్తున్న కోతులమంద



ప్రజా భూమి ప్రతినిధి-యు. కొత్తపల్లి

యు కొత్తపల్లి మండలం అమీనాబాద్ గ్రామంలో కోతుల బెడదతో జనం బెంబేలెత్తిపోతున్నారు.ఒక మంద కింద గ్రామం మీద పడి రాత్రి పగలు తేడా లేకుండా భయభ్రాంతులకు గురిచేస్తూ ఇళ్లల్లోకి వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.చిన్నపిల్లలు వృద్ధులు కోతులను చూసి హడలెత్తిపోతున్నారు.. కొంతమందిని బెదిరించి ఇంటిలో ఉన్న తినుబండారాలను ఎత్తుకు వెళుతూ ఎవరు అడ్డు వస్తే వారిని కరిచి వెళ్ళిపోవడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని కోతుల బెడద నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## దేవుని కృతజ్ఞతా కూడిక పిలుపులో మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం సర్పంచ్ కడిమి చిన్నన రాజు పేరాయి చెరువు గ్రామంలో ఇంటి వద్ద దేవునికి కృతజ్ఞత కూడికలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ , పార్టీ నాయకులు మోటూరి సత్యం కాపు ,అంబిక శ్రీను, నక్క చంద్రశేఖర్,మాదే శ్రీనువాసు, నక్క సంపత్ కుమార్ ,చప్పిడి దుర్గారావు , సుబ్బరాజు, పండు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ సాయి అమృత, సాయి దీపక్

మనోనేత్రంతో మ్యాజిక్ చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన చిన్నారులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం/ నిడదవోలు



మనోనేత్రంతో మ్యాజిక్ చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించిన రాజమహేంద్రవరానికి చెందిన అక్కా తమ్ముళ్లు సాయి అమ ృత, సాయి దీపక్ లను మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. బొమ్మూరు ప్రశాంతి నగర్ కు చెందిన ఈ చిన్నారులు రాజమహేంద్రవరంలోని నివాసంలో మంత్రి దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తాము సాధించిన సర్టిఫికెట్లు, పత్రాలను మంత్రికి చూపించారు. ఈ సందఠరేగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ 7వ తరగతి చదువుతున్న సాయి అమ ృత, 6వ తరగతి చదువుతున్న సాయి దీపక్ లు చిన్నతనంలోనే జాతీయ స్థాయి అవార్డులు సాధించడం గొప్ప విషయమన్నారు. కళ్లకు గంతలు కట్టుకొని రంగుల బంతులు గుర్తించడం, పుస్తకాలు చదవడం, రాయడం, డ్రాయింగ్, నగదు నోటపై ఉన్న అంకెలు గుర్తించడం తదితర అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన చిన్నారులను ప్రశంసించారు. జంగా బాక్స్ తో అత్యంత ఎత్తైన టవర్ నిర్మించిన సాయిదీపక్, 5.10 అడుగుల పేపర్ కప్పుల పిరమిడ్ నిర్మించి సాయి అమృతలు రికార్డులు సాధించడం గర్వంగా ఉందన్నారు. రుచి, వాసన, స్పర్శ ద్వారా రంగులు చెప్పడం మరొక ప్రత్యేకతన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనతోనే ఇది సాధ్యమన్నారు. ఈ చిన్నారులు తమలోని అంతర్గత శక్తికి పదునుపెట్టి అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ప్రతి ఒక్కరికి ఈ చిన్నారులు ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి దుర్గేష్ చిన్నారులను ఆశీర్వదించారు.

# పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ హరీష్ బాలయోగి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



ఢిల్లీలోని పార్లమెంట్ సి బ్లాక్‌లో జరిగిన కార్మిక, జౌళి మరియు నైపుణ్యాభివృద్ధి పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖ అధికారులతో మూడు ముఖ్య అంశాలపై సమీక్ష నిర్వహించారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పనితీరు, విదేశీ ఉపాధి కోసం సిద్ధమవుతున్న వలస కార్మికులకు అందిస్తున్న నైపుణ్య మరియు భాషా శిక్షణ, అలాగే ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన పురోగతి గురించి చర్చించినట్లు తెలిపారు. యువతకు అందు బాటులో ఉండే అవకాశాలను, అలాగే విదేశాలకు వెళ్లే భారత కార్మికులు ఆధారపడే సహాయ వ్యవస్థలను ప్రత్యక్షంగా ప్రభావితం చేసే కీలకమైనవని, శిక్షణ కేంద్రాలపై మరింత బలమైన పర్యవేక్షణ, వలస కార్మికులకు మెరుగైన భాషా నైపు ణ్యాలు వంటి సహాయం, అలాగే శిక్షణ తో ఉద్యోగాలు మరియు జీవనోపాధికి దారితీసేలా పి యం కే వి వై 4.0 ను మరింత స్పష్టంగా, సమర్ధ వంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని సభ్యులు ప్రస్తావించా రన్నారు.అదే విధంగా, కార్మిక ఉపాధి, జౌళి మరియు స్కిల్ డెవలప్‌మెంట్ మంత్రిత్వ శాఖల 2025-26 ఆర్థిక సంవత్సర డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై సిద్ధం చేసిన 'డ్రాఫ్ట్ యాక్షన్ టేకన్ రిపోర్ట్స్'ను కూడా కమిటీ పరిశీలించి ఆమోదించిందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

# ప్రసవ సమయంలో మరణాలు సంభవించకుండా నివారణ చర్యలు

## కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం




మానవాళిని కాపాడే శక్తి కలిగిన వైద్య వృత్తి ద్వారా గర్భిణీలు ప్రసవ సమయంలో మరణాలు సంభవించకుండా నివారణ చర్యలను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు మాతా శిశు మరణాల రేటు, ప్రసవ సమయంలో గర్భిణీల మరణాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రసవ సమయంలో సు మారు 5 గర్భిణీలు ఇటీవల మరణించినట్లు గుర్తించామన్నారు. ఈ యొక్క మరణా లు సంభవించడానికి గల కారణాలను అన్వేషించి పూర్తి స్థాయి నివేదికను అందించాలని వైద్యులను ఆదేశించారు. భవిష్యత్తులో మరణాలు రేటు తగ్గించేందుకు వైద్యులు అన్ని విధాల పాటుపడాలన్నారు.ప్రసవ సమయంలో గర్భిణీ మరణం పెద్ద ప్రజారోగ్య సమస్య గా గుర్తించాలని ఆయన వైద్యులకు సూచించారు. గర్భధారణ-ప్రసవ నిర్వహణలో సకాలంలో వైద్య సేవలు అందకపో వడం, సంక్లిష్టతలను ముందుగా గుర్తించి మెరుగైన వైద్య సేవలు ఉన్నచోటకి తరలించాల న్నారు.తీవ్ర రక్తస్రావం ప్రసవానంతరం అధిక రక్తనష్టం గర్భిణీ మర ణాలకు కారణాలుగా ఉన్నాయని వీటిని అధిగమించే ప్రయత్నాలు చేయాలని సూచించారు రక్తం గడ్డకట్టే సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.శిక్షణ పొందిన వైద్యుల పర్యవేక్షణ తప్పనిసర న్నారు.హైపర్ టెన్షన్ అధిక రక్తపోటు తలనొప్పి, కాళ్ల వాపు వంటి వ్యాధుల పట్ పర్యవేక్షణ ఉండాల న్నారు. యాంటీ బయోటిక్స్ శుభ్రత, స్టెరైల్ టెక్నిక్లు సమయానుసారం ప్రసవ ప్రణాళికను గుర్తించకపోతే అధిక రక్తస్రావం జరిగి ప్రాణాంతకమవుతుందన్నారు ప్రసవ సవాళ్లు ఆలస్యం మరణాలకు నిజమైన మూల కారణంగా ఉండి సమయానికి సాయం అందకపోవడం వైద్యసేవలు అవసరం అనిపించడంలో జాప్యాలు చేయడం, సమయానికి వైద్య సంస్థకు చేరడంలో ఆలస్యం, ఆసుపత్రిలో సేవలు అందడంలో ఆలస్యం, రక్తహీనత,శరీర పోషక లోపాలు తో పాటుగా గుండె, మూత్ర పిండాల సమస్యలు,ప్రసవ ప్రమాదా న్ని మరింత పెంచే అవకా శం ఉందని వీటి నివారణకై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు, అర్హతగల వైద్యుల పర్యవేక్షణలో ప్రసవం, అత్యవసర రవాణా సదుపాయం సముచిత పోషకాహారం ఐరన్ ఫోలిక్ ఆమ్లాలుఆసుపత్రులలో రక్త నిల్వలు అత్యవసర శస్త్రచికిత్స సదుపాయాలు, గర్భిణీ ప్రసవ మరణాలు పూర్తిగా నివారించగలిగే అవగాహనతో సకాలంలో మెరుగైన ఆరోగ్య వనరులు ద్వారా మరణాలను తగ్గించాలన్నారు. పల్లంకురు పీహెచ్సీ పరిధిలో గత ఆగస్టు నెలలో బి స్వాతి ప్రసూతి మరణం పై పీహెచ్సీ వైద్యులు నీలిమ ద్వారా విచారించారు. ఈ కేసు పూర్వపరాలపై వైద్యుల ద్వారా విచారిం చగా ఆమె తరచుగా హైదరాబాదులో నివాసం ఉంటూ వైద్య సేవలకు పిహెచ్సి పరిధిలో అందు బాటులో ఉండేది కాదని కాన్పు సమయంలో జనతా క్లినిక్ ముమ్మిడివరంలో జాయిన్ అయ్యి ప్రసవ సమయంలో గుండెపోటు తో మరణించిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్వో. దుర్గారావు దొర డి. సి.హెచ్. ఎస్ కార్తీక్, డాక్టర్ భరత్ లక్ష్మి, డాక్టర్ సుమలత, ప్రైవేట్ ప్రసూతి వైద్యులు గిరిజ శారద అనంతలక్ష్మి పాల్గొని మరణాలు సంభవించడానికి గల కారణాలను జిల్లా కలెక్టర్ కి వివరించారు.

## వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మట్టి నమూనా సేకరణ, పరీక్ష విధానాలపై అవగాహన సదస్సులు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల తో పాటు లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీకేవీ లక్ష్మి( వ్యవసాయ అధికారి) ఎస్టిఎల్ సామర్లకోట మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానాలపై ఆయా పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పంటలు దిగుబడులు బాగా రావాలంటే ఖచ్చితంగా భూసార పరీక్ష చేయించి సమతుల్య పోషకాల ఉండేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఆత్మ బి.టి.యం. నీలి బాబురావు సేకరించిన మట్టి నమూనా వివరాలను మొబైల్ యాప్ లో ఆన్లైన్ చేసే విధానమును విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,సైన్స్ టీచర్స్, ఏ ఈ ఓ సత్య, వి ఏ ఏ లు రాజ్ కుమార్, దీప్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, విద్యార్థులు ఇతర టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు కృషితో నియోజకవర్గానికి 35 ఆరోగ్య కేంద్రాలు, 2 ఆరోగ్య యూనిట్లు 13.71 కోట్లతో అభివృద్ధి.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



కొత్తపేట - దేశవ్యాప్తంగా అమలవుతున్న వైద్య, ఆరోగ్య, మౌలిక వసతుల అభివ ృద్ధి కార్యక్ర మంలో భాగంగా, రాష్ట్రంలో వైద్య సేవలు మెరుగుపరిచే కార్యక్రమంలో కొత్తపేట నియోజ కవర్గానికి 35 ఆరోగ్య కేంద్రాలు, 2 ఆరోగ్య యూనిట్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు వైద్యా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ ఎమ్మెల్యే బండారుకు లేఖ రాశారు. కొత్తపేట నియోజక వర్గంలో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ లో ఉండేలా పలు ఆసుపత్రుల భవన నిర్మాణాలు జరుపుతున్నట్టు ఆయన ఈ లేఖలో పేర్కొ న్నారు. కొత్తపేట నియోజకవర్గంలో రూ.13.71 కోట్లతో 35 ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి నిర్మాణాలు జరుపుతున్నట్టు, ఇందులో 35 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 2 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఉన్నాయని తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తికాగానే స్థానిక ప్రజలకు నాణ్యమైన, ఆరోగ్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందఠరేగా ప్రధాని మోదీ, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## దోపిడీ కి చిరునామా చిర్ల జగ్గిరెడ్డి, ఆయనే ఆరోపణలు చెయ్యడం హాస్యాస్పదం

వాడపల్లి దేవస్థానం నియామకాలపై ఆరోపణలను ఖండించిన జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి.



ప్రజాభూమిప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకవర్గ నియామకాలపై జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలను స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాడపల్లి దేవస్థానం రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందడంతో, గత ప్రభుత్వం దీనిని డీసీ పరిధిలోకి తీసుకురావడంతో ధర్మకర్త మండలి సభ్యులు 11 నుంచి 17కి పెరిగినట్లు వారు తెలిపారు. సభ్యుల నియామకంలో బలహీన వర్గాలు, మహిళలు, షెడ్యూల్ కులాలకు 50%కు పైగా ప్రాతినిధ్యం కల్పించామని పేర్కొన్నారు. మత్స్యకార వర్గానికి ప్రాధాన్యం ఇవ్వలేదన్న జగ్గిరెడ్డి వ్యాఖ్యలు అసత్యమని, మత్స్యకార వర్గానికి చెందిన మహిళ పాయకరావుపేట చెందిన గోసాల అప్పలనరస ఆమె సభ్యురాలిగా ఉన్నారని వెల్లడించారు. తాము చేపట్టిన నియామకాలను గ్రామాల్లో స్వాగతిస్తున్నారని, గతంలో పాలకవర్గంపై అధికార దుర్వినియోగం జరిగిన విషయాన్ని, జగ్గిరెడ్డి హయాంలో పాలకవర్గ ఛైర్మన్ పదవిని ఎంత తీసుకుని వారికి ఇచ్చారో వారి పార్టీ కేడర్ ను అడిగితే చెబుతారని, ఇంకా ప్రజలు మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. దేవస్థానం సమీపంలో గజేంద్రుల ప్రతిమ ప్రతిష్ఠకు ఎమ్మెల్యే సత్యానందరావు హామీ ఇచ్చి, అమలు చేసే దిశగా ముందుకు వెళుతున్నారని తెలిపారు.తమపై జగ్గిరెడ్డి చేస్తున్న అవినీతి ఆరోపణలు రాజకీయ పరమైనవని, వాస్తవానికి దూరంగా ఉన్నాయని నేతలు విమర్శించారు. ఈ సమావేశంలో ఎల్లమిల్లి జగన్మోహన్రావు టిడిపి కార్యదర్శి, కాషా విద్యాసాగర్ కొత్తపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విజన్ బిల్డింగ్ మాడ్యూల్ -1పై శిక్షణ.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు



రాబోయే 5 సంవత్సరాలలో ఆదర్శ గ్రామాలుగా ఉండాలనే సంకల్పంతో విజన్ బిల్డింగ్ మాడ్యూలు -1 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కాజులూరులో మండల స్థాయి శిక్షణా కార్యక్రమం ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఐబీ డీపీఎం అశోక్ భరత్ మాట్లాడుతూ నిర్వహించారు. రానున్న రోజుల్లో ఆదర్శ గ్రామాలుగా ఉండాలంటే ఎలాంటి మౌలిక వసతులు, జీవనోపాధి తదితర ఏర్పాట్లు చేసుకోవడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడతాదన్నారు.మండల స్థాయిలో 26 పంచాయితీల నుండి 45 గ్రామ సంఘాలకు చెందిన ప్రెసిడెంట్ లకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎల్ సి మురళి కాజులూరు మండల ఎపిఎం రాము సిసి లు హాజరయ్యారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
గురువారం 11 డిసెంబర్ 2025

# కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా.. పార్టీ అండగా ఉంటుంది : పరిటాల శ్రీరామ్

- టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల ప్రమాద బీమా
- ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గంగులప్ప
- గంగులప్ప కుటుంబానికి బీమా పత్రం అందజేసిన శ్రీరామ్



ప్రజాభూమి, ధర్మవరం

కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం ఎనుములవారిపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త గంగులప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గంగులప్ప మృతితో ఆయన కుటుంబం ఇబ్బందులో ఉంది. అయితే గంగలప్పకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకుని వివరాల్ని పార్టీ కార్యాలయానికి పంపారు. దీంతో గంగులప్ప కుటుంబానికి రూ.5లక్షల ప్రమాద బీమా మంజూరైంది. పార్టీ అధిష్టానం పంపిన బీమా పత్రాన్ని పరిటాల శ్రీరామ్ అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఇది పార్టీ నుంచి అందుతున్న సాయం మాత్రమేనని.. భవిష్యత్ లో మీకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కుటుంబ పెద్ద మరణంతో చాలా ఇబ్బందుల్లో పడ్డామని..ఇలాంటి కష్టకాలంలో 5లక్షల సాయం అందించినందుకు వారు పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ కార్యకర్త అంటే చాలా మంది జెండా మోసే వారిగా మాత్రమే చూస్తారని.. కానీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాత్రం తన కుటుంబ సభ్యుడిగా భావించారన్నారు. కార్యకర్తకు కష్టం వస్తే తనకు వచ్చినట్టుగా భావించి.. ఈ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. అనుకోని సంఘటన ఏదైనా జరిగితే.. ఇది ఆ కుటుంబానికి ఎంత గానో ఉపయోగపడుతోందన్నారు. ఇలాంటి పార్టీలో ఉన్నందుకు ప్రతి ఒక్కరూ గర్వపడుతున్నారని శ్రీరామ్ అన్నారు....

## ఈనెల 12 శుక్రవారం రోజున మహాకాలభైరవాష్టమి




ప్రజా భూమి ధర్మవరం

లయకారుడైన పరమశివుడి వలన ఆవిర్భవించాడు.. కాలభైరవుడు. సృష్టికర్త అయిన బ్రహ్మదేవుని ఐదవ శిరస్సును ఖండించి.. కాశీక్షేత్రంలో క్షేత్రపాలకుడిగా కొలువుదీరాడు. సాక్షాత్తు శివుడే కాలభైరవుడే సంచరించాడని శాస్త్రాలు చెబుతున్నాయి. కాశీకి వెళ్లిన ప్రతి ఒక్కరూ ముందుగా భైరవున్ని దర్శించుకున్న తరువాతనే కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొంటారు. కాలభైరవ స్వామికి ప్రీతికరమైన, విశేషమైన రోజు కాలభైరవాష్టమి. మార్గశిర మాసంలోని బహుళ అష్టమి– “కాలభైరవాష్టమి”. పరమ శివుడి వల్ల కాలభైరవుడు ఆవిర్భవించిన రోజే ‘కాలభైరవాష్టమి’. లయకారుడైన పరమశివుడివల్ల ఆవిర్భవించి సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడి ఐదవ శిరస్సును ఖండించిన కాశీ క్షేత్రంలో క్షేత్ర పాలకుడుగా కొలువుదీరిన దేవడు – కాలభైరవుడు. శ్రీకాలభైరవుడు ఆవిర్భవించిన “కాలభైరవాష్టమి” పర్వదినమును జరుపుకుని కాలభైరవుడిని పూజిస్తారని పూజారి ధనుంజయ్ ఆచారి తెలిపారు. పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో ఈనెల 12న మహాకాలభైరవాష్టమి వేడుకలు జరుగనున్నాయి. ఉదయం 5గంటలకు సుగంధ ద్రవ్యాలచే స్వామి వారికి అభిషేకం, అఖండ దివ్య జ్యోతి ప్రవేశం, మహా మంగళహారతి, మధ్యాహ్నం 12గంటలకు వేలాది మందికి అన్నప్రసాద వితరణ, సాయంత్రం రుద్ర భైరవ అలంకార దర్శనం, వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈనెల 13న సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం ఉంటుంది. ఈనెల 14వ తేది రుద్రభైరవ అలంకారం చివరి దర్శనం ఉంటుందని పూజారి ధనుంజయ్ ఆచారి తెలిపారు.

## ఉపాధ్యాయుల వేతనాలు యథావిధిగా ఎంపీడీవో కార్యాలయంలోనే చేయాలి



ప్రజాభూమి, ఎన్పి కుంట

ఉపాధ్యాయుల వేతనాలు, సేవా పుస్తకాల నిర్వహణ ఎప్పటిలాగే ఎంపీడీవో కార్యాలయం నుంచే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ ప్రతినిధులు ఎంపీడీవో పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... కార్యాలయంలో పనిభారం కారణంగా జీతాలు ప్రాసెస్ చేయలేమని చెప్పడం అన్యాయం అన్నారు. సంవత్సరాలుగా మండల పరిషత్ కార్యాలయంలోనే ఈ పనులు జరుగుతుండగా, అకస్మాత్తుగా బాధ్యత ఉపాధ్యాయులపైనే మోపడం సమంజసం కాదన్నారు. జీతాలు, సేవా పుస్తకాలను ఉపాధ్యాయులు నిర్వహించరాదని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్న సమయంలో, ఇప్పుడు ఉపాధ్యాయులే చేసుకోవాలని చెప్పడం ఆశ్చర్యమని పేర్కొన్నారు. ఇప్పటికే బోధనేతర బాధ్యతలతో ఇబ్బందులు పడుతుండగా, మరింత భారాన్ని మోపే ప్రయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణమే స్పందించి జీతభత్యాలు, సేవా పుస్తకాల నిర్వహణను యథాస్థితిలో కొనసాగించాలాని, లేకపోతే ఈ విషయాన్ని సీఈఓ, డిఈఓల దృష్టికి తీసుకెళ్తామని తీసుకెళ్తామని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, జిల్లా కౌన్సిలర్ రామాంజనేయులు, రెడ్డప్ప, మురళి, గంగాధర్, కాసిం సాహెబ్, రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ అనుచిత వ్యాఖ్యలను నిరసించిన న్యాయవాదులు

- విధుల బహిష్కరణ - ర్యాలీ

-బైఠాయింపు - స్తంభించిన రాకపోకలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేసు విషయమై జరిగిన అన్యాయంపై అడిగేందుకు వెళ్లిన న్యాయవాది అబ్దుల్లాపై వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం న్యాయవాదులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టులో పెండింగ్ లో ఉన్న ఓ సివిల్ కేసు విషయమై సీఐ జోక్యం చేసుకుని ఆ విషయమై తెలుసుకునేందుకు వెళ్లిన న్యాయవాది అబ్దుల్లా అబ్దుల్లా పట్ల, న్యాయవాద వృత్తిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు బార్ అసోసియేషన్ లో అబ్దుల్లా ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన



న్యాయవాదులు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి సిఐ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక అంబేద్కర్ సర్కిల్ కు ర్యాలీగా వెళ్లారు. అంబేద్కర్ సర్కిల్ లో బైఠాయించి సిఐకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే అతని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్పీ వచ్చి అందుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేసి సిఐపై చర్యలు తీసుకునే దాకా ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ఓ దశలో సిఐ రాజగోపాల్ నాయుడు న్యాయవాదులు ఆందోళన చేస్తున్న అంబేద్కర్ సర్కిల్ కు కానిస్టేబుళ్లతో చేరుకొని వీడియోలు తీస్తూ తనతోపాటు వచ్చిన కానిస్టేబుళ్లు కూడా వీడియో తీయాలని హుకుం జారీ చేస్తూ రెచ్చగొట్టే విధంగా వ్యవహరించారు. ఇందుకు ప్రతిగా న్యాయవాదులు ఎస్పీ వచ్చేదాకా ఆందోళన కొనసాగిస్తామని



స్పష్టం చేశారు. ఆందోళన తీవ్రతరమై దాదాపు నాలుగు గంటల పాటు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మరోసారి సిఐలు అబ్దుల్ కరీం, జనార్దన్ లు ఆందోళన చేస్తున్న న్యాయవాదుల వద్దకు చేరుకొని ఆందోళన విరమించాలని కోరారు. ఇందుకు న్యాయవాదులు ససేమీరా అంటూ భీష్మించారు. డి.ఎస్.పి వచ్చేదాకా ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. ఓవైపు ట్రాఫిక్ స్తంభించి పోవడంతో మరోవైపు ఆందోళన తీవ్రతరం కావడంతో డిఎస్పీ అంబేద్కర్ సర్కిల్ చేరుకొని న్యాయవాదులతో చర్చించారు. ఈ మేరకు న్యాయవాదుల నుండి వినతిపత్రం స్వీకరించారు. అసోసియేషన్ ప్రతినిధులు వస్తే చర్చిద్దామని చెప్పారు. దీంతో న్యాయవాదులు ఆందోళన విరమించి డిఎస్పీ కార్యాలయానికి వెళ్లి చర్చించారు. న్యాయవాదుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఐపై చర్యలు తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని న్యాయవాదులు చర్చల్లో డిఎస్పీతో స్పష్టం చేశారు. దీనిపై డిఎస్పీ స్పందిస్తూ జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో సీసీ కెమెరా ఫుటేజీల ద్వారా పరిశీలించి సిఐ అనుచితంగా వ్యవహరించి ఉంటే చర్య నిమిత్తం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లకు ప్యాచ్‌లు వేయలేని వారు కూడా మాట్లాడుతున్నారు

- మరమ్మతులు చేయాల్సిన చోట.. కోట్లు ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది
- తగరకుంట రోడ్డు పనుల పరిశీలన సందర్భంగా పరిటాల సునీత
- తగరకుంటలో 24గంటల విద్యుత్ సరఫరా ట్రాన్స్ ఫార్మర్ల ప్రారంభం
- ఏడాదిన్నరలో ఎన్నో పనులు చేశాం.. ఇంకా చేయాల్సి ఉందన్న సునీత




ప్రజా భూమి, ధర్మవరం

గత ఐదేళ్లలో గుంతలు పడ్డ రోడ్లకు కనీసం ప్యాచ్ లు వేయలేని వారు కూడా ఈరోజు మాట్లాడుతున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రోడ్ల నిర్మాణ పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయి. అలాంటి రోడ్డు పనుల్లో ఒకటైన రంగంపేట నుంచి వయా చెన్నమనాయుని కోట, తూముచర్ల మీదుగా తగరకుంట వరకు జరుగుచున్న 13.5కిలోమీటర్ల రోడ్డు పనులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎప్పటిలోగా పూర్తవుతాయన్న అంశాల గురించి ఆరా తీశారు. తూముచర్లలో అత్యాధునికి వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించి.. అక్కడ జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. గ్రామ పంచాయతీ ఆదాయం పెంచేందుకు వర్మీ కంపోస్ట్ యూనిట్‌లో మరింత మెరుగ్గా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడున్న ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని సద్వినియోగం చేసుకుని వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే తగరకుంట నుంచి కట్టకింద తాండాకు వెళ్లే మార్గంలో 86లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామస్థులకు మూడుసెంట్ల ఇంటి స్థలం కేటాయింపుకు సంబంధించి అధికారులతో చర్చించారు. హౌసింగ్ అధికారులతో మాట్లాడి స్థల సేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. అనంతరం తగరకుంట గ్రామంలో 24గంటల విద్యుత్ సరఫరా ఉండేలా ఆర్.డి.ఎస్.ఎస్ స్కీమ్ 3ఫేస్ వ్యవస్థను ప్రారంభించారు. 63కెవీ ట్రాన్స్ ఫార్మర్లు 6, 100కెవి ట్రాన్స్ ఫార్మర్లు 6, 25కేవీ 3ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించారు. గ్రామంలో ఇక మీదట విద్యుత్ సమస్యలు ఉండవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్టు చెప్పారు. గ్రామ పంచాయతీల ఆదాయం పెంచే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలో గుంతలు పడ్డ ఈ రోడ్ల పై కనీసం ప్యాచ్ లు వేసి ఉన్నా.. ఇన్ని రోజులు ఇబ్బంది పడేవారు కాదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకనే ఈ 13.4కిలోమీటర్లు మేర బిటి రోడ్డు నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. 6కోట్ల 40లక్షల ఏఐఐబీ నిధులతో బిటి రోడ్డు, కల్వర్టుల నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం 6కిలోమీటర్లు బి.టి రోడ్డు పూర్తి చేశామన్నారు. తక్కిన 7కిలోమీటర్లు బి.టి రోడ్డు, సి.సి రోడ్డు పనులు, 7పైప్ కల్వర్టులు, 2చెక్ డ్యామ్స్ పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో రోడ్ల నిర్మాణలు జరిగాయన్నారు. అయితే ఇప్పటి వరకు చేసింది కొంతేనని.. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయన్నారు. ప్రధాన్యత వారిగా అన్నీ చేస్తూ వస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు...

# ధర్మవరంలో అరుదైన స్వయంభు కాలభైరవ ఆలయం

- మహాకాలభైరవాష్టమి వేడుకలకు సర్వం సిద్ధం
- ఆరున్నర దశాబ్దల క్రితం స్వయంభుగా వెలిసిన ఆలయం
- 12వ తేది మధ్యాహ్నం వేలాది మందికి అన్నదానం




ప్రజా భూమి, ధర్మవరం

కాలభైరవుడు... సాక్షాత్తూ పరమశివుని ప్రతిరూపం.. కాశీ క్షేత్రంలో ముందుగా దర్శించుకునేది భైరవున్నే. కాలభైరవుని గురించి పురాణాలు అనేక విశేషాలను చెబుతున్నాయి. సాధారణంగా భైరవుని ఆలయాలు చాలా తక్కువగా ఉంటాయి. కాని ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా శ్రీ స్వయంభు కాలభైరవస్వామి ఆలయం ఉంది. దాదాపు ఆరున్నర దశాబ్దాల క్రితం ఇక్కడ భూమిలో భైరవుని విగ్రహం బయటపడింది. ఇది చాలా పురాతనమైన విగ్రహం. అప్పటి నుంచి ఇక్కడ విశ్వబ్రాహ్మణులైన శ్రీరాములు ఆచారి కుటుంబం పూజలు నిర్వహిస్తోంది. ఇక్కడ పూజారి ధనుంజయ్ ఆచారి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి సోమ, మంగళ, శుక్రవారాల్లో విశేష పూజలు ఉంటాయి. ఇక అన్నిటికన్నా ముఖ్యమైనది అష్టమి, అమావాస్య, పౌర్ణమి రోజుల్లో జరిగే పూజలు చాలా విశేషంగా ఉంటాయి. సాధారణంగా మిగతా దేవుళ్లకు అమావాస్య, పౌర్ణమి వంటి సమయాల్లో పూజలు ఉండవు. కాని భైరవుని పూజించేందుకు ఇవే సరైన రోజులని పురాణాలు చెబుతున్నాయి. భైరవుడు ఉద్భవించిన రోజు అష్టమి కావున అష్టమి పూజలు చేయడం కాశీ క్షేత్రంలో కూడా ఉంటుంది. ఇక గ్రహ దోషాలు, పనుల్లో ఆటంకాలు, అనారోగ్య సమస్యలు, వివాహం కాని వారు, ఉద్యోగ, వ్యాపార సమస్యలు, కాల, సర్పదోషాలు ఇలా అనే సమస్యలు ఉన్నవారు అమావాస్య గడియల్లో భైరవునికి ఇష్టమైన వాటిని ప్రసాదంగా సమర్పించి.... స్వామి ఎదుట దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటారు. ఈ పూజలు సాయంత్రం అమావాస్య గడియల్లో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతాయి. ఇక ఇలాగే పౌర్ణమి రోజు కూడా దీపోత్సవం ఉంటుంది

# ఐదుగురు అంతరాష్ట్ర ముఠా సభ్యులు అరెస్ట్ -తాళం వేసిన ఇళ్లే లక్ష్యం

-పగలురెక్కి రాత్రి చోరీలు -రూ.40 లక్షల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం





ప్రజాభూమి, హిందూపురం టౌన్

తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను బుధవారం అరెస్టు చేసి వారి నుండి రూ.40 లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఉదయం వేళల్లో రెక్కి నిర్వహించి రాత్రి సమయంలో ఈ ముఠా చోరీలకు పాల్పడుతుండేదని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ కేవీ మహేష్ తో కలిసి ఎస్పీ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం ప్రాంతంతో పాటు జిల్లాలోనే పలు ప్రాంతాలలో ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న సంఘటనలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నేరస్వభావం కలిగిన వ్యక్తులను, అనుమానితులను విచారిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు తెలిపారు. గుంటూరు జిల్లాకు చెంది ప్రస్తుతం పరిగి మండలం గొల్లపల్లిలో నివాసముంటున్న బండికాళ్ళ రత్నరాజు అలియాస్ తేజ, హిందూపురం రూరల్ మండలం హనమేపల్లి కి చెందిన ప్రస్తుతం కర్ణాటకలో నివాసం ఉంటున్న ఎస్.ఎన్ బాబు ప్రసాద్, హిందూపురం మండలం సంతేవబిదనూరుకు చెందిన ఎం.జి.గంగరాజు, ఉప్పర సురేష్, కర్ణాటక గౌరిబిదనూరు తాలూకా అలకాపురం కు చెందిన సిద్దిక్ సాబ్ లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరు నుండి సుమారు రూ.40 లక్షల విలువ చేసే 309.13 గ్రాముల బంగారు ఆభరణాలు, 3010 గ్రాముల వెండి ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన ముద్దాయిలు విచారణలో హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, సోమందేపల్లి, లేపాక్షి, కదిరి, చిలమత్తూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున, గోరంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాలని ఎస్పీ చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తద్వారా బయటికి వెళ్లిన సమయాల్లో సెల్ ఫోన్ ద్వారా తమ ఇంటి భద్రతను చూసుకోవచ్చని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు నేరస్థులను వెంటనే గుర్తించడంతోపాటు, వెంటనే అరెస్టు చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ ముఠా సభ్యులు హిందూపురం ప్రాంతం తో పాటు కర్ణాటకలో కూడా పలుచోరీలకు పాల్పడిన సంఘటనలో వీరిపై కేసులు నమోదయాయన్నారు. ఈ ముఠా సభ్యులలో గుంటూరు ప్రాంతానికి చెందిన రత్నరాజుపై 55 కేసులు ఉన్నాయని తెలిపారు.

### అధికారుల, సిబ్బందిని అభినందించిన ఎస్పీ...

అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకున్న హిందూపురం సబ్ డివిజినల్ పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందిని ఎస్పీ సతీష్ కుమార్ అభినందించారు.హిందూపురం సబ్ డివిజన్ అఫిసర్ కె.వి. మహేష్, హిందూపురం అప్ గ్రేడ్ సిఐ చంద్ర అంజినేయులు, ఎస్సై ముని ప్రతాప్, హిందూపురం వన్ టౌన్ సీఐ రాజ గోపాల్ నాయుడు, హిందూపురం టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, హిందూపురం వన్ టౌన్ ఎస్సై లు శ్రీధర్, తులసి సిబ్బంది శివ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, షేక్ షావలి , జనార్ధన్, రవిలను అభినందించారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో హిందూ సమ్మేళనం పోస్టర్ విడుదల -ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 21వ తేదీన ధర్మవరం కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న హిందూ సమ్మేళనం పోస్టర్ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. విశ్వ హిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచర్ల వేణుగోపాల్ మాట్లాడుతూ,.... హిందువులను సంఘటితం చేసి, సమాజంలో సమరసతను పెంపొందించేందుకు, స్వదేశీ భావనను బలపరచేందుకు, కుటుంబ విలువలు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు, అలాగే పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ‘నా నుండి–నా ఇంటి నుండి మార్పు ప్రారంభమైతే, సమాజం మరియు దేశం మొత్తం మార్పు దిశగా పయనిస్తుంది. మన పవిత్ర మాతృభూమిని తిరిగి విశ్వగురు స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ సమ్మేళనం దోహదపడుతుంది’ అని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,. ధర్మవరంలో జరగనున్న ఈ హిందూ సమ్మేళనం సమాజ ఐక్యతకు, హిందూ ధర్మం విలువల పరిరక్షణకు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తుందని అభినందించారు. కుల–వర్ణాలకు అతీతంగా పిల్లలు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

## గ్రామాలలో సురక్షితమైన త్రాగునీరు అందించాలి - ఏవో కు వినతి పత్రం అందజేసినబిజెపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల టౌన్

పులివెందుల మండలం పరిధిలోనిఎర్రబల్లి, నల్లపు రెడ్డిపల్లి, కొత్తపల్లి ,గ్రామపంచాయతీ లోని గ్రామాల లో శుభ్రత పరిశుభ్రతలో భాగంగా వీధులను, కాలు వలలోని మురుగునీరు వ్యర్థాలను , మురుగునీరు నిల్వ ఉండే ప్రదేశాలలో వాటిని తొలగించి శుభ్రప రచి వర్ష కాల దృష్ట్యా దోమల నుంచి ప్రజల ప్రాణాలను, పర్యావరణాన్ని కాపాడాలని ఏవో రామాంజనేయులు రెడ్డికి బిజెపి నాయకులు బిజెపి ఎస్సీ మోర్చ్ కడప జిల్లా అధ్యక్షుడు కోడి మూర్తి శ్రీరాములు,బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి లు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను త్వరితగ తిన పరిష్కరించాలని కోరారు. మురుగునీరు నిలచిన చోట శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాల న్నారు. వచ్చే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఈ మూడు పంచాయతీల పరిధిలోగల సంబంధిత గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనను కోరారు. పాత తాగునీటి మోటార్ల స్థానంలో కొత్త తాగునీటి మోటార్లను అమర్చి తాగునీటి సమస్య లు తలెత్తకుండా చూడాలని ఆయనను కోరారు. అలాగే ఈ గ్రామాలలో తాగునీటి పైపు లైన్లు దెబ్బ తిన్నచోట వెంటనే మరమ్మతులు చేసి ప్రతి ఒక్క ఇంటికి తాగునీరు అందే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో తాగునీటి వాటర్ ట్యాంకులను శుభ్రపరిచి, బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు నీరు అందించాలన్నారు. ఇందుకు ఏవో రామాంజనేయు లు రెడ్డి స్పందిస్తూ మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యను పరిష్కారం ఏ విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేతి రెడ్డి తిరుపాల్ రెడ్డి, యువ మోర్చా వాజ్ పాయ్, అనిల్ కుమార్, శివ నారాయణ, యుగంధర్ , నారాయణ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్లలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఆవరణంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది మరి ఆర్గనైజ్ చేసిన వారు ఆలిండియా హ్యూమన్ రైట్స్ పోరుమామిళ్ల చీఫ్ గంగన్న, ఫణి రావు, కమిటీ మెంబర్స్ అందరూ కూడా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ముఖ్యఅతిథిగా పోరుమామిళ్ల ఎస్.ఐ. ఆర్.వి కొండారెడ్డి మరియు విశిష్ట అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సమూయేలు డేవిడ్ రాజ్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ రామిరెడ్డి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య అదే విధంగా జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూలు హెడ్మాస్టర్ అయినటువంటి బాల రంగయ్య హాజరు కావడం జరిగింది. ఇక్కడ ఈ సభ నిర్వహించడంలో మానవ హక్కుల గురించి అందరూ ప్రసంగించారు దాదాపు 400 నుండి 500 మంది జూనియర్ కాలేజీ గవర్నమెంట్ హై స్కూలు విద్యార్థులు హాజరు కావడం జరిగింది. ఇక్కడ ప్రపంచం మానవ హక్కుల దినోత్సవం సందరరేగా హక్కుల గురించి విద్యార్థులకు తెలియజేయడము హక్కులు ఎట్ల రచించుకుండేది వీటన్నిటి మీద కూడా బాగా విద్యార్థులంతా ఆలకించారు. ఈ ప్రసంగంలో అందరు వక్తలు కూడా మానవ హక్కులు గురించి మాట్లాడి ఈ సభను సక్సెస్ చేశారు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి అధికారులు వాటికి రక్షణ కల్పించేటటువంటి వ్యవస్థలు ఏంటి వీటన్నిటి మీద కూడా బాగా మాట్లాడడం వ్యక్తులు చేయడం జరిగింది కాబట్టి ఇటువంటి ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం మరెన్నో జరుపుకోవాలని విద్యార్థులను ఉత్తేజల పరిస్థితి చేయాలని ఆశిస్తూ మానవ హక్కుల సంఘం ఆలిండియా హ్యూమన్ రైట్స్ వారు నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయంగా సభలో పాల్గొన వారు అందరూ వివరించారు. ఈరోజు విద్యార్థులకు కూడా రైటింగ్ కాంపిటీషన్ పెట్టి బహుమతులు కూడా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో చీఫ్ గంగన్న. సెక్రెటరీ ఫణి రావు. పాట్రన్ గౌతమ్ నాగేంద్ర, ఆఫీస్ సెక్రెటరీ పూజిత. ప్రెస్ సెక్రటరీ ప్రవీణ్. ఆర్గనైజర్ సెక్రెటరీ మల్లికార్జున్ రెడ్డి. మరియు చంద్రారెడ్డి. గంప శ్రీనివాసులు. పాల్గొనడం జరిగినది.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## కడపకు తరలించిన కోటి సంతకాల పుస్తకాలు - జెండా ఊపి సాగనంపిన వైయస్ మనోహర్ రెడ్డి వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభు త్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా పిలుపునిచ్చిన తరుణంలో పులివెందుల నియో జకవర్గం లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నాయకులు గ్రామాలలో పట్టణాలలో నిర్వహించా రు. మీ సంతకాల సేకరణ పుస్తకాలను పట్టణములోని జగన్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు అందజేశారు. అందులో భాగంగా బుధవారం కోటి సంతకాల సేకరణ పుస్తకాలను కడపకు తరలించే తరుణంలో కోటి సంతకాల సేకరణ పుస్తకాలను తీసుకు వెళ్తున్న జీపుకు నియోజకవర్గం వైకాపా నాయకులు, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్, సాంబశివారెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బాబు రెడ్డి, దేరంగుల చంద్రమౌళి, తదితర వైకాపా నాయకులు జండా ఊపి సాగనంపారు. ఈ సంద ర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని వారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ప్రభుత్వము ఉపసంహరిం చుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది స్వచ్ఛందంగా వచ్చి కోటి సంతకాల సేకరణలో సంతకాలు చేయడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా 90 వేల పైచిలుకు సంత కాలు స్వచ్ఛందంగా ప్రజలు చేయడం జరిగిందన్నారు. అందులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, లు కూడా సంతకాలు చేయడం జరిగిందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందు లు పడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కథ ప్రభుత్వం లో 17 మెడి కల్ కాలేజీలు నిర్మించడం జరిగిందన్నారు. అందులో ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి అవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ లకు 50 సీట్లు వస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుది అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణ చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృ తం చేస్తామన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అన్నిటిని విస్మరించారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, కోళ్ల భాస్కర్, చెన్నూరు కార్తీక్, రవి, కనక, మాజీ కౌన్సిలర్ నాగరాజు, సోషల్ మీడియా కార్యదర్శి కొంగనపల్లి విజయకుమార్, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# “అయితే కడప- లేదంటే రాజంపేట”- ఒంటిమిట్టలో జ్వలించిన ప్రజా ఉద్యమం

## తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం సమర్పించిన జేఏసీ నేతలు

## ఒంటిమిట్టలో జేఏసీ నిరసనతో కడప చెన్నై జాతీయ రహదారి పై తీవ్ర ట్రాఫిక్ అంతరాయం

ప్రజాభూమి ఒంటిమిట్ట:

ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం రోజు ఒంటిమిట్ట మండలంలో ప్రజాస్వరం ఘోషలుగా వినిపించింది. ఒంటిమిట్ట మండలాన్ని అన్నమయ్య జిల్లాలో చేర్చే గెజిట్ నోటిఫికేషన్‌పై తీవ్ర ఆగ్రహంతో గ్రామాలన్నీ ఒకే దిశగా కదిలి భారీ ర్యాలీలను నిర్వహించాయి. “అయితే కడప.. లేదంటే రాజంపేట”, “మా ఊరు–మా కడప”, “కలపొద్దు– రాయచోటిలో కలపొద్దు” వంటి నినాదాలతో ప్రజలు మండల కేంద్రం మారుమ్రోగేలా చేశారు. జేఏసీ పిలుపుతో రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, మహిళలువందల సంఖ్యలో ర్యాలీల్లో పాల్గొన్నారు. గ్రామాల నుండి తండోపతండాలుగా బయలుదేరిన ప్రజలు ఒంటిమిట్ట కేంద్రంలో కలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ర్యాలీలు పూర్తిగా శాంతియుతంగా, క్రమశిక్షణతో సాగాయి. ప్రజల అడుగడుగునా కడప ప్రేమ, ప్రాంతీయ అనుబంధం స్పష్టంగా వెల్లడైంది




కోదండరామాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీ కారణంగా జాతీయ రహదారిపై కొద్ది సేపు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అయితే పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు ఉద్యమంలో ప్రజలు స్వయంగా వంటవార్పు చేపట్టడం విశేషం. పాల్గొనేవారికి భోజనం అందించి పోరాటానికి ఐక్యతను చాటారు. ఇది కేవలం ఆతిథ్యం మాత్రమే కాక, ఉద్యమానికి గ్రామీణ ఏకతా చిహ్నంగా నిలిచింది. ఇక రిలే నిరాహార దీక్షలు ఐదో రోజుకు చేరాయి. పాటూరు గంగిరెడ్డి, రఘురాం రెడ్డి, గురూజీ వర్మ, షేక్ అమానుల్లా, మల్లేష్ యాదవ్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రతినిధులు వచ్చి సంఘీభావం తెలిపారు. నిశ్శబ్ద నిరసనగా సాగిన దీక్షలు ప్రజాస్వామ్య పరిరక్షణకు చిహ్నాలుగా నిలిచాయి. రిలే దీక్షలు, ర్యాలీల అనంతరం జేఏసీ



ప్రతినిధులు తహసీల్దార్, ఎంపీడీవో, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఒంటిమిట్ట–కడప అనుబంధం చారిత్రకమై, భౌగోళిక సౌలభ్య పరంగా కూడా అవిభాజ్యమని వారు పేర్కొన్నారు. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను తప్పనిసరిగా కడప జిల్లాలోనే కొనసాగించాలనే ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం నిర్ణయం మార్చకపోతే రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలనేది వారి మరో డిమాండ్ ఈ ఉద్యమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, సాలాబాద్ బుజ్జి, కొత్తపల్లి బొబ్బిలిరాయుడు, గజ్జల నరసింహారెడ్డి, ఎస్వీ రమణ, డాక్టర్ జిలాని, డాక్టర్ శివకుమార్, మీనిగ వెంకటరమణ, ఎంపీటీసీ సుంకేసుల భాష, లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రతాపరెడ్డి, శరత్ రెడ్డి, గఫూర్ రెహమాన్, కత్తి అయ్యవారయ్య,తదితరులు పాల్గొన్నారు ఒంటిమిట్ట–కడప అనుబంధం కేవలం పరిపాలనా సరిహద్దులు కాదుబీ ప్రజల భావోద్వేగం, చరిత్ర, జీవన విధానానికి సంబంధించినదని ఈ ఉద్యమం మరొకసారి స్పష్టం చేసింది. “ఒంటిమిట్ట అంటే కడప కడప అంటే ఒంటిమిట్ట” అన్న నినాదం ఆత్మగౌరవ పోరాటంగా మారి మండలమంతా మారుమ్రోగింది.

# మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు




ప్రజాభూమి పోరుమామిళ్ల :

స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 5 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 110 మంది బాలికలకు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రయాన్స్ హాస్పిటల్ చీఫ్ డాక్టర్ అమితారెడ్డి, ఎడ్యుకేషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్స్ చిత్తా మేరీ ప్రజ్వలారెడ్డి, కశ్యం, గురు లక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషనల్ అవగాహన సదస్సును ఏర్పాటు చేసి బాలికలకు ఉచితంగా మెంస్ట్రుపీడియా కామిక్ బుక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాలికల నెలసరి అన్నది ఒక బాలిక నుండి యువతిగా మారే దశలో మొదలయ్యే శారీరకమైన మార్పులని వీటి గురించి ఎవరు భయపడాల్సిన పనిలేదని అయితే శారీరిక పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా ఈ సందరరేగా మదర్ తెరెసా ఫౌండేషన్ వారి ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్ కింద యానిమేటెడ్ యూట్యూబ్ ఛానల్ మినీ మచ్చాస్ ను విద్యార్థిని విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ ఛానల్ ద్వారా ప్రతిరోజు అప్లోడ్ అయ్యే వీడియోస్ వల్ల ఎడ్యుకేషన్ విత్ ఫన్ మోటివేషన్ పిల్లలకు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఫౌండేషన్ సభ్యులు మురళి, నవీన్, సాగర్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల పట్ల కరుణ చూపాలి



ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

లక్కిరెడ్డిపల్లిజి దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో జాలి కరుణ చూపాలని మండల విద్యాశాఖ అధికారి చక్రినాయక్ మండల ద్వితీయ విద్యా శాఖ అధికారి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందరరేగా బుధవారము స్థానిక జడ్పీ ఉన్నత (బాలుర) పాఠశాలలో రాయచోటి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు దివ్యాంగులు ఉన్నత భవిష్యత్తు కోసం ప్రత్యేక పాఠశాలలు వినికిడి యంత్రాలు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వీటిని దివ్యాంగుల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అంతేకాకుండా పాఠశాల వెళ్ళడానికి ఉచితంగా ప్రయాణ ఖర్చులు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రత్యేక డిగ్రీ కాలేజీలు ఆర్థిక సబ్సిడీ పథకాలు మరెన్నో సౌకర్యాలు ప్రభుత్వ అందిస్తుందన్నారు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రతి ఏటా నూతన వస్త్రాలు పరికరాలు అందిస్తున్నామని ఆయన అన్నారు అనంతరం దివ్యాంగుల విద్యార్థులకు తిధి భోజనం స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేష్ ఎంపీపీ ప్రధానోపాధ్యాయుడు పూజారి వెంకటేశ్వర్లు జడ్పీ బాలికల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణమ్మ ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హాకీ క్రీడలను పరిశీలించిన జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ధ్యాన్ చంద్ క్రీడా మై దానంలో జరుగుతున్న అండర్–17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఘనంగాప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుధవారం జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ యువ నాయకుడు దుంప వెంకటేశ్వర రెడ్డి హాజర య్యారు. ఈ సందరరేగా క్రీడాకారులను పరిచ యం చేసుకుని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గెలుపు ఓటములు సర్వసాధారణమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలు బాగా ఆడి పాఠశాలకు గ్రామా నికి మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుతో పాటు ఆటలు కూడా ఒక భాగం అని వారన్నారు. అంతకుముందుగా హాకీ అసోసియేషన్ సభ్యులు వారిని దుశ్యాలవతో సత్కరించి మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కీటకజన్య వ్యాధులపై అవగాహనుఇంటింటా లార్వా సర్వే, వైద్య శిబిరంతో ఆరోగ్య శాఖ ముందస్తు చర్యలు ప్రారంభం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

బద్వేల్ పట్టణంలోని సురేంద్రనగర్ పరిధిలోని బి.వి.ఆర్ నగర్ సచివాలయంలో బుధవారం 10వ తేదీన కీటకజన్య వ్యాధుల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ వై. శ్రీనివాసులు, మలేరియా సబ్‌యూనిట్



అధికారి సుబ్బారాయుడు నేతృత్వం వహించారు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి, దోమల ఏర్పాటుకు దారితీసే నిల్వనీరు, పారిశుధ్యం లోపాలు వంటి అంశాలను జనాభాకు వివరించారు. అలాగే స్థానిక ప్రజల కోసం మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించారు ఈ కార్యక్రమంలో బిజీ వేముల వీరారెడ్డి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం సక్రియంగా పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. బి.వి.ఆర్ ఎస్సీ కాలనీ వీధుల్లో బ్లీచింగ్ పౌడి చల్లి శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు ఆరోగ్య సిబ్బందిహెల్త్ సూపర్వైజర్ రజియా సుల్తాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఎస్. శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య, స్థానిక ఎఎన్ఎమ్స్, ఆశా కార్మికులు పాల్గొని, ముందస్తు చర్యల భాగంగా స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు సముదాయ ఆరోగ్య రక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆరోగ్య అధికారులు తెలిపారు.

# వందేమాతరం పై కాదు దేశంలో ఉన్న సమస్యలపై చర్చకు సిద్ధమా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ సవాల్..



ప్రజాభూమి పోరుమామిళ్ల :

భారతదేశంలో అనేక సమస్యలు ఉన్న వాటిని పట్టించుకోకుండా గాలికి వదిలేసి ఎప్పుడో 150 సంవత్సరాల క్రితం రచించిన వందేమాతర గేయం పై పార్లమెంట్ సాక్షిగా, మత విద్వేషాలు రెచ్చగొడుతూ భారత జాతి గర్వించదగ్గ నాయకుడు నెహ్రూ ని దోషిగా చూపే విధంగా ప్రధాని మోదీ సంభాషణ ఉందని, దేశంలో ఉన్న సమస్యలపై చర్చకు సిద్ధమా అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ సవాల్ విసిరారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన నాయకుడు విశ్వాసపాత్రుడైతే ఇప్పుడున్న ప్రధాని విశ్వాసఘాతకుడని ఆయన మండిపడ్డారు. స్వాతంత్ర ఉద్యమ పాత్రలో మచ్చుకైనా లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు స్వాతంత్ర ఉద్యమ కాలంలో ప్రాణ త్యాగాలు చేసిన నాయకులను కించపరిచే విధంగా మాట్లాడడం దుర్మార్గమని స్వాతంత్రం కోసం 12 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి స్వాతంత్రం సాధించిన నెహ్రూ ప్రసాదించిన స్వాతంత్రంలో 12 ఏళ్లుగా పదవిలో ఉంటూ రాజ భోగాలు అనుభవిస్తున్న మోడీ నెహ్రు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం జాతీయ జెండాను కూడా గౌరవించని ఆర్ఎస్ఎస్ బిజెపి నాయకులు వందేమాతరం గురించి చర్చించడం హాస్యాస్పదంగా ఉందని దేశంలో ఉన్న నిరుద్యోగ, విమానయాన, రైల్వేలు ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేటీకరణ, ఎల్ఐసి అమ్మకం ఇలాంటి అనేక సమస్యల పైన చర్చకు సిద్ధమా? ఆయన సవాలు విసిరారు.

# మొక్కలను నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

## -జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులమండలంలోని నల పురెడ్డి పల్లె గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్–2 కార్యక్ర మంలో జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి ముఖ్య అతిథిగా బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను చాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొక్కలు నాటి వాటి సంరక్షణ చూసుకుంటూ పర్యావరణాన్ని కాపాడుదాం అన్నారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలై భావితరాలకు బాసటగా నిలుస్తాయన్నా రు. ఎన్.ఎస్.ఎస్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా గుణం అలవడుతుందని తెలిపారు. చదువుతో పాటు సమాజ సేవలోనూ విద్యార్థులుముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. బహుమతులు అందుకున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, ఆమెను దుష్యాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
గురువారం 11 డిసెంబర్ 2025

# గూడూరును నెల్లూరులో కలపండి. లేదా..గూడూరు జిల్లాగా మార్చండి

## ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్ గాంధీ బొమ్మ వద్ద నిరసన

## బిజెపి, టిడిపి, పింఛన్ల సంఘం, బీసీ నాయకుల మద్దతుతో శాంతియుతంగా నిరసన

ప్రజాభూమి ప్రతినిధి – కోట




తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ గాంధీ బొమ్మ దగ్గరా గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని లేదా గూడురును ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్న నినాదంతో బుధవారం గాంధీ బొమ్మ వద్ద చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆందోళన నిరసన కార్యక్రమం శాంతి యుతంగా నిర్వహించారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి పేరిట ఏర్పాటైన ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంను ఆ సంస్థ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ నిర్వహించారు. గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ప్రజలు నాయకులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ లకు వెళ్లాలన్న చాలా వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారని లీలా మోహన్ కృష్ణ అన్నారు. నెల్లూరు జిల్లాతో గూడూరుకు ఎంతో అనుబంధం ఉందని ఆ అనుబంధాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడదీసే ప్రయత్నం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కందుకూరుకు ఒక న్యాయం గాను గూడూరు నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేశారని తిరుపతి వద్దు..నెల్లూరు ముద్దు అనే నినాదంతో తాము ఆందోళన చేపడుతున్నామని ఈ కార్యక్రమం అంచెలంచెలుగా ఉధృతం చేస్తామని లీలా మోహన్ కృష్ణ అన్నారు. గూడూరును తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గూడూరు నెల్లూరులో కలపాలి. లేదా ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ నేతలు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు గూడూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సందరరేలో ఈ ప్రాంత ప్రజానీకానికి గూడూరును నెల్లూరులో కలిపేలా చర్యలు తీసుకుంటామని తమ ప్రభుత్వం రాగానే ఆ విషయం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని నాయకులకు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి రెండో సంవత్సరం జరుగుతున్న ఆ విషయం పట్టించు..కోకపోవడం విచారకరమన్నారు. ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ఈ ప్రాంత నాయకులు ప్లే కార్డ్స్ ధరించి గాంధీ బొమ్మ వద్ద తిరుపతి వద్దు నెల్లూరు ముద్దు అనే నినాదాలతో ఆందోళన చేపట్టారు. సుమారు గంటసేపు జరిగిన ఈ ఆందోళన కారణంగా విద్యానగర్లో కొద్ది సేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సారంగం రమేష్ బాబు, ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా.మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయుడు ఆవుల సుబ్బయ్య, గూడూరు డివిజన్ బీసీ సంఘం అధ్యక్షులు వెంపులూరి.బాబురావు, టిడిపి నాయకులు ధనయ్య, విద్యార్థులు, మహిళలు, పాల్గొన్నారు...

# మానవసేవే మాధవసేవ

## -మారంరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడ మండలంలో దిత్వా తుఫాను అధిక వర్షాల కారణంగా బాలిరెడ్డిపాలెం గంగన్న పాలెం మధ్యలో ఉన్నటువంటి స్వర్ణముఖినది కాజ్వే పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ఆటంకాలు ఏర్పడిపోయి. ప్రజలకు నానా ఇబ్బందులు గురి చేసింది. జమీన్ కొత్తపాలెం



పంచాయతీ ఉప సర్పంచ్ గంగన్నపాలెం స్థిర నివాసి అయినటువంటి మారంరెడ్డి. కిరణ్ కుమార్ రెడ్డి తన మానవత్వాన్ని చాటుకుని బడి పిల్లలు, రైతులు, వహన దారుల అవస్థలను గమనించి తన సొంత నిధులతో జెసిబిని పిలిపించి ట్రాక్టర్లతో గ్రావులు, మట్టి తోలిపించి స్వర్ణముఖి కాజ్వేను తాత్కాలిక రహదారిగా మరమ్మత్తులు చేసి ప్రయాణాలకు ఆటంకం రాకుండా ఏర్పాటు చేశారు. మారంరెడ్డి.కిరణ్ కుమార్ రెడ్డి రాజకీయ నాయకుడిగా కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ఏ ప్రభుత్వంలోనైనా అవార్డులు రివార్డులు ప్రభుత్వం తరపునుంచి పొందారు అని ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ క ృతజ్ఞతలు తెలుపుతున్నారు. నూతన కూటమి ప్రభుత్వం బాలిరెడ్డి పాలెం గంగన్న పాలెం మధ్యన ఉన్నటువంటి స్వర్ణముఖి హై లెవెల్ కాజ్వేను ఒక పటిష్టమైన రీతిలో నూతనంగా నిర్మించి ప్రజల ఇబ్బందుల పరిష్కారాన్ని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని చుట్టు పక్కల నివసిస్తున్నటువంటి గ్రామస్తులు చెబుతున్నారు...

# 4.50 కోట్లతో స్వర్ణముఖి బ్యారేజీ పరికరాలు ఆధునికరణకు ప్రతిపాదనలు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు



ప్రస్తుతం పరికరాలు అధ్వానంగా ఉన్నాయి మెకానికల్ డిఈ జనార్దన్ రెడ్డి. తిరుపతి జిల్లా వాకాడులోని స్వర్ణముఖి నదిపై నిర్మించి ఉన్న బ్యారేజీ కంబ్రిడ్జి ఆధునికరణకు నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలతో ప్రతిపాదన పంపినట్లు జల వనరుల శాఖ ఈ ఈ బాబు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం శ్రీకాళహస్తి జల వనరుల శాఖ మెకానికల్ డి ఈ జనార్దన్ రెడ్డి బ్యారేజీ కి చెందిన పరికరాలను పరిశీలించారు. గేట్లు,యంత్రాలు, తదితర పరికరాలను పరిశీలించి అద్వానంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించినట్లు తెలిసింది. నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలతో మరమ్మతు చేపట్టేందుకు నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగిందని,అందులో భాగంగానే మెకానికల్ విభాగం వారు పరిశీలించారు,వారి నివేదిక ప్రకారం నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని జలవనరుల శాఖ ఈ ఈ బాబు తెలిపారు వారి వెంట స్థానిక డి ఈ చంద్రశేఖర్,ఏఈలు శ్రీనివాసరావు,కృష్ణయ్య సిబ్బంది ఉన్నారు.

# ఏకలవ్య గురుకుల పాఠశాలలో మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యుడు పర్యటన



ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:–

తిరుపతి జిల్లా ఓజిలి మండలం వాకాటివారి కండ్రిగ గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో సూళ్లూరుపేట మాజీ శాస నసభ్యుడు కిలివేటి సంజీవయ్య విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులపై వైస్ ప్రిన్సిపల్ హిందీ టీచర్ ఇటీవల ఉపాధ్యాయుడు అరుణ్ కుమార్ విచక్షణ రహితంగా కొట్టడంతో విషయం తెలుసుకున్న సులూరుపేట మాజీ శాసనసభ్యుడు కిలివేటి సంజీవయ్య ఆ నేపథ్యంలో ప్రిన్సిపల్ పవన్ కుమార్ సింగ్ తో సమావేశం నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి,ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్ బాషా, కొండవల్లిపాడు సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, నాయకులు కాకాని రవి, జమళ్ళ రవి యాదవ్, బట్టా అనిల్ కుమార్ యాదవ్, ఉగ్గుమూడి సంతోష్ రెడ్డి, సుందరయ్య, పరసా శంకర్ పాల్గొన్నారు.

# డప్పు కళాకారులను ఆదుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్





డప్పు కళాకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని డప్పు కళాకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో బుధవారం డప్పు కళాకారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర బడ్జెట్లో డప్పు కళాకారుల సంక్షేమం కోసం నిధులు కేటాయించాలని వెంకటయ్య డిమాండ్ చేశారు. ప్రతి కళాకారుడి కుటుంబానికి గుర్తింపు కార్డులతో పాటు రెండెకరాల సాగు భూమిని పంపిణీ చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో 60 శాతం రాయితీ, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవిత, ప్రమాద బీమాను కల్పిస్తూ కళాకారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు చొప్పున కుటుంబానికి పరిహారంగా అందజేయాలని సూచించారు. కలెక్టర్ గ్రౌండింగ్ నిధుల ద్వారా డప్పు పరికరాలు కొనుగోలు చేసి ఇవ్వాలని కోరారు. మండలానికో డప్పు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, నాయకులు దేశండి అరుణాచలం, రెడ్డిపల్లి సురేష్, రాగిపాటి నారాయణ తదితరులు పాల్గొన్నారు...

# మొదలియార్ కులస్తుల సంక్షేమం అభివృద్ధి చేయడమే తన ధ్యేయం

**– రాష్ట్ర మొదలియార్ వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ భాస్కరన్**

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



మొదలియార్ కులస్తుల సంక్షేమం అభివ ృద్ధి చేయడమే తన ధ్యేయం అని ఎన్ భాస్కరన్ అన్నారు. రాష్ట్ర మొదలియార్ వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నారాయణ వనం మండలం వెంకటక ృష? పాల్యం పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు నగిరి భాస్కరన్ అమరావతిలో ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదలియార్ కులస్తుల సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. భాస్కరన్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టడంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

# శ్రీసిటీలో 'పేక్స్ ఇండియా' నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ వరదయ్యపాలెం




శ్రీసిటీలోని పేక్స్ ఎన్విరాన్మెంటల్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (పి.ఈ.టి.ఐ) సంస్థ తమ ఆవరణలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎన్.ఏ.బి.ఎల్ నీటి, మురుగు నీటి నాణ్యత టెస్టింగ్ ల్యాబ్ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా డా. సన్నారెడ్డి మాట్లాడుతూ..శ్రీసిటీని 'క్లీన్ అండ్ గ్రీన్' పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ఇది మరో మైలు రాయిగా అభివర్ణించారు. దీని ద్వారా పరిశ్రమలకు వేగవంతమైన, ఖచ్చితమైన, విశ్వసనీయ నీటి పరీక్షా సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 2015లో పేక్స్ ఇండియా తమ ప్లాంట్ ఏర్పాటుకు వివిధ ప్రాంతాలు పరిశీలిస్తున్న తరుణంలో గ్రీన్ ఎనర్జీలో ప్రపంచవ్యాప్త ప్రాధాన్యత కలిగిన ఆ సంస్థను శ్రీసిటీకి తెచ్చేందుకు తాము కృషి చేసినట్లు తెలిపారు. ల్యాబ్ ఏర్పాటు ద్వారా పేక్స్ ఇండియా సంస్థ శ్రీసిటీ సుస్థిర పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. పేక్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుదీప్ సంగమేశ్వరన్ మాట్లాడుతూ..ఈ కొత్త ల్యాబ్ 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచనకు అనుగుణంగా అత్యాధునిక టెస్టింగ్ సేవలను అందిస్తుందన్నారు. శ్రీసిటీ పరిశ్రమలు మరియు పరిసర ఇతర సంస్థలు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. సంస్థ వైస్ ప్రెసి డెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ అప్లికేషన్ గణేష్ చిదంబరం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ల్యాబ్ గురించి వివరించారు. యూరోపియన్ ప్రమాణాలతో అభివృద్ధి చేసిన ఈ సదుపాయంలో 30కి పైగా అంశాలలో నీరు, మురుగు నీరుకు సంబంధించిన సర్టిఫైడ్ టెస్టింగ్ అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యంగా ప్రత్యేక బయోమెథేన్ పొటెన్షియల్ బి.ఎం.పి టెస్టింగ్ ద్వారా పరిశ్రమలు బయోగ్యాస్ రికవరీ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని చెప్పారు. నెదర్లాండ్స్కు చెందిన పేక్స్ ఇండియా కంపెనీ 2016లో 30 కోట్ల పెట్టుబడితో శ్రీసిటీలో ఉత్పత్తి యూనిట్ను స్థాపించింది. పల్ప్ అండ్ పేపర్, ఫుడ్ అండ్ బెవరేజెస్, పెట్రోకెమికల్ రంగాలకు అధునాతన రియాక్టర్ భాగాలను ఇది తయారు చేస్తుంది. ప్రస్తుతం దీనిని అనుబంధంగా ల్యాబ్ ఏర్పాటు ద్వారా టెస్టింగ్ సేవలు అందించనుంది...

# వరదయ్యపాలెంను అభివృద్ధి బాటలు వేయిపిస్తున్న కూరపాటి శంకర్ రెడ్డి

## తనదైన పంథాలో దూసుకెళ్తున్న శంకర్ రెడ్డి – కువ్వాకొలి పంచాయితీలో భవణ నిర్మాణానికి భూమీ పూజ

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి ఈ ప్రాంత అభివృద్ధి దిశగా ప్రోగ్రామ్ కో – ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి తనదై పంథాలో దూసుకెళ్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తున్న శంకర్ రెడ్డి కి పార్టీ శ్రేణుల్లో, ప్రజల్లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు ఆదరణ లభించదని చెప్పవచ్చు. వరదయ్యపాళెం మండలంలోని కువ్వాకొల్లి గ్రామంలో పంచాయితీ భవణ నిర్మాణానికి నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి శంకర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిన మేరకు నియోజకవర్గ అభివృద్ధికి రాజీ లేకుండా కృషి చేస్తామని పెర్కొన్నారు. ముఖ్యంగా బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు పినేపి యుగంధర్ రెడ్డి, కదూరు సింగిల్ విండో చైర్మన్ నంద కిషోర్ రెడ్డి, దామనయుడు తనయుడు పవణ్ నాయుడు చిలమత్తూరు సర్పంచ్ కిషోర్, తొందూరు విష్ణు, మత్తేరిమిట్ట బాబు రెడ్డి, మురళి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది :- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - పాలమంగళంలో బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జీవనోపాధి కోల్పోయిన చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలు తప్పక ఆదుకుంటుందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.బుధవారం ఉదయం నారాయణవనం మండలం లోని పాలమంగళం ఉత్తరపు కండ్రిగలో సుమారు 110 చేనేత కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన 50 కేజీల ఉచిత బియ్యం, గోదములు, చక్కెర,నిత్యవసర వస్తువులను జడ్పీ ఫైనాన్స్ కమిటీ



సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను సందరరేగా వరదలో నీట మునిగిన కుటుంబాలు, చేనేత కార్మికులు, మత్స్య కార్మికులను ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు.ఇంకా ఎవరికైనా ప్రభుత్వ సాయం అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారికి సాయం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.వీటితోపాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ, స్థలం ఉండి ఇల్లు కట్టుకునే స్థోమత లేని వారికి ఎన్టీఆర్ గృహకల్ప పథకం ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తుందని ఎమ్మెల్యే వివరించారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఎంపీడీవో అరుణ, డిప్యూటీ తాసిల్దార్ భానుచందర్, ఈవోపీఆర్డి వేణుయ్య, మాజీ ఎంపీపీ గోవిందస్వామి, మాజీ వైస్ ఎంపీపీ సుబ్రమణ్యం, స్థానిక నాయకులు అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాయల చెరువు - అనుపల్లె ఆర్ అండ్ బి రహదారికి మహర్దశ


## ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో రోడ్డు అభివృద్ధి -హామీ నెరవేర్చిన అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రజాభినందనలు.

ప్రజాభూమిప్రతినిధి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలంలోని రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి మహర్దశ పట్టింది. రాయలచెరువు – అనుపల్లె రహదారిని పాతికేళ్ల క్రితం తారు రోడ్డు నిర్మించారు. అప్పటినుండి ఆ రోడ్డు అభివృద్ధి గురించి గత పాలకులు పట్టించుకోలేదు.... మరమ్మతులకు నోచుకోక వర్షాలకు గుంతలమైమయ్యాయి... ఆ రోడ్లో ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడేవారు. 2024వ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) ని రాయల చెరువు రోడ్డు అభివృద్ధి గురించి అడగడంతో నేను ఎమ్మెల్యే అయిన వెంటనే ఆ రోడ్డును అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అయిన





తర్వాత చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా దశలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్లను కలిసి విడతల వారీగా నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలోని రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె పంచాయతీ నూతుగుంటపల్లి వరకు సుమారు రూ. కోటి రూపాయలతో తా రోడ్డును నిర్మింప చేస్తున్నారు. తారు రోడ్డు నిర్మాణ పనులు కూడా ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో చురుకుగా సాగుతున్నాయి. తిమ్మరాజు పల్లి, సురావారిపల్లి,, గొల్లపల్లి, తిమ్మరాజు పల్లి హరిజనవాడ గ్రామాలలో 600 మీటర్ల మేరకు సిమెంట్ రోడ్లు నిర్మించనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. రాయల చెరువు నుండి అనుపల్లె వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు చేశారు. త్వరలో టెండర్లు పిలిచి, గుత్తేదారి ద్వారా డబుల్ రోడ్డు ను కూడా నిర్మిస్తామని ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. అబ్బా.... అనుపల్లె తారు రోడ్డు అద్భుతంగా నిర్మిస్తున్నారంటూ వాహన చోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాయల చెరువు కట్ట నుండి అనుపల్లె వరకు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టుతున్నందుకు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), ఆర్ అండ్ బి అధికారులకు గ్రామాల ప్రజలు అభినందనలు తెలుపుతూ హర్ష వ్యక్తం చేస్తున్నారు.

# అన్ని దానాల్లో కెల్లా నేత్రదానం గొప్పది

## ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం- రమేష్ ఐ కేర్ నేతృత్వంలో ఉచిత కంటి పరీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు ఎస్.ఏ.ఎల్. సి.ఈ.ఎఫ్. ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు పిడుగు.ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన వాకాడులోని ముస్లిం వీధిలో ఉన్న మోడల్ ప్రాథమిక పాఠశాలలో రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు వంజివాక. రమేష్ నేతృత్వంలో కంటి వైద్య శిబిరం జరిగింది. విద్యా ప్రదాత స్వర్గీయ వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కంటి వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు పిడుగు ప్రవీణ్ కుమార్ జాలాది కిషోర్‌లు ప్రారంభించారు. ముందుగా వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మిల చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎం.వీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా మోహన్ కృష్ణ మోహన్ కృష్ణ గత 18 సంవత్సరాల నుంచి వారి తల్లిదండ్రుల మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి పది వేల ఆరు వందల కార్యక్రమాలు నిర్వహించి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పేద ప్రజల అభిమానం సురగున్నారని అన్నారు. ఈ ఫౌండేషన్ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అందరి అభిమానం చేరగొనుటమే కాక ఎన్నో వేల మందికి సాయం స్వచ్ఛందంగా అందిస్తున్నారని అన్నారు. వీరు చేస్తున్న సేవలకు తమ వంతు సహకారం కూడా అందిస్తాము అని అన్నారు. అనంతరం డాక్టర్ వంజివాక. రమేష్ మరియు వారి సిబ్బంది పర్యవేక్షణలో స్థానిక ప్రజలకు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్థానిక పాఠశాల సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. నేత్ర సమస్యలు ఉన్న వారిని గుర్తించి కంటి శుక్లాలు ఉన్న వారికి ఆపరేషన్లు, కంటి అద్దాలు అవసరమైన వారికి అతి తక్కువ రేటుతో కంటి అద్దాలు, అందరికీ ఉచితంగా కంటి మందులు డ్రాప్స్ పంపిణీ చేశారు. ఈ కంటి వైద్య శిబిరంలో ముస్లిం వీధి పాఠశాలకు చెందిన 116 మంది విద్యార్థులకు వాకాడులోని 50 మంది వృద్ధులకు కంటి పరీక్షలు చేసి వారికి ఉన్న సమస్యలను తెలియజేశారు. కంటి శుక్లాల ఆపరేషన్లకు పది మందిని ఎంపిక చేసి ఆపరేషన్ నిమిత్తం నెల్లూరుకు వారు కోరిన రోజున నెల్లూరు వాసన్ ఐ కేర్ సెంటర్ లో కంటి శుక్లాల ఆపరేషన్ లు నిర్వహిస్తామని ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు రమేష్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది మరియు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి స్థానికులు ఉన్నారు...

# గూడూరులో కోటి సంతకాల సేకరణ

## ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో కోటి సంతకాల పత్రాలు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు టౌన్




ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గంలో సేకరించిన పరిధిలోని ఆరు మండలాల సంతకాల పత్రాలను ఈ రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయనికి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ ఆధ్వర్యంలో పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మేరీగా మురళీధర్ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి జన హృదయ నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 - 2024 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలు కట్టించడం జరిగింది. అందులో ఏడు కాలేజీలను పూర్తి చేసి క్లాసులు కూడా ప్రారంభించడం జరిగింది. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం జరుగుతూ ఉంది దీన్ని మా నాయకులు జగన్మోహన్ రెడ్డి, ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోటి సంతకాల ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు.




మా నాయకుని పిలుపు మేరకు అన్ని మండలాల అధ్యక్షులు సహకారంతో సీనియర్ నాయకులు అన్ని మండలాల మండల కమిటీ నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని గూడూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తి చేసుకొని గూడూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జండా ఊపి నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది. ఈ కోటి సంతకాల ఉద్యమానికి సహకరించిన అన్ని గ్రామాల నాయకులకు మరియు ముఖ్యంగా ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు చేవూరు విజయ్ మోహన్ రెడ్డి, కోట మండలం అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, చిట్టమూరు మండలం అధ్యక్షులు సన్నరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు రూరల్ మండలం అధ్యక్షులు మల్లు విజయ కుమార్ రెడ్డి, వాకాడు మండలం అధ్యక్షులు ఏనుగు సుధాకర్ నాయుడు, డియూసిసి సభ్యులు గొట్టికటి.రవీంద్ర రెడ్డి, గూడూరు నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు దువ్వూరు లోకేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు యళ్ల.శ్రీనివాసులు రెడ్డి, ఓడూరు బాలకృష్ణ రెడ్డి, పేట రాజీవ్ రామ్ రెడ్డి, అట్లా శ్రీనివాసులు రెడ్డి, శేషిధర్ రెడ్డి, మహిళా నాయకులు సుజనా రెడ్డి, రేష్మ, దీప్తి, సర్వేపల్లి శీనయ్య, అన్నం మురళి, కె.ఎం పూర్ణ చంద్ర, అశోక్ రెడ్డి, సుభాన్, సతీష్, ప్రశాంత్ రెడ్డి, రఫీ, అల్తాఫ్, జలీల్, మనుబోలు రూపేష్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ మేధావి వర్గం అధ్యక్షులు నందవరం సుబ్బారావు, గూడూరు నియోజకవర్గ ఆర్.టి.ఐ విభాగ అధ్యక్షులు షేక్.కాలేషా, కోట జడ్పిటిసి దాసరి.కోటయ్య, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నా రెడ్డి.చెంచు రాఘవ రెడ్డి, పాదర్తి.రాధాకృష్ణారెడ్డి, శశి రెడ్డి, గూడలి వేమారెడ్డి.షనీల్ రెడ్డి, విజయ్ రెడ్డి, తన్నమాలా కోటా రెడ్డి, ననిమేల మస్తాన్, గోనెపల్లి మస్తాన్, పుట్ట నారాయణ, ప్రధాన కార్యదర్శి పాముల.సురేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ కో - కన్వీనర్లు ఆములూరు.నాగార్జున, శ్రీరాం.సురేష్, స్వరూప్, కనుపూరు జగదీష్, మంతల. మని, గంపల కోటేశ్వరరావు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు...

# గూడూరు జేపీసీకి మద్దతుగా రిలే నిరాహార దీక్షలో బహుజన ఐక్య వేదిక సభ్యులు

## గూడూరును జిల్లా చేయని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు వెనుకాడం- బీఐవీ రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్ హెచ్చరిక

పజభూమి ప్రతినిధి - గూడూరు టౌన్



గూడూరు జిల్లాగా ప్రకటించాలి లేనిపక్షంలో నెల్లూరులో కలపాలన్న నినాదంతో ఏర్పడిన జేపీసికి ఏపీ బహుజన ఐక్య వేదిక సభ్యులు మద్దతు తెలిపారు. బుధవారం గూడూరు జేపీసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు 4వ రోజుకు చేరుకున్నాయి. నాల్గవ రోజు దీక్షలలో కోట నుండి విచ్చేసిన బహుజన ఐక్య వేదిక సభ్యులు కూర్చున్నారు. జేపీసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ. దశరధరామిరెడ్డి మాట్లాడుతూ.. జేపీసీ చేస్తున్న దీక్షకు మద్దతుగా కోట నుండి గూడూరుకు వచ్చి దీక్షల్లో కూర్చోవడం పట్ల ఆ వేదిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉద్యమాన్ని గూడూరు అన్ని గ్రామాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి పౌరుడి పై ఉందన్నారు. బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, పనబాక. హేమంత్ గని మాట్లాడుతూ.. గూడూరును జిల్లా చేయాలనే సంకల్పంతో జేపీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రింట్ మీడియా వెలోరే అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు, ఉపాధ్యక్షులు షేక్.జమాలుల్లా, ఉడతా.శరత్, పరుచూరు బాలకృష్ణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అడ్డగోలుగా, ఆశాస్త్రీయంగా గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతిలో కలిపిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ నాయకులు అప్పటి విపక్ష నేతలు చంద్రబాబు, లోకేష్ గూడూరు ప్రజలకు నెల్లూరులో విలీనం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గూడూరు ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం అయినందున ఈ ఉద్యమంలో స్వచ్ఛందంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేపీసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి, కో - కన్వీనర్ సీహెచ్. ప్రభాకర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జమాలుల్లా, కేఆర్. రెడ్డి, శంకర్ రెడ్డి, శివ రామిరెడ్డి, నిరంజన్ రెడ్డి, బాలకృష్ణం రాజు, బహుజన ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, ప్రధాన కార్యదర్శి పాల.మల్లి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పనబాక.హేమంత్, శంకర్ రెడ్డి, సలహాదారులు జడ్డ వెంకటయ్య, పర్వతాల వెంకట రమణయ్య, ప్రింట్ మీడియా ప్రతినిధులు ఉడతా.శరత్ యాదవ్, పర్చూరు. బాలకృష్ణ, ఆత్మకూరు సురేష్, వెంకటయ్య, కిషోర్, కోటి, నిరంజన్, జేపీసీ నాయకులు లేబాకు.సుబ్బయ్య, షేక్.ఇబ్రహీం, గౌస్ బాషా, షంషుద్దీన్, ఎండి. ఇబ్రహీం, శ్రీను, శశికుమార్, మనోజ్, ఎం.సునీల్, మల్లికార్జున్, మస్తాన్, షఫి హరన్, వై.సునీల్, వెంకటేష్, మణి, బీఐవీ సభ్యులు మీజూరు శ్రీను, రాజగోపాల్, సంయుక్త కార్యదర్శి ఏలూరు దేశయ్య కుదురు. కోటి, భూపతి సాయి, కోట్లపూడి.జయ శేఖర్, ఈదురు.మణి, గిద్దలూరు.రఘు, గాయకులు నవకోటి.బాబురావు, కార్యవర్గ సభ్యులు ఈదురు.శివ, ఎంబేటీ.సాయి, పనబాక.ప్రేమ్, రాయపు.సురేష్, పనబాక.గౌతమ్, జేవీవీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...



# చేనేత ఉత్పత్తుల నాణ్యత పెంపు

## డిజైన్ నవీకరణ, మార్కెట్ విస్తరణ, పనిముట్ల మద్దతు - ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్




సీఎం చంద్రబాబు ఆశీస్సులతో..మంత్రి లోకేష్ సూర్తితో నేతన్నల అభివృద్ధికి కృషి చేస్తా.. చేనేత క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సులో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. 13 తేదీన చేనేత మంత్రి సవితచే నేతన్నలకు పని ముట్లు పంపిణీ జయప్రదం చేద్దాం అని పిలుపునిచ్చారు. చేనేతల అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని శ్రీకాళహస్తి చేనేత క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి, నేతన్నలకు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కమిషనర్ రేఖా రాణికు యూనిట్



ఇంచార్జి సల్లా గోవిందు పుషగుచ్చము అందించి శాలువాతో ఘన స్వాగతం పలికారు. చేనేత రంగం పునరుద్ధరణకు, ఆధునీకరణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు చేనేత కుటుంబాల్లో ఆశలు నింపుతున్నాయని ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయం, మంత్రి లోకేష్ సేవలు అదుతేమైందని ఈ సందరరేగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీనియర్ చేనేత నాయకులు కన్నా వెంకటేశ్వర్లు తను స్వయంగా నేసిన నాణ్యమైన చేనేత వస్త్రంతో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. చేనేతల స్థితిగతులను ఎమ్మెల్యే, సుధీర్ రెడ్డి కమిషనర్ లకు వివరించారు. 13వ తేదీ చేనేత మంత్రి సవిత 192 మంది నేతన్నలకు పనిముట్లు అందజేయడం జరుగుతుందని నేతన్నలు ఈ కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. చేనేత ఉత్పత్తుల నాణ్యత పెంపు, డిజైన్ నవీకరణ, మార్కెట్ విస్తరణ, పనిముట్ల మద్దతు వంటి కార్యక్రమాలకు ప్రభుత్వాలు చేస్తున్న సహకారం నేతన్నలకు కొత్త దిశ చూపుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చేనేత రంగం మరింత బలోపేతం కావాలంటే ఈ తరహా కార్యక్రమాలు గ్రామ స్థాయిలో కూడా విస్తృతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత రంగ వ్యాపారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా వైకాపాపార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె తిరువేంగడంకు ఘన సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



తిరుపతి జిల్లా వైకాపా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన మాజీ సర్పంచ్ కె తిరువేంగడం కు మండల కేంద్రమైన నారాయణవనంలోని దిండి వినాయక స్వామి ఆలయ ఆవరణలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైకాపా మండల అధ్యక్షులు సొరకాయలు, పార్టీ సీనియర్ నాయకులు అన్నదొరై, ఎంపీపీ దివాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా వైయస్సార్సీపి క్రియాశీలక కార్యదర్శి రాకేష్ కిరణ్‌లు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న తిరువేంగడం ను జిల్లాస్థాయిలో వైఎస్ఆర్సిపి అధిష్టానం నియమించడంతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేస్తూ జిల్లాస్థాయిలో పదవి రావడం పట్ల మరింత బాధ్యత పెరిగిందని రానున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ సందరరేగా తిరువేంగడం మాట్లాడుతూ పార్టీ అధిష్టానం, పెద్దలు మాజీ మంత్రి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, తిరుపతి వైకాపా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, వైకాపా సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్ వారి ఆదేశాలతో జిల్లా మండల స్థాయి నాయకులతో కలిసి పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల పంచాయతీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తానని, ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మండలాలతో మహిళాభివృద్ధి సాధ్యం

## - పిడి డిఆర్డిఏ టిఎన్ శోభన్ బాబు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం




మహిళాసంఘులు సంస్థలు విజన్ తో అలోచించి ఆదర్శ మండలం గా నారాయణ వనం ను తయారు చేయాలని పిడి డిఆర్డిఏ టి.ఎన్ శోభన్ బాబు పిలుపునిచ్చారు. నారాయణవనంలోని మండలమహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం విజన్ పై గ్రామసంఘం అధ్యక్షులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు .ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి పిడి మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం నుండి సంస్థల వరకు దూరదృష్టితో కృషి చేయాలని సూచించారు. ప్రతి మహిళ వారి మహిళాసంఘం రుణాల ద్వారా ఆస్తులు సమకూర్చుకోవడం తోపాటు, కుటుంబానికి ఒక వ్యాపారవేత్త కావాలనే కలని సాకారం చేసుకోవాలని తెలిపారు. వి ఓలు, మండల సమాఖ్యలు వ్యవస్థగా ఏర్పడి సమర్థ వంతంగా పని చేయాలని అన్నారు. సంఘంలోని ప్రతి మహిళకు అవగాహన పొందే విధంగా గ్రామ స్థాయిలో రెండు రోజులపాటు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని ఎఫ్ఈఓ ద్వారా రైతులు ఆదాయాలను పెంచుకునేందుకు విజన్ తో ఆలోచించాలని పేర్కొన్నారు.సమీకృత వ్యవసాయ విధానాల ద్వారా వివిధ రకాల జీవనోపాదులు చేపట్టి ఆదాయాలు పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపి ఎండి. వెంకటేష్ , ఏపిఎంలు టి. ధనంజయ రెడ్డి, ఎం. చంద్రబాబు, స్త్రీ నిది మేనేజర్ అదిల్ బాషా, సిసిలు రాజేశ్వరి, నాగేంద్ర రావు,అరుణ్ కుమార్,నిమ్మి, ,అకౌంటెంట్ మల్లిక, గ్రామసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కౌషల్ ప్రతిభన్వేషణ క్విజ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వరుణ్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



కౌషల్ ప్రతిభన్వేషణ జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో తిరుపతి జిల్లా వరదయ్యపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వరుణ్ రెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. వారం క్రితం 2025 కౌషల్ ప్రతిభన్వేషణ పోటీలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న వరుణ్ రెడ్డి క్విజ్ పోటీ విభాగంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారు. ఈ క్రమంలో తిరుపతిలో మంగళవారం నాడు జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ చేతుల మీదుగా విద్యార్థి వరుణ్ రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థి వరుణ్ రెడ్డిని ఈ సందరరేగా బుధవారం వరదయ్యపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం రమణయ్య ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ పోటీల్లో గైడ్ మాస్టర్గా సుబ్బరామయ్య వ్యవహరించారు. కాగా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థి వరుణ్ రెడ్డి ఈనెల 27వ తేదీన తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయంలో జరగనున్న రాష్ట్ర స్థాయి కౌషల్ ప్రతిభా అన్వేషణ పోటీల్లో కూడా పాల్గొంటారని ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పల్లిపట్టు.నాగరాజు అన్నారు.

# పాచికాల్వ గంగమ్మ గుడి జాతరలో...

## ఎపిజి అండ్ బిసి చైర్మన్ సుగుణమ్మ ఘనంగా స్వాగతించిన తిరుమల తెదేపా శ్రేణులు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల



తిరుమల పాచికాలువ గంగమ్మ జాతరకు తిరుపతి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఏపీజీ అండ్ బీసీ చైర్మన్ సుగుణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమలలో శ్రీవారి చెల్లెలుగా భావించే గంగమ్మ ఆలయాలు పలు ప్రాంతాల్లో వెలసిన విషయం విదితమే.. ఇందులో భాగంగా స్థానిక భక్తులు ఎంతో విశిష్టంగా పూజించే పాచికాలవ గంగమ్మ జాతర బుధవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలలో తెదేపా పట్టణ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ కార్యకర్త భూషణం ఆధ్వర్యంలో ప్రతి ఏట జాతర్లు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి తమ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. కార్యకర్తల ఆహ్వానం మేరకు విచ్చేసిన సుగుణమ్మను మేళతాళాలతో ఘనంగా ఆహ్వానించి దుస్సాలువతో సన్మానించారు. అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ.. తిరుమల స్థానికులు సకల సౌకర్యాలతో ఆరోగ్యంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పట్టణ కార్యదర్శి శివ షణ్ముగం, సంయుక్త కార్యదర్శి దేవరాజులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రోగ్రాంలో సిద్ధార్థ కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమాలు

ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం






పుత్తూరు సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు 50 మంది వాలంటీర్లు నారాయణవనం మండలం బ్రాహ్మణతాంగేల్ గ్రామంలో గత మూడు రోజులుగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మధు ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్ తెలిపారు. మొదటిరోజు సోమవారం స్పెషల్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమం, సెన్సెన్స్ కుటుంబ సర్వే తో పాటు ప్రజల యొక్క జీవనశైలిని విద్యార్థులు నమోదు చేసుకుని వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. రెండవ రోజు మంగళవారం గ్రామస్తులకు డిజిటల్ పేమెంట్స్ మరియు సైబర్ సెక్యూరిటీ మీద అవగాహన కల్పించారు. దాని యొక్క ఆవశ్యకత మరియు ప్రయోజనాలను తెలియజేశారు. పాఠశాల ఆవరణ మరియు వీధులను శుభ్రం చేసి ఆరోగ్యం పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. మరోనాలుగు రోజులు వేర్వేరుసేవా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్ తెలిపారు. ఈ ప్రత్యేక సేవా కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేష్, ప్రసాద్ ప్రిన్సిపాల్స్ మధు, జనార్దన్ రాజు,డిప్లమా ప్రిన్సిపాల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగలాపురం - టీ పి కోట రోడ్డుకు భూమి పూజ

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం మండల కేంద్రం నుండి టి.పికోట వరకు వెళ్ళు రోడ్డు ఏళ్ల తరబడి శిథిలావస్థకు చేరుకుంది. ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. గతవేతులు విద్యార్థులు శ్రీసిటీ కి వెళ్ళు ఉద్యోగులు మండలంలో పాఠశాలలకు విధులకు వెళ్ళు ఉపాధ్యాయులు ఆ మార్గంలో ప్రయాణించలేక అనేక అవస్థలు పడ్డారు. ఆ రోడ్డు అంటేనే ప్రయాణించేందుకు ప్రజలు భయపడేవారు. మండలంలోని ప్రజల కష్టాలను తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి 11 కోట్ల నిధులు మంజూరు చేయించి టెండర్లు కూడా పూర్తయిందని వెల్లడించారు. ఈ క్రమంలో టి.పి కోట రోడ్డు నిర్మాణానికి శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నాగలాపురం జూనియర్ కళాశాల మైదానం సమీపంలో ఉన్న సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, నామినేటెడ్ పదవులు పొందిన వారు, కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నారా సుహాసిని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినఎమ్మెల్యే పులివర్తినాని.!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం, నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా ప్రశాంత్ తల్లి నారాసుహాసిని అనారోగ్యంతో మృతి చెందిన విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని, నారావారిపల్లి గ్రామానికి చేరుకుని నారా సుహాసిని పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జిల్లా పార్టీ కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ పత్రాలు -జెండా ఊపి తరలించిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ పత్రాలను శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయానికి జండా ఊపి తరలించారు. ఈ కోటి సంతకాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షను, ముఖ్యంగా పేద విద్యార్థులు వైద్య సేవలు కోరుకునే సామాన్య ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తున్నారనేదానికి ఈ కోటి సంతకాలే బలమైన సాక్ష్యం. ఈ సంతకాల పత్రాలను గవర్నర్ దృష్టికి వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకెళ్లన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు.తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిశీలకులు ఓదురు గిరిధర్ రెడ్డి, వయ్యాల.కృష్ణారెడ్డి, జడ్పిటిసి సంధ్యారాణి, బర్రి సుదర్శన్ రెడ్డి, రత్నం రెడ్డి, సిరాజ్ భాష, కొత్తపాటి.శ్రీనివాస్ రెడ్డి, వయ్యాల.మనోహర్ రెడ్డి, ఉత్తరాజి శరవణ కుమార్, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, గంగారి.రమేష్, రేణిగుంట సర్పంచ్ నగేష్, ప్రభాకర్, మున్నా రాయల్, పటాన్, ఫరీద్, గోరా, సాగిరబి, పసల.సుమతి, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, నివేత, రాణి, పర్వీన్, సరోజమ్మ, పులి రామచంద్ర, శ్రీవారి. సురేష్, కొగిలి సుబ్రమణ్యం, మునిశేఖర్, పసలు కృష్ణయ్య, శివకుమార్ యాదవ్, అస్లాం, రంగయ్య, గఫూర్, ఫజల్, చింత రాజేంద్ర, చెంచయ్య నాయుడు, ఖదీర్, జీవీకే రెడ్డి, గాడిపాకుల.కిరణ్, శ్రీరాముల్ రెడ్డి తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఏడు గంగమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడు గంగమ్మ జాతర సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు.తారక శ్రీనివాసులు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఏడు గంగమ్మల



జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఏడు గంగమ్మల దయ, ఆశీస్సులు శ్రీకాళహస్తి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, సిరాజ్ భాష, బుల్లెట్ జై శ్యామ్ రాయల్, శ్రీవారి.సురేష్, పులి రామచంద్ర, అట్ల.రమేష్, టైలర్డ్ శ్రీను, ముని కృష్ణారెడ్డి, పాలమంగళం రవి, శివ కుమార్ యాదవ్, ఎల్ఐసి చంద్ర, కామి వెంకటేశ్వర్లు, నందా, పూడి.రవి, శంకర్, కుమార్, జీవికి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## 150 మందికి దుప్పట్లు బిస్కెట్లు పంపిణీ

**- సూళ్లూరుపేట జనసేన నాయకులు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమం**

ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటరూరల్



సూళ్లూరుపేట మండలంలోని తంగేడు దిబ్బ గిరిజన కాలనీ, కారిజాత గిరిజన కాలనీ చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సూళ్లూరుపేట జనసైనికులు పేద ప్రజలకు అండగా నిలిచారు. పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ సూళ్లూరుపేట ఆధ్వర్యంలో పద్మజ సహకారంతో సుమారు 150 మందికి దుప్పట్లు బిస్కెట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమకి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట బాల ఆంజనేయస్వామి ఆలయ పాలకమండలి అధ్యక్షులు వాకిచర్ల రమేష్, భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి బెజవాడ విజయమ్మ ఇరువురు చేతులు మీదుగా దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట జనసేన పార్టీ నాయకులు షేక్ మాభాష, ఆవుల రమణ, నక్క హరిబాబు, కయ్యాల కోటి, ఆవుల దాస్, శంఖు సురేష్, సూరి,హరి,ప్రవీణ్, వెంకటేశ్వర్లు, వీర మహిళలు సుజాత, పాల్గొన్నారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం విజయవంతం: నూక తోటి రాజేష్

**- పార్టీ కష్ట కాలంలో శ్రమ పడ్డ వారికి తగిన గుర్తింపు - నూక తోటి రాజేష్**

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి






నాగలాపురం మండల కేంద్రంలో బుధవారం ఉదయం టవర్ క్లాక్ కూడలిలో రాష్ట్రంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పేరుతో కోటి సంతకాలు కార్యక్రమం జరిగింది. సత్యవేడు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోటి సంతకాలు ప్రజా ఉద్యమం ముగింపు కార్యక్రమం సందర్భంగా సత్యవేడు నియోజకవర్గంలోని 7 మండలాలలో వైఎస్ఆర్సిపి నాయకులు సేకరించిన కోటి సంతకాల బాక్సులను వైఎస్ఆర్సిపి సత్యవేడు నియోజకవర్గం సమన్వయకర్త నూక తోటి రాజేష్ కు అందించారు. పార్టీ అధిష్టానం ఆదేశాలను పాటించి కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు నూక తోటి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. మండల వైకాపా అధ్యక్షుడు అపరంజి రాజు, రాష్ట్రస్థాయి వైకాపా నేత బీరేంద్ర రాజు, ఏవీఎం బాలాజీ రెడ్డి తదితరులు ప్రసంగిస్తూ... పార్టీ అధిష్టానం పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో జరిగే అన్ని కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న నాయకులు, కార్యకర్తలను గుర్తించాలని కోరారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న పార్టీ నాయకులను కార్యకర్తలను విస్మరిస్తే పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవలసి వస్తుందని వారు అన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఇక్కడి నాయకుల పరిస్థితిని అధిష్టానానికి తెలిపే నాయకులకు కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పార్టీకి శ్రమించే నాయకులు కార్యకర్తలను విస్మరించే ఏ పార్టీ అయినా రాష్ట్రంలో మనుగడ సాధించలేవని తెలిపారు.ఈ కార్యక్రమమునకు 7 మండలాల, ఎంపీపీలు,జడ్పిటిసి లు, ఎంపిటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సత్యవేడు మండలం నుంచి సుశీల్ కుమార్ రెడ్డి, బిరేంద్ర రాజు, నిరంజన్ రెడ్డి, ఏవీఎం బాలాజీ రెడ్డి, బెల్ట్ రమేష్ మరియు సత్యవేడు మండలం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నాగలాపురం మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు అపరంజిరాజు, సర్పంచ్ చిన్న దొరై, పార్టీ నేతలు విజయవంతం చేసారు

## సోలరైజేషన్ పథకం క్రింద ఏ.పిలో అమలవుతున్న సోలార్ కార్‌పోర్ట్ ఏర్పాటు వివరాలను కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ - సానుకూలంగా స్పందించిన భారత ప్రభుత్వం

### వివరాలను వెల్లడించిన కేంద్ర నూతన, పునరుత్పాదక ఇనర్జా మంత్రిత్వ శాఖ

ప్రజాభూమి ప్రతినిధి - చిత్తూరు బ్యూరో



సోలరైజేషన్ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న సోలార్ కార్‌పోర్ట్ ఏర్పాటు వివరాలను బుధవారం చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత ప్రభుత్వాన్ని కోరారు.. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్ర నూతన, పునరుత్పాదక ఇనర్జా మంత్రిత్వ శాఖ, సోలార్ కార్‌పోర్ట్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలియజేశారు. న్యూఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఏ.పి.సీయం చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం పాటు పడుతున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, విజయవాడ,అన్నవరం, అహోబిలం, అరసవిల్లి వంటి ప్రధాన దేవాలయాల్లో అమలు చేసి, విజయవంతమైన సౌర కార్‌పోర్ట్ మోడల్‌ను పునరావృతం చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందా.అలాగే దీనికి సంబంధించి,రాష్ట్ర ప్రభుత్వాలు లేదా దేవస్థానాలతో ఏవైనా చర్చలు లేదా సాధ్యాసాధ్యాల అంచనాల పై సమీక్షలు చేసారా.అదేవిధంగా దేవాలయ-ఆధారిత సౌర ప్రాజెక్టుల కోసం ఉన్న పునరుత్పాదక ఇనర్జా పథకాల క్రింద ఆర్థిక లేదా సాంకేతిక సహాయాన్ని అందించడానికి ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా.అలా అయితే, ఆంధ్రప్రదేశ్.గుజరాత్‌లోని అటువంటి దేవాలయ సౌర కార్‌పోర్ట్‌ల ద్వారా గ్రిడ్ ఆధారపడటాన్ని తగ్గించడం, క్లీన్ ఎనర్జీ అనుసరణను ప్రోత్సహించడం కోసం అంచనా వేయబడిన సామర్థ్యం ఎంత అన్న అంశాలకు సంబంధించిన వివరాలను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కోరారు.దీనికి తక్షణం స్పందించిన కేంద్ర నూతన ,పునరుత్పాదక ఇనర్జా , పవర్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద యెస్సో నాయక్.సౌర కార్‌పోర్ట్‌ల వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. దేవాలయాల్లో సౌర కార్‌పోర్ట్‌ల ఏర్పాటుకు సంబంధించిన ఏ నిర్దిష్ట పథకాన్ని అమలు చేయడం లేదని. అలాగే, అటువంటి దేవాలయ-ఆధారిత సౌర ప్రాజెక్టుల కోసం ఉన్న పునరుత్పాదక ఇనర్జా పథకాల క్రింద ఆర్థిక లేదా సాంకేతిక సహాయాన్ని అందించడానికి ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర నూతన , పునరుత్పాదక ఇనర్జా , పవర్ శాఖ సహాయ మంత్రి లేఖలో వివరించినట్లు పేర్కొన్నారు.ప్వదక ఇనర్జా పథకాల క్రింద ఆర్థిక లేదా సాంకేతిక సహాయాన్ని అందించడానికి ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర నూతన , పునరుత్పాదక ఇనర్జా , పవర్ శాఖ సహాయ మంత్రి లేఖలో వివరించినట్లు పేర్కొన్నారు.

## కిలివేటి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం విజయవంతం

**- కోటి సంతకాల పత్రులను ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంకు పంపిన మాజీ ఎమ్మెల్యే**

ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేటటౌన్



కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని మాజి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఆ సంతకాల సేకరణ ప్రతులను నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయానికి పంపే కార్యక్రమం సూళ్లూరుపేట నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయుడుపేట పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్దకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి, సూళ్లూరుపేట నియోజకవర్గంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో సేకరించిన సంతకాల పత్రా లను జండా ఊపి జిల్లా కార్యాలయానికి వైఎస్ఆర్సిపి సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పంపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి అనుకూలంగా ఉంటే కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నా ఏమాత్రం వెనుకాడకుండా ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలకతీతంగా సంతకాలు చేశారు అని ఇది కేవలం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకించడం మాత్రమే కాదు, అబద్దాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమాన్ని గాలికి వదిలేయడంపై బాధ, ఉక్రోషం అని కిలివేటి పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటుపరం చేయడాని వ్యతిరేకిస్తూ తలపెట్టిన కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన లభించింది అన్నారు. ఇదంతా కూటమి పాలన మొండి వైఖరిపై వ్యతిరేకతేనని, ప్రజలంతా ముక్తకంఠంతో కళాశాలల ప్రైవేటపరం కావడానికి వ్యతిరేకిస్తున్నా ముందుకు పోవడం చంద్రబాబుకే చెల్లుతుందన్నారు. పేదలు డాక్టర్లు కావడానికి దూరం చేసేందుకు ఈ దారుణమైన నిర్ణయాన్ని చంద్రబాబు తీసుకువచ్చారని, ఇప్పటికైనా ప్రజా వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా వచ్చి సంతకాలు చేసిన ప్రతి ఒక్కరికి, సూళ్లూరుపేట నియోజకవర్గ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం, రచ్చబండ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మాజీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే, వై.యస్.ఆర్.సీ.పీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం మరియు యువజన విభాగం నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిరుచానూరు పోలీస్ స్టేషన్‌కి కొత్త ఎస్సైగా ఎ.శిద్దారెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు




తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు ఎస్సైలు విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో, భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ కొత్తగా ఎస్సై ఎ.శిద్దారెడ్డిను నియమించారు. ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు చేసిన తాజా బదిలీలలో భాగంగా శిద్దారెడ్డి ని తిరుచానూరుకు నియమించారు. తిరుచానూరులో భక్తుల రద్దీ, ముఖ్యంగా అమ్మవారి ఆలయ పరిసరాలు, గ్రామీణ ప్రాంతాల సమస్యలు, అలాగే పెరుగుతున్న ట్రాఫిక్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆయన నియామకం జరిగినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎస్సై ఎ.శిద్దారెడ్డి మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరుచానూరులో న్యాయం, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల సమస్యలు, ముఖ్యంగా మహిళల భద్రత, ఆలయ ప్రాంతాల శాంతి భద్రతలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాం. ఎప్పుడైనా అవసరం వస్తే ప్రజలు నేరుగా పోలీసులను సంప్రదించాలని కోరుతున్నాం అని తెలిపారు. కొత్త ఎస్సై బాధ్యతలు చేపట్టడంతో తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో భద్రతా చర్యల అమలు మరింత పటిష్టం కానున్నట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు...

# స్వేచ్ఛ, సమానత్వంతో
# ప్రతి పౌరుడు జీవించే హక్కును కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉంది

- వివక్షలేని నవసమాజం, విద్య, ఆరోగ్యం, పనిచేసే హక్కు ప్రాముఖ్యతను అందరికీ తెలియ చెప్పాలి.
- ఉమ్మడి జిల్లా రెండవ అదనప జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని ...




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం, బుధవారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణము నుండి "వన్-కే వాక్" ర్యాలీని జెండా ఊపి, ఉమ్మడి జిల్లా రెండవ అదనప జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి యు.ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా పౌరులను చైతన్య పరచడం కోసం ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి మనిషి స్వతంత్రముగా జీవించి, తన మనుగడను కాపాడుకోవడానికి హక్కులు సహకరిస్తాయని తెలిపారు. సమాజంలో వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి పారిస్ వేదికగా 1948 డిసెంబరు 10వ తేదీన సభ్య దేశాలు సమ్మతితో ఈ హక్కులను ఒప్పందం జరిగిందని, అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం వాడ వాడలా విజయ వంతంగా జరుగుతున్నాయని అన్నారు. కావున ప్రతి మనిషి సమాజంలో గౌరవముగా జీవించే హక్కును కలిగి ఉండాలని అలాంటి హక్కులకు భంగం కలిగినప్పుడు మానవ హక్కుల కమిటీని కాని న్యాయ సేవాధికార సంస్థలు గాని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులికృష్ణ, అదనపు సీనియర్ సివిల్ జడ్జి పి.యస్.వి.బి.కృష్ణ సాయి తేజ, మరియు ఇతర న్యాయ మూర్తులు, లోక్ అదాలత్ మెంబరు అబ్బినేని విజయ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు కోనె సీతారాం, ఎ.జి.పి. గెల్లా శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ఉమెన్ వెల్ఫేరు డిపార్ట్మెంటు పిడి రమాదేవి, క్రాఫ్ ఎన్జీవో వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం
### జిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.జె అమృతం.




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి మీటింగ్ హాలు నందు సమాచార హక్కు చట్టం అమలుపై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పి .జె. అమృతం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి భారత పౌరుడికి ప్రభుత్వ కార్యాలయాల్లోని సమాచారం తెలుసుకునే చట్టబద్ధమైన హక్కును కల్పిస్తుందనియు, అభివృద్ధి పనుల వివరాలు, నిధుల వినియోగ సమాచారం, పథకాల అమలు స్థితి, అధికారుల నిర్ణయాల పారదర్శకత, ఈ సంస్థ సమాచారం (ఆర్టిఐ) ద్వారా పొందవచ్చునియు, అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ లో పనిచేయుచున్న ప్రతి ఒక్క ఉద్యోగి వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను సక్రమముగా నిర్వహించవలెననియు ఎటువంటి అవకతవకలకు ఆస్కారము లేకుండా ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. కావున ప్రతి ఒక్కపౌరుడు ఈ చట్టానికి బద్ధులై ఉండవలెననియు, ఎవరైనా ఈ సమాచార హక్కు చట్టానికి వ్యతిరేకముగా పనిచేసిన ఎడల వారు చట్టబద్ధంగా శిక్షార్హులవుతారనియు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శోభ , పరిపాలనాధికారి డాక్టర్ గంగాభవాని , ప్రోగ్రాం అధికారులు, డెమో శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్
# మరో నాలుగు ఆర్వోబీలు..



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
ఇప్పటికే మంజూరైన 13 ఆర్వోబీలకు తోడు మరో నాలుగు ఆర్వోబీ/ఆర్యూబీలు త్వరలో రాబోతున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ సమాధానం ఇచ్చినట్టు ఎంపీ తెలిపారు. అటపాక - వరాహపట్నం (ఎల్ సి- 83), వదర్లపాడు - వరాహపట్నం ( ఎల్ సి- 86), పల్లెవాడ- రామవరం (ఎల్ సి- 91) ఆర్వోబీలపై డీపీఆర్ తయారీ పను లు జరుగుతున్నాయన్న కేంద్ర మంత్రి కొక్కిరపాడు రైస్ మిల్లు ( ఎల్ సి -) వద్ద నిర్మించే ఆర్వోబీకు ఇప్పటికే అనుమతి మంజూరు చేసినట్టు తెలిపారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 11,686 కోట్లతో మొత్తం 316 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్డు అండర్ బ్రిడ్జిలు అనుమతులు మంజూరైనట్టు కేంద్రం తెలిపిందన్నారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో ఏ రైల్వే గేటు వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

కె కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# ఘనంగా "మానవ హక్కుల దినోత్సవం"




ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట
స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు సూచనలు మరియు కళాశాలవిద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు అధ్యక్షతన నేడు రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ "మానవ హక్కుల దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హైకోర్టు అడ్వకేట్ టి శ్రీనివాసరావు మానవ హక్కుల ప్రాముఖ్యత మరియు చట్టాల ను గూర్చి తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ అంబటి జయ ప్రసంగిస్తూ హక్కులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు సమాజంలో పౌరులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా హక్కులపై అవగాహన ర్యాలీతో పాటు పోస్టర్స్ ప్రెజెంటేషన్ ప్రతిజ్ఞ నిర్వహించేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యు.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు ధారావతు మల్లేష్, ఇతర అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, బి రాజు, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, అధ్యాపకేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రతి స్కీము ప్రజలు వద్దకు తీసుకొని వెళ్ళాలి
## ఎంపీపీ విజయలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట
ప్రతి స్కీముని ప్రజల వద్దకు తీసుకుని వెళ్లాలని మండల పరిషత్ అధ్యక్షురాలు మేడవరపు విజయలక్ష్మి అన్నారు. కామవరపుకోట మండల పరిషత్ సమావేశ మందిరం నందు మేడవరపు వెంకట సత్య ఛాయా విజయలక్ష్మి , అధ్యక్షురాలు మండల ప్రజా పరిషత్ కామవరపుకోట అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు సమస్యలను ఏకరువుబెట్టారు. ఇటీవల ఐసిడిఎస్ లో పలు సిబ్బంది పదోన్నతులు పొంది పార్టీ నాయకుల సమక్షంలో పత్రాలు పొందడం పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధులను మరిచారని సభ దృష్టికి తీసుకుని వచ్చారు. వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఏమి జరుగుతుందో ఏ విధమైన సమాచారం సర్పంచ్ దృష్టికి తీసుకు రావట్లేదని యాకోబు పెట్టారు. దీనిపై డిపిఓ జె ఆర్ జి బ్యుల మాట్లాడుతూ జరిగిన విషయాలు పైన చర్యలు తీసుకుంటామని, తమ సూపర్వైజర్ ద్వారా ఎప్పటికప్పుడుకి ప్రజా ప్రతినిధులకి సమాచారం అందిస్తామని అన్నారు. సమావేశమునకు కడిమి రమేష్, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, (జడ్పీటీసీ) కామవరపుకోట, మెదటి ఉపాధ్యక్షులు కనికెళ్ళ రత్నకుమారి, యం.పి.టి.సి సభ్యులు, సర్పంచ్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు, కామవరపుకోట, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్... విద్యార్థిని విద్యార్థులకు బేస్‌గా నిలుస్తుంది
## ఆర్డీవో కే మాధవి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు విద్యార్థిని విద్యార్థులకు జీవితానికి బేస్ గా నిలుస్తాయని ఆర్డీవో కొత్త మాధవి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని వడ్డీ గూడెం సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహం నందు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రేరణ తరగతులను ఆమె ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ ఆసక్తితో విద్యా భ్యాసం చేస్తూ ఉన్నత చదువులను చదివి మంచి పేరు ప్రఖ్యాతులు గడించాలన్నారు. ఎంచుకున్న గోల్స్ ను ఆత్మవి శ్వాసం సాధించేందుకు నమ్మకంతో ముందుకు సాగాలన్నారు. ఇంటర్మీ డియట్ చదువుతున్న అందరికీ ఈ సందర్భంగా ఆమె హృదయ పూర్వక ప్రేరణ సందేశం ఇచ్చారు.లక్ష్యం స్పష్టంగా నిర్దేశించుకుని ఇంటర్ పూర్తయ్యే సమయానికి నేను ఏ కోర్సులో, ఏ రంగంలో ఉండాలి? అని మీకు మీరే ప్రశ్న వేసుకుని, చిన్న పేపర్‌పై రాసుకుని ప్రతిరోజూ ఆ దిశగా అంచలంచెలుగా ముందుకు సాగాలన్నారు. పెద్ద కలను చిన్న చిన్న లక్ష్యాలుగా విభజించుకుని ఈ వారం పూర్తి చేయాల్సిన అధ్యాయాలు, ఈ నెల రాసే మోడల్ టెస్టులు లాంటి స్పష్టమైన ప్లాన్ చేసుకుంటే ఒత్తిడి తగ్గించుకొని అంచలం చెలుగా ఆశయాలు దిశగా పయనించాలన్నారు. క్రమశిక్షణే మీ యొక్క శక్తిగా భావించి రోజుకు కనీసం 6-7 గంటలు ఫోకస్‌తో చదవాలని నిర్ణయించుకుని, మొబైల్, సోషల్ మీడియా వాడకానికి స్పష్టమైన తక్కువ టైమ్ లిమిట్ పెట్టుకోవాలన్నారు .ప్రతి గంటకు 5 నిమిషాల చిన్న బ్రేక్, రోజుకు సరిపడ నిద్ర, మంచి ఆహారం ఇవి కూడా ఎగ్జామ్స్ ప్రిపరేషన్లో భాగమే అని గుర్తుంచుకోవాలన్నారు. టెస్ట్‌లో మార్కులు తక్కువ వచ్చాయంటే అది మీ విలువ తక్కువని కాదని ఎక్కడ తప్పుచేస్తున్నామో తెలుసుకునే అవకాశం మీకు లభిస్తుందన్నారు. చేయలేను అనే భావనను ఇంకొంచెం ప్రాక్టీస్ చేస్తే వస్తుంది అనే వాక్యంగా మార్చుకుంటే, మీ ఆత్మవి శ్వాసం సహజంగానే పెరుగుతుందన్నారు. మీ ఆరోగ్యం మీ బాధ్యత ఎక్కువసేపు చదవాల్సి వచ్చినా, రోజుకు కొంత సమయం నడక, చిన్న వ్యాయామం, కోసం కేటా యిస్తే మెదడు మరింత చురుగ్గా పనిచేస్తుందన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్ ప్రసంగిస్తూ కాఫీ, టీ, జంక్ ఫుడ్ మీద ఆధా రపడకుండా, నీళ్లు ఎక్కువగా తాగడం, తేలికపాటి ఆహారం తిన దం అలవాటు చేసుకోవాలన్నారు. ఏ సబ్జెక్ట్‌లోనైనా సందేహాలు టీచర్, ఫ్రెండ్, గైడెన్స్ ఇచ్చే వారిని అడుగుతూ మర్యా ద పూర్వకంగా తెలుసుకునే తత్వాన్ని అలవర్చుకోవా లన్నా%ఏరు మొహమాటం కూర్చో వడం కంటే ఒక్క చిన్న ప్రశ్నే చాలా సమస్యలను పరి ష్కరిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఎక్కడైనా రాణించే విధంగా విద్యన భ్యసించాలని ఆమె విద్యా ర్థులకు ఉద్బోధ చేశారు. జీవన శైలిలో మార్పులు చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవన సరళిని అను కరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి పి. జ్యోతిలక్ష్మి దేవి, ఉపాధ్యా యులు వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా 2024-25 వార్షిక సంచిక విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా
పట్టణ పేదల జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం మెప్మా 2024-25 వార్షిక సంచికను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలోని నిరుపేదల జీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా మహిళల ఆర్థిక సాధికారత కొరకు కృషి చేస్తున్నదన్నారు. ఒక కుటుంబం -ఒక వ్యాపారవేత్త అనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణ మహిళల కు ఆర్థిక సహకారం, శిక్షణ, నైపుణ్యాల అభివృద్ధి ద్వారా సుస్థిర జీవనోపాధులను ఏర్పాటు చేయడం లో టెక్నాలజీ ను జోడించి వినూత్న రీతిలో వివిధ అవకాశాలను కల్పిస్తుందన్నారు. మహిళలు, నిరుపేదలు ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సద్వినియోగంచేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ పి మాధవి, జీవనోపాధుల జిల్లా సమన్వయ కర్త మహాలక్ష్మి, సంస్థాగత నిపుణులు యం.రమేష్, ప్రభృతులు పాల్గొన్నారు.

## గిరిజనులపై దాడుల పట్ల పోలీసులకు నిర్లక్ష్య ధోరణి తగదు
### -సిపిఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ.



బుట్టాయగూడెం
ఏజెన్సీలో గిరిజనులపై దాడుల పట్ల పోలీసుల నిర్లక్ష్య వైఖరి పై సిపిఐ మండల కార్యదర్శి చోడెం దుర్గ అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులకు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గిరిజన సమైక్య, మహిళా సమైక్య, వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ గిరిజనేతర్లు వివిధ సందర్భాల్లో గిరిజనులపై దాడులు చేస్తూ, అవమానకర రీతిలో మాట్లాడిన సంఘటనలపై చేసిన ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోవడంలేదని, తిరిగి గిరిజనులపై కేసులు పెట్టి, అరెస్టు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. గిరిజనులకు ఏజెన్సీలో న్యాయం జరగడం శూన్యంగా ఉందని అన్నారు. తాజాగా గిరిజనులపై దుర్భాషలాడుతూ, దాడి చేసిన వ్యక్తి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురసం రవీంద్ర, చోడెం గణేష్, బుద్దుల ముత్యాలమ్మ,తెల్లం మునేశ్వరరావు, సిహెచ్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఏడు నియోజకవర్గాల్లో కోటి సంతకాలు సేకరించి అందజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 7 నియోజక వర్గాల నుంచి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సేకరించిన కోటి సంతకాల పేపర్లను బుధవారం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యం లో అమలాపురం లో భట్నవిల్లి అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసా నికి అన్ని నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు మరియు నాయకులు సమక్షంలో ఈ విధంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మాజీ మంత్రి పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్, అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ , రాజోలు నియోజకవర్గ కో-ఆర్డినే టర్ గొల్లపల్లి సూర్యా రావు ,ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ,రామచంద్రాపురం నియోజకవర్గ కో-ఆర్డినే టర్ పిల్లి సూర్య ప్రకాశ్ ,పి.గన్నవరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు , మాజీ పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ చెల్లుబోయిన శ్రీనివాసు కుడిపూడి భరత్ భూషణ్ , జిల్లా కార్యదర్శులు ఒంటెద్దు వెంకన్న నాయుడు, పొగాకు శ్రీను నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల ప్రతులు భీమవరం కు తరలింపు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు
ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా పాలకొల్లు నియోజకవర్గంలో సేకరించిన 60 వేల సంతకాల పత్రాలను భీమవరం వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయానికి పాలకొల్లు నుంచి బుధవారం వైఎస్ఆర్సిపి నాయకులు తరలించారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు సిహెచ్ ఆనంద ప్రకాష్, ఎద్ద తాతాజీ, గోవింద రాజులు నాయుడు, స్టాలిన్ బాబు, దత్తాత్రేయ, జోగి వెంకటేశ్వరరావు,కర్రి జయ చరిత, మద్దా చంద్రకళ, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ధర్మవరం పట్టణంలో వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్ల సమీక్ష

**అటల్–మోడీ సుపరిపాలన యాత్రకు మంత్రి సత్య కుమార్ పర్యవేక్షణ వాజ్‌పేయి విగ్రహ ప్రతిష్ఠ, సైకిళ్ల పంపిణీ ఏర్పాట్లను మంత్రి పరిశీలన**

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలో నేడు జరగనున్న భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అలాగే ధర్మవరంలో ప్రారంభం కానున్న అటల్–మోడీ సుపరిపాలన యాత్ర ఏర్పాట్లను బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తో కలసి ప్రత్యక్షంగా పర్యవేక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఈ సందర్భంగా సదస్సు ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు సంబంధించిన విభాగాలు, వేదిక నిర్వహణ, పార్కింగ్, నీటి–వైద్య సేవలు తదితర అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించిన మంత్రి, ఎటువంటి లోపాలు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు మరియు సమన్వయ బృందాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

అదే రోజు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీకి జరుగుతున్న ఏర్పాట్లు కూడా మంత్రి పరిశీలించారు. అనం తరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లా డుతూ.... ధర్మవరం పట్టణం రేపు చారిత్రాత్మక రోజును చూస్తోందని పేర్కొ న్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన, విలువల రాజకీయాన్ని నిలబెట్టిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ప్రజల మధ్య ప్రతిష్ఠించడం ధర్మవరం కోసం గర్వకారణమని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ యువతలో విద్యా ప్రోత్సాహం పెంచే దిశగా ఒక గొప్ప అడుగు అని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... ధర్మవరం పట్టణంలో జరగనున్న ఈ కార్యక్రమాలు ప్రజల సంక్షేమానికి అంకితమైన కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యం, శ్రద్ధ, సంఘీభావానికి అద్దం పడుతాయని అన్నారు. ధర్మవరంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని, సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రాంతంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.



## ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి,గుంతకల్లు ప్రతినిధి,:

గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను బుధవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థులతో భోజనం బాగుందా, రోజు ఏం మెనూ పెడుతున్నారు, భోజనం నాణ్యతగా ఉందా అంటూ ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. పదవ తరగతిలో మ్యాథమెటిక్స్ లో త్రికోణమితి అనే చాప్టర్ లో ఒక ప్రాబ్లం ఇచ్చి దీనిని సాల్వ్ చేయాలని విద్యార్థులకు సూచించగా, కొంతమంది విద్యార్థులు ప్రాబ్లం పరిష్కరించారు. విద్యార్థులంతా కూడా మ్యాథ్స్ ప్రాబ్లంలను సాల్వ్ చేసేలా మంచి బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వజ్రకరూరు మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 149 విలేజ్ హెల్త్ క్లినిక్లను మంజూరు చేయడం జరిగిందని, వాటిని రెండు మూడు నెలలలోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పదవ తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని. రాబోయే పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని.. రాష్ట్రస్థాయిలో ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రణాళిక ఏ విధంగా అమలు అవుతుందో చూసేందుకు గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను తనిఖీ చేశామన్నారు. ఒకటి, రెండు లొకేషన్ లలో సిబ్బంది ఇబ్బందులు ఉన్నాయని, త్వరలో వాటిని పరిష్కరిస్తామన్నారు. అకడమిక్ ఇన్స్ట్రక్టర్ విద్యావలంటీర్ కు సంబంధించి జిల్లాలో 80 దాకా ఖాళీలు ఉన్నాయని, వారిని నియమించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చియున్నారని, ఎక్కడైతే ఉపాధ్యాయుల సమస్య ఉన్న చోట కొంతవరకు పూర్తిగా నియమించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ ఏబీవీఎస్బి శ్రీనివాస్, డి డి ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రమాదేవి, ఎంఈఓ - 2 సుబ్బరాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,
గుంతకల్లు (గుత్తి):



గుత్తి పట్టణం లోని మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు మానవ హక్కుల చట్టంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేక్షావలి హాజరయ్యారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక మానవునికి స్వేచ్ఛగా బతికే హక్కు ఉంది.. ఒకరి హక్కులను మరొకరు భంగం కలిగించకూడదు. అలా భంగం కలిగిస్తే చట్టరీత్యా నేరం.. గుత్తి పట్టణంలో ఎవరి హక్కుల కు భంగం కలిగితే తమ దృష్టికి తీసుకొని వస్తే కచ్చితంగా వాళ్లకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల అధ్యక్షుడు విద్య ధర రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి మానవ హక్కుల చట్టాల గురించి తెలుసుకోవాలి మీరు మీ హక్కులను వినియోగించుకోవాలని వివరించారు . కార్యక్రమం అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలో 60 వేల సంతకాల సేకరణ పూర్తి



ప్రజాభూమి ప్రతినిధి, ఆలూరు:

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ యత్నాన్ని నిరసిస్తూ ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రజల నుండి 60వేల సంతకాలను సేకరించారు. ఈ పత్రాలను ఆలూరు ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి సుజుకి వాహనంలో జెండా ఊపి సాగనంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు 17 మెడికల్ కళాశాలలను తీసుకొస్తే.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని ప్రైవేట్ ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు .

జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి చేపట్టడం జరిగింది.. సామాన్య ప్రజలు అందరు కూడా ముందు కొచ్చి ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకూడదని అందరు కూడా కోటి సంతకాలు చేస్తున్నారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క లబ్ధిదారుని కూడా ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదు.ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి అనేది వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు నిర్మించారు. కూటమి నాయకులు మాత్రం తామే కట్టించామని అంటున్నారు. వాళ్లకు తెలిసి మాట్లాడుతున్నారో తెలియకుండా మాట్లాడుతున్నారో తమకు అర్థం కావడం లేదన్నారు ..కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సూపర్ 6 హామీలు ఇచ్చి ఇప్పుడు నెరవేర్చడం లేదన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవే ట్ పరం చేస్తే ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుందో అర్థం కావడం లేదు అన్నారు.చిప్పగిరి మండ లంలో నగరడోన రిజర్వాయర్ 50 శాతం పనులు పూర్తయ్యాయి., కూటమి ప్రభుత్వం మిగతా నిధుల ను విడుదల చేయాలి అన్నారు. కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది.మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ పోరాటం చేశాం.. ఆలూరు అభివృద్ధి చేయడానికి కూటమి నాయకులు ముందుకు రండి, తాను కూడా మద్దతు ఇస్తాను అన్నారు.

### ఉద్యాన పంటల ఉత్పత్తి, ఎగుమతుల కోసం

## తాడిపత్రి నుంచి ఢిల్లీ, ముంబైలకు నిత్యం రైలు నడిపేలా చర్యలు తీసుకోవాలి

– గుంతకల్లు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజాభూమి ప్రతినిధి,
గుంతకల్లు:



ఉద్యాన పంటల ఉత్పత్తి, ఎగుమతుల కోసం అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నుంచి ఢిల్లీ మార్కెట్ కు, ముంబై పోర్టులకు ఏడాది పొడవున నిత్యం రైలు నడిపేలా తగిన చర్యలు తీసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ గుంతకల్లు రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. ఈ మేరకు బుధవారం గుంతకల్లు కు విచ్చేసిన ఆయన గుంతకల్లు డిఆర్ఎం కార్యాలయంలో ఆయన చాంబర్లో భేటీ అయ్యారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం జిల్లాలోని తాడిపత్రి నుంచి ఢిల్లీ మార్కెట్ కు, ముంబై పోర్ట్ లకు ఏడాది పొడవునా నిత్యం రైలు నడిపేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో చీని, అరటి, మామిడి, దానిమ్మ, పుచ్చకాయ ఉద్యాన పంటలకు సంబంధించి 72,018 హెక్టార్లలో 19,22,282 మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి అవుతోందని, అందులో ఉత్తర రాష్ట్రాలకు మార్కెట్ చేయబడిన ఉత్పత్తి 10,70,828 మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఎగుమతి చేయబడిన ఉత్పత్తి 1,87,104 మెట్రిక్ టన్నులు ఉంటుందని, మొత్తం రూ.3,470 కోట్ల ఉత్పత్తి విలువ ఉంటుందన్నారు. జిల్లా ఉద్యానవన పంటలకు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఇక్కడ 1,10,324 హెక్టార్ల విస్తీర్ణంలో పండ్ల జాతులు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు మరియు పువ్వులు, ఇతర ఉద్యానవన పంటలు పెరుగుతాయని తెలిపారు. తాడిపత్రి నుంచి ఉద్యాన పంటల ఉత్పత్తి ఎగుమతి కోసం రైలు నడిపేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ఈ విషయం గురించి పూర్తిగా చర్చించి ప్రణాళికలు రూపొందించడానికి ఎగుమతిదారులు, కొనుగోలుదారులతో, యంత్రాంగంతో సమావేశం పెట్టుకుంటామని అన్నారు.

## ధర్మవరం పట్టణంలో పట్టపగలు దొంగతనం

- రూ.1.10లక్షలు విలువ చేసే ల్యాప్ టాప్, సెల్ ఫోన్ దొంగతనం

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని లింగశెట్టిపాళ్యం వీధిలో బుధవారం ఉదయం సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు రూ.1.10లక్షలు విలువ చేసే ల్యాప్టాప్, సెల్ఫోన్ను దొంగతనం చేశారు. బాధితురాలు సాఫ్ట్వేర్ ఉద్యోగి మౌలిక వన్ టౌన్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు మౌలిక తెలిపిన వివరాల మేరకు.. లింగశెట్టిపాళ్యం వీధిలో బుధవారం ఉదయం 8గంటల సమయంలో టేబుల్ పైన ల్యాప్టాప్, సెల్ఫోన్ పెట్టి వర్క్ చేసుకుంది. అనంతరం మిద్దెపై పని ఉండటంతో మిద్దెపైకి వెళ్లి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లో తల్లి, తమ్ముడు లోపల గదిలో ఉండటంతో బయట రూమ్ లో టేబుల్ పైన ఉన్న కంపెనీ ల్యాప్టాప్, సెల్ఫోన్ ను గుర్తు తెలియని దొంగ వచ్చి దొంగతనం చేశాడు. ఇంటికున్న గేటు శబ్దం రావడంతో ఎవరో వచ్చారని ఇంట్లో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి చూడగా గేటు ఓపెన్ చేసి ఉండటంతోపాటు టేబుల్పై ఉన్న ల్యాప్టాప్, సెల్ఫోన్ కనిపించలేదు. దీంతో దొంగతనం జరిగిందని తెలుసుకుని చుట్టుపక్కల ఎంత వెతికినా దొంగ అచూకి కనిపించలేదు. దీంతో బాధితురాలు మౌలిక తమ్ముడు భార్గవ్ వెంటనే వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు తీసుకుని దొంగ కోసం గాలిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతాం

–కోటి సంతకాల పుస్తకాలు జిల్లా కేంద్రానికి తరలింపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామని వైకాపా హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి పేర్కొన్నారు. మెడకల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైకాపా పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ పుస్తకాలను బుధవారం జిల్లా కేంద్రానికి తరలించారు. ప్రత్యేక వాహనాల్లో పుస్తకాలను తరలించగా దీపికా వేణు రెడ్డి జెండా ఊపి వాహనాలను సాగనంపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైకాపా అధిష్టానం పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేశికరణ పై హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హిందూపురం మున్సిపాలిటీతో పాటు లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్ మండలాల్లో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి స్పందన వచ్చిందన్నారు. పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయాలన్న దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణకు పూనుకుందన్నారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. నియోజకవర్గాల నుండి సేకరించిన కోటి సంతకాల పుస్తకాలను త్వరలోనే జగన్మోహన్ రెడ్డి గవర్నర్ ను కలిసి అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల సంతకాలను సేకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ హిందూ పురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, అసెంబ్లీ పరిశీలకులు ఫయాజ్ భాషా, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగం నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆహార పదార్థాలు నాసిరకంగా ఉన్నాయి



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు వడ్డించడం లేదు

హాస్టల్ పై ప్రిన్సిపల్ సూపర్ విజన్ లేదు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి ఫైర్

ప్రజాభూమి, లేపాక్షి :



ఎం జె పి గురుకుల పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజి మల దేవి బుధవారం తనిఖీ చేశారు. హాస్టల్ స్టోర్ గదిని పరిశీలించి ఆహార వస్తువులన్నీ నాసిరకంగా ఉన్నాయని, వీటిని వెంటనే సంబంధిత గుత్తేదారుకు తిరిగి పంపాలని ఆజ్ఞాపించారు. రంగు వేసిన కంది పప్పును వాడుతున్నారని ఇది ఆరోగ్యానికి హానికరం అని పేర్కొన్నారు. ఈరోజు మెనూ ప్రకారం సాంబారు తోపాటు కర్రీ వేయాల్సి ఉండగా ఎందుకు వండలేదని సంబంధిత అధికారులను నిలదీశారు. ఎక్స్పైరీ అయిన పాల ప్యాకెట్లను చెక్కిలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు పలువురు ఆరోపించారు. మజ్జిగ, చికెన్ కూడా విద్యార్థులకు తక్కువగా వడ్డిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై సంబంధిత అధికారులను ఆమె నిలదీశారు. ఇకపై ఇలాంటివి జరిగితే క్షమించేది లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ హెచ్ ఆర్సి రంజిత్ కుమార్, హరిలాల్ ఫిర్యాదు చేస్తుండగా ఉపాధ్యాయులు వారు తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని అడ్డుకొన్నారు. దీంతో గంజిమల దేవి కలగజేసుకొని అన్ని కచ్చితంగా ఉంటే ఇతరులు ఎందుకు ఫిర్యాదు చేస్తారని ఉపాధ్యాయులను హెచ్చరించారు. జిల్లా అధికారులు 10 రోజులకోసారి రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఇతర విషయాలపై దృష్టి సారించరని పేర్కొన్నారు. మరొక్కసారి ఇటువంటివి బయటకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీరు చేస్తున్న పనికి ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ సాయి గణేష్, ఏ ఎస్ ఓ సింధు, తూనికలు కొలతల అధికారి శివశంకర్, ఎంఈఓ లు నాగరాజు, కుళ్లాయప్ప, సి ఎస్ డి టి మోహన్ నాయక్, వీఆర్వోలు రాజేష్, సరితా లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు కృషి

-పుస్తక ఆవిష్కరణలో ఎస్పీ సతీష్ కుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజ్యాంగం దివ్యాంగులకు కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి శ్రీ సత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" సందర్భంగా ఎస్పీ కేక్ కట్ చేసి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు అనువాదం పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2016 దివ్యాంగుల హక్కుల చట్టంలోని సెక్షన్ 92 అమలయ్యే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ లకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. సెక్షన్ 92 లో ఏ వికలాంగుడినైనా కించపరిచే ఉద్దేశంతో, ఉద్దేశపూర్వకంగా అవమానించినా, భయపెట్టినా, అగౌరవపరిచే విధంగా మాట్లాడినా లేదా బల ప్రయోగం చేసినా వైకల్యం గల మహిళల మాన,మర్యాదలకు బంగపరిచినా అలాంటి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ కే.వి మహేష్, సిఐలు ఎస్ఐలు, ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శేషావలి, దివ్యాంగుల న్యాయ సలహాదారుడు ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి

-పాండురంగ నగర్ లో వార్డు పర్యటన

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వార్డుల్లో ప్రజలందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం వార్డు పర్యటనలో భాగంగా పాండురంగ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చాలా ఏళ్లుగా ఈ ప్రాంతంలో రహదారులు గుంతలు పడి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. త్వరలోనే పాండురంగ నగర్ లో నూతన రహదారులు, మురికి కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో మున్సిపల్ పరిధిలోని 38 వార్డుల్లోనూ మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, డి.ఈ.ఈ మదన్ కుమార్, ఏ.ఈ. లు శంకర్, ధీరజ్, టీడీపీ నాయకులు జయసింహా, పాండురంగ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి



## గొల్లప్రోలు గవర్నమెంట్ హాస్పటల్లో గర్భిణీలకు ఫ్రూట్స్ అండ్ జ్యూస్ కిడ్స్ పంచిన జనసేన నాయకులు

ప్రజా ప్రతినిధి - పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణంలో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు ఆధ్వర్యంలో గొల్లప్రోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలుకి చికిత్స కోసం ప్రత్యేక డాక్టర్లు రావడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక చికిత్స చేశారు అలాగే గర్భిణీ స్త్రీలకు గొల్లప్రోలు జనసేన నాయకులు మరియు జనసైనికులు చేతుల మీదగా ఫ్రూట్స్ మరియు జ్యూస్ కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు బలిరెడ్డి గంగ బాబు బస చిట్టిబాబు మామిడాలు సూరిబాబు పర్ల రాజా గున్నాబత్తుల రాంబాబు బలిరెడ్డి నాని, పేకేటీ సుబ్రమణ్యం మరియు హాస్పిటల్ యాజమాన్యం ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# పౌష్టిక ప్రమాణాలకు తగ్గట్టుగా భోజనం అందించాలి




- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం చేయాలి
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు బి. కాంతారావు

ప్రజాభూమిప్రతినిధి - కాకినాడ

ప్రజలకు విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తున్న తరుణంలో, ఆ నిధుల ప్రయోజనం ప్రజలకి విద్యార్థులకు నిజంగా చేరేలా చూడటం తమ ప్రధాన బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యులు బి. కాంతారావు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా నగరంలో పలు రేషన్ షాపులను, ఇంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పంపిణీ వ్యవస్థ, వంటశాల, స్టాక్ రిజిస్టర్‌లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు, అంగన్‌వాడి కేంద్రాలకు ప్రభుత్వం రూపకల్పన చేసిన మెనూ తోపాటు పౌష్టిక ప్రమాణాలకు తగ్గట్టుగా భోజనం అందించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో భారీ నిధులు విడుదల చేస్తుండగా, వాటిని సరైన విధంగా వినియోగించి విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికమైన ఆహారం అందించాల్సిన బాధ్యత సంబంధిత శాఖలదేనని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రత, మెనూ ఫాలో అవుతున్న తీరు పట్ల ఎలాంటి అలసత్వం సహించబోమని హెచ్చరిస్తూ పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలి. నాణ్యతా ప్రమాణాల్లో రాజీపడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు స్పష్టంగా తెలిపారు. పాఠశాలలో వంట శాల పరిశుభ్రత, భోజనం నాణ్యతపై ఆయన అధికారులు, సిబ్బందికి అనేక సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మిడ్డే మీల్స్‌లో నాణ్యత పెంపుతో పాటు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో కాకినాడ రూరల్ విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. ఈసాక్ ఫుడ్ డిపార్ట్ మెంట్ పి. వి గోపాల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు కె వి వి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఆదిత్య కళాశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ డే



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

ఏలూరు సత్రం పాడు లోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ రోజు నేషనల్ హ్యూమన్ రైట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థుల్లో మానవ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే హరిబాబు సెట్ వెల్ ఆర్గనైజేషన్ సీఈవో కె ప్రభాకర్ ప్రముఖ న్యాయవాది కూన కృష్ణా రావు, మానవత సంస్థ కమిటీ చైర్మన్ ఎం.అజయ్ బాబు గారు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. మానవ హక్కుల పరిరక్షణ, సమాజంలో ప్రతి వ్యక్తి హక్కుల గౌరవం, యువతలో చైతన్యం పెంపుదల వంటి అంశాలపై వారు విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులుకూడా చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ క్షమాపణ చెప్పాలి



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం. రావులపాలెం తెలుగుదే పార్టీ కార్యాలయంలో మండల తెలుగు దేశం పార్టీ యస్సీ సెల్ అద్యక్షులు యార్లగడ్డ మమ్ము అద్యక్షతన జరిగిన పాత్రికేయ మిత్రుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు ముఖ్యాతిదిగా పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 8వ తేదీన వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇశ్రాయేల్ తన రాజకీయ పబ్బం గడుపుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని చరిత్రహీనుడు అనడంపై వీర్రాజు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. ఎంఎల్సీ బొమ్మి ఇజ్రాయెల్ తన మాట వెనకకు తీసుకోకపోతే భవిష్యత్తులో కూటమి నేతల నుండి తీవ్రవ్యతిరేఖత ఎదుర్కోవలసి వస్తుందని వీర్రాజు హెచ్చరించారు. వర్గీకరణ విజయం అనంతరం 2026 జనవరి నెలలో అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మాదిగల మహాత్ముడు మంద కృష్ణమాదిగ జిల్లాకు విచ్చేయుచున్నారని వారే కూటమి పార్టీల నేతలైనటువంటి హెూంశాఖా మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, పార్టీ పోలిట్ భ్యూరో సభ్యులు వర్ల రామయ్య ని, శాసనసభ్యు లను, వివిద కార్పోరేషన్ చైర్మెన్లును కూటమి పార్టీల మాదిగలను పిలిచి బ్రహ్మాండమైన మాదిగల ఆత్మీయకలయిక కార్యక్రమం జరపనున్నారని వీర్రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యార్లగడ్డ కిషోర్ కుమార్, చిర్రా నాగరాజు, తదితర నేతలు పత్రికా విలేఖర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యస్ ఓ ఒలింపియాడ్ ఫలితాలలో రావులపాలెం శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - దేశవ్యాప్తంగా నిర్వహించిన 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఐ ఎన్ టి యస్ ఓ ( ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) పోటీ పరీక్షలలో స్థానిక రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి 457 మంది విద్యార్థులు రెండవ దశ పరీక్షకు అర్హత సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినం దన సభలో ఆయన మాట్లాడుతూ మాథ్స్ ఒలింపియాడ్ లో 161 మంది, సైన్స్ ఒలింపియాడ్ లో 66 మంది, ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో 105 మంది, అర్థమేటిక్ ఒలింపియాడ్‌లో 43 మంది, జి.కే ఒలింపి యాడ్‌లో 82 మంది, మొత్తం 457 మంది రికార్డ్ స్థాయిలో రెండవ దశ పరీక్షకు ఎంపిక అయ్యారని తెలిపారు. శ్రీ చైతన్య స్కూల్ యొక్క ప్రత్యేక అకాడమిక్ ప్రోగ్రామ్ పూర్తి స్థాయిలో ఐ ఐ టి శిక్షణ వల్లే తమ విద్యార్థులు ఇంతటి ప్రతిభను సాధించగలిగారని రీజనల్ ఇంఛార్జి నరేష్ చెప్పారు. రెండవ దశ పరీక్ష కు అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 28 న జరిగే పరీక్షకు హాజరు అవుతారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను, స్కూల్ ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ జి. నాగేంద్ర, సి ఇంచార్జ్ వై. ఎస్. ఎన్. మూర్తి, ప్రైమరీ ఇన్ ఛార్జి జి. కుమారి, ఐ. ఎన్. టి.యస్ ఓ. ఇన్ ఛార్జ్ వై.వి. రమణ పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా - కోటి సంతకాల సేకరణకు ప్రజల మద్దతు




- చంద్రబాబు అంటే మోసం సత్యానందరావు అంటే దోపిడీ
- ఎవరో చేసిన పనికి క్రెడిట్ దొబ్బేసే నైజం చంద్రబాబు, కూటమి నాయకులది
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంటే పేదలకు ప్రభుత్వ వైద్యం దూరం చెయ్యడమే
- 20 సంవత్సరాలుగా ప్రమోషన్లకు నోచుకొని ఎంపిడిఓలను డిఎల్డివోలుగా పదోన్నతి కల్పించిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ది, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేనే ఏర్పాటు చేశానని క్రెడిట్ చోరీకి ప్రయత్నం చేయడం హాస్యాస్పదం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలె - రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు విశేష స్పందన వ్యక్తం చేశారని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. కొత్తపేట నియోజకవర్గం రావులపాలెలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం బలహీనపరచి, కార్పొరేట్లకు లాభం చేకూర్చాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తోందని జగ్గిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈనెల 17వ తేదీన ప్రజల నుండి సేకరించిన సంతకాల ప్రతులను పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గవర్నర్‌కు అందజేస్తారని చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 18 నెలలు పూర్తైనా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సెట్టింగులు, ప్రచార హంగులు, కక్ష రాజకీయాలతో కాలం గడుపుతోందని జగ్గిరెడ్డి విమర్శించారు. తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదేనని, అమలు కాని హామీలను అమలయ్యాయని చెప్పే నాయకుడు చంద్రబాబు మాత్రమేనని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఒక సందర్భంలో కొత్తపేట నియోజకవర్గంలో జనసేన ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తపేటలో కూటమి ఉన్నంతకాలం వైసీపీకి అవకాశం లేదన్న వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని, సోషల్ మీడియాలో అన్నీ బయటపడుతున్నందున దోపిడీలు దాచిపెట్టలేమని హెచ్చరించారు. అధికారంలోకి ఎవరు రావాలనే నిర్ణయం ప్రజలదేనని అన్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలపై కూడా జగ్గిరెడ్డి ఘాటుగా స్పందించారు. దేవస్థానంలో నియమించుకున్న కలెక్షన్ ఏజెంట్ వ్యవహారాలపై ప్రజల్లో అసంతృప్తి స్పష్టమైందన్నారు. గతంలో హుండీ లెక్కింపులో టీడీపీ నాయకుడు డబ్బు చోరీ చేసిన ఘటనలో సరైన చర్యలు తీసుకోలేనందున ఆ పార్టీ పాలనలోనే ఇలాంటి దోపిడీలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వెంకాయమ్మపేట ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలి



ప్రజాభూమిప్రతినిధి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామపంచాయతీ నుంచి వెంకయమ్మపేట గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలని పంచాయతీ కమిషనర్‌ను గ్రామస్థులు వినతిపత్రం ఇచ్చారు. గతంలో కూడా ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించామని ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలియజేసారు. వెంకాయమ్మపేట గ్రామస్థులు పార్టీలకతీతంగా అమరావతిలో పంచాయతీరాజ్ కమిషనర్ ను, సీఎంవో ఆఫీసుకు అమరావతి వెళ్లి సోమవారం జనవాణి కార్యక్రమంలో వినతి పత్రాలు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా ఏదైనా సమస్య వస్తే కిలోమీటర్ల దూరం వెళ్లి పంచాయతి అధికారి దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందని, ఆరోగ్య కేంద్రం లేక మరి ఇబ్బందిగా మారిందన్నారు. సమస్యను అధికారి దృష్టికి తీసుకొని వెళదామంటే ఆయన ఆఫీసులో ఉన్నారో లేదో కూడా తెలియని పరిస్థితిలో గ్రామస్థులు ఉన్నారని బాధితులు తెలిపారు. గట్టి వెంకన్న బాబు, ఐతి రెడ్డి వెంకటస్వామి, వీధి సాయి మల్లేశ్వరరావు, బొమ్మిరెడ్డి శివ, యాతం ఖాళీ, పులిదిండి రాజు, వైవాకుల సత్యనారాయణ, వీర్లపల్లి సాల్మన్, ఆకుల అర్జున్‌రావు, జగతా సురేష్, ఐతిరెడ్డి రంగబాబు, ఐతిరెడ్డి వెంకటేష్, ఆకుల రాంబాబు, ఇతర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సిరిపురం, చిన్నంపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత

### విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వీరభద్రరావు

ప్రజాభూమిప్రతినిధి - ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలోని సిరిపురం చిన్నంపేట గ్రామాలకు గురువారం విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు 11తేది గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సిరిపురం, చిన్నింపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుందన్నారు. ఆయా గ్రామానికి సంబంధించిన ఆర్ డి ఎస్ ఎస్ వర్క్ నిమిత్తం నిలిపివేయబడును. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.


## జాతీయ రహదారి నెంబర్ 16 రోడ్డు నుంచి ఒమ్మంగి వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యేకు సత్య ప్రభ కృతజ్ఞతలు



ప్రజా భూమి ప్రతినిధి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం రాచపల్లి అడ్డురోడ్డు నుండి (జాతీయ రహదారి-16) రాచపల్లి మీదుగా ఒమ్మంగి వరకు సుమారు 3.5 కిలోమీటర్ల పొడవున, 2 కోట్ల 50 లక్షలరూపాయలు అంచనా వ్యయంతో పంచాయతీ రాజ్ శాఖ నిధులతో బిటి రోడ్డు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్లు తెలియజేయడానికి సంతోషిస్తున్నామని ప్రత్తిపాడు మండల టిడిపి అధ్యక్షుడు అమరాధి వెంకట్రావు బుధవారం అన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి తీసుకురావడంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కృషి ప్రశంసనీమని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా ప్రత్తిపాడు మండల ప్రజల రాకపోకలు శులభతరం కానున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేసారు. దప్రస్తుత పరిస్థితుల్లో ఈ మార్గంలో రహదారి సౌకర్యం సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడంలో, విద్యార్థులు పాఠశాలలు మరియు కళాశాలలకు వెళ్లడంలో, అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరడంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణం పూర్తయితే మండలంలో వివిధ గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడి, ప్రజల దైనందిన జీవన విధానానికి ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నాయకత్వం మండల ప్రజలకు మంచి భరోసాను కల్పించడమే కాకుండా , ఆదర్శం గా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండల ప్రజల తరపున శాసన సభ్యురాలు వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు ఆయన తెలియ చేసారు .

## గోపాలపురంలో క్రైస్తవులు భయాందోళన





### ఆక్రమణల పేరుతో చర్చి పోర్టుకో కూల్చివేత - సంఘస్తులు శాంతియుత నిరసన

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

రావులపాలెం - మండల పరిధి గోపాలపురంలో క్రైస్తవులు భయాందోళన చెంది శాంతి యుత నిరసనలు చేపట్టారు. బుధవారం గోపాలపురం లాకులు వద్ద క్రీష్టియన్ గాస్పెల్ సెంటర్ చర్చ్ బోధకురాలు సాకా నిర్మల కుమారి, సుదర్శన రావు దంపతులు, కొత్తపేట జెఎసి అధ్యక్షుడు ఎన్ డేవిడ్ రాజు, పారా సంస్థ కోఆర్డినేటర్ సాకా రాజారావు ఆధ్వర్యంలో సంఘస్తులు శాంతియుత నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల గోపాలపురం నుండి పొడగట్లపల్లి వెళ్లే రోడ్డు నిర్మాణం పనుల్లో చర్చ్ పోర్టుకో, మెట్లు అడ్డు వచ్చాయంటూ తొలగించారు. అయితే చర్చ్ లో ఆరాధన చేసుకోవటానికి మెట్లు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎందుర్కొంటున్నామని, స్థానిక పంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నామని, పంచాయతీ కార్యదర్శి అనుమతి ఇవ్వడం మూలంగా మెట్లు పని ప్రారంభించామని, మెట్లు పనులు ప్రారంభించి పనులు నిర్వహిస్తుండగా అదే సెక్రటరీ, పంచాయతీ బిల్లు కలెక్టర్ నని చెప్పు కుంటూ ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న రాజు అనే అతను చర్చ్ వద్దకు వచ్చి నిర్మాణం పనులు ఆపుచేయాలని నోటీసు అంతికించారని., 24 గంటల్లో మీరు నిర్మాణం చేసిన కట్టడాలు కూల్చివేయండి లేని పక్షంలో మీపై కేసులు నమోదు చేసి పోలీసులు సమక్షంలో జెసిపితో కూల్చి వేస్తామని బెదిరించి, మాకు అధికార పార్టీ అండదండలు ఉన్నాయని, మీరు ఏమి పీకుంటారో పీక్కోండని హెచ్చరించి వెళ్లారన్నారు. ఇదే విషయం జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని పాస్టర్ దంపతులు, సంఘస్తులు తెలిపారు. కొందరు మతోన్మాదులు గ్రామంలో భయాందోళనలు సృష్టించి క్రైస్తవులు, చర్చ్ లు ఉండకుండా చేయాలనే ఆలోచనతో అధికారపార్టీ వారితో ఈ దురాగతాలకు పాల్పడుతున్నారని వారు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. రోడ్డుకు సంబంధించి పూర్తి స్థాయిలో ఆక్రమణల తొలగించకుండా ఒక్క చర్చ్ మీదకు రావడం కుట్రపూరితంగా పథకాన్ని రూపొందిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటివరకు జరిగిన, జరుగుతున్న పరిస్థితిని, నియోజకవర్గ, జిల్లా పాస్టర్ల ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రోడ్డు నిర్మాణం కూడా ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా వేసారని చర్చ్ మీదకు వచ్చినట్లు మిగిలిన చోట్లకు ఎందుకు వెళ్లడంలేదని వారు ప్రశ్నిస్తున్నారు. తక్షణం దీనిని ఉపసంహరించుకోక పోతే గ్రామంలో క్రైస్తవులు వేలాదిగా తరలి వచ్చి నిరసన కార్యక్రమం చేయాల్సి వస్తుందని నియోజవర్గ క్రైస్తవ ప్రతినిధులు డేవిడ్ రాజు, రాజారావు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జెఎసి ట్రెజరర్ ప్రకాష్, జెఎసి సభ్యులు, సంఘస్తులు క్రైస్తవులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిల భారత మహాసభలకు జనవరి 4 చలో విశాఖ

### జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిలభారత 18 వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనవరి 4 తేదిన చలో విశాఖ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు బుధవారం పిలుపు నిచ్చారు. శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ అధ్యక్షతన జిజిహెచ్ ప్రాంగణంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్కా వెంకటరమణ మాట్లాడుతూ 1970 లో సిఐటియు ఏర్పడిందని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరంలో హైదరాబాదులో మహాసభ జరిగిందన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభల నేపథ్యంలో డిసెంబర్ 15వ తేదీన ప్రతి కార్మికుడు తమ ఇంటిపై అరుణ పతాక ఆవిష్కరణ చేయాలన్నారు. కార్మికుల నివాస ప్రాంతా లలో సిఐటియు మహాసభల గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు జె. శేషు ఆర్. రమేష్ ఎం. ఏసు ఎస్. వాసు, జి. కళ్యాణ్ బి. కృష్ణవేణి బి. మంగతాయారు డి. శారద బి .శ్రీకాంత్ డి. దుర్గాప్రసాద్, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

గురువారం 11, డిసెంబర్ 2025

# గిరిజన విద్యా రంగం అభివృద్ధికి సేవాసంస్థల కృషి అభినందనీయం

## పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు.




ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

గిరిజన విద్యారంగం అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి రోటరీ క్లబ్, రెడ్డి ల్యాబ్స్, తదితర సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని బూసరాజుపల్లి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో బుధవారం సుమారు రూ. 1.5 కోట్ల వ్యయంతో రోటరీ క్లబ్, రెడ్డి ల్యాబ్స్ ఏర్పాటుచేసిన స్టెమ్ లాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను పోలవరం శాసన సభ్యుడు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నత స్థానానికి చేర్చే సాంకేతిక విద్యా వాతావరణం, నూతన ఆవిష్కరణలకు దారి తీసే స్టెమ్ ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు అత్యంత ప్రాధాన్యత కలిగినవని పేర్కొన్నారు. గ్రామీణ, ఆదివాసి ప్రాంతాల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక సాధనాల ద్వారా పోటీ ప్రపంచంలో ముందుకు సాగే అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఏపీ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ రోటరీ క్లబ్, రెడ్డి ల్యాబ్, తదితర సేవా సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన పాఠశాలలన్నింటిలోనూ విద్యార్థులకు అవసరమైన స్టెమ్ ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్స్ ఏర్పాటుచేసి , గిరిజన విద్యారంగ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి చంద్రమోహన్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యాభివృద్ధికి తమ పూర్వీకులు కరాటం చంద్రయ్య, కరాటం కృష్ణమూర్తి చేసిన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు . ఆస్ఫూర్తితో గిరిజన విద్యారంగం కృషికి అందరూ సహకరించాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ఉన్నత లక్ష్యసాధనలో సేవా సంస్థలు ఏర్పాటుచేసిన స్టెమ్ ల్యాబ్, డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, జనసేన జిల్లా నాయకుడు చోడిపిండి సుబ్రహ్మణ్యం, ఐటిడిఏ పి.ఓ. రాముల నాయక్, రోటరీ ప్రతినిధులు, రెడ్డి ల్యాబ్ ప్రతినిధులు, స్కూల్ టీచర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కామవరపు కోట సహకార సంఘంపై అధికారులు దృష్టి పెట్టాలని ఫిర్యాదు



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట విశాల సహకార సంఘంలో 2013 సంవత్సరం నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్న, పాలకవర్గం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. 2013 వ సంవత్సరంలో త్రీ మెయిన్ కమిటీలో లక్షలాది రూపాయలు దుర్వినియోగమైన వ్యక్తికి పాలక వర్గం చేర్మెన్ అవ్వడం పైన ఫిర్యాదు చేసారు. కనీస అర్హత లేకుండా సొసైటీ కార్యదర్శి కట్టబెట్టడం, సొసైటీలో నిధులు దుర్వినియోగంలో కూడా నోటీసులు అందుకున్న వ్యక్తికి కార్యదర్శి పదవి అంటగట్టడం ఫిర్యాదులు చేశారు. నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాటి నుండి లక్షలాది రూపాయలు నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు చేసారు. పనికిరాని పెట్రోల్ బంకులో పెట్రోలు పోసి రైతులకు నష్టం చేకూర్చారని ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అయిన కమిటీలో పాలకవర్గంలో పనిచేసిన వ్యక్తులే నేడు సొసైటీని వారికి అంట కట్టడం పైన సర్వత్ర ఇస్మయం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటి పైన చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అప్పటివరకు వేసి చూడవలసింది.

## బాల్యవివాహం చట్టరీత్యా నేరం- ప్రోత్సాహించిన వారూ దోషులే




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం అడవి నెక్కలం జడ్పీ హై స్కూల్లో క్రాఫ్ ఆధ్వర్యంలో, ప్రధానోపాధ్యాయులు పీవీ రమణ సమన్వయంతో బాల్యవివాహ వ్యతిరేక అవగాహన కార్యక్రమం, వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు ఐసిడీఎస్ సిడిపిఓ పి. విజయకుమారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండక ఆడపిల్లలకు, 21 ఏళ్లు నిండక మగ పిల్లలకు వివాహం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహం ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై దుష్ప్రభావం చూపుతుందని తెలిపారు. గ్రామాల్లో ఇలాంటి వివాహ ప్రయత్నాలు గమనిస్తే వెంటనే 1098, 100, 112 లేదా గ్రామ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పీవీ రమణ విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టి ఉన్నత విద్య లక్ష్యంగా సాగాలని, ముఖ్యంగా బాలికలు తమ భవిష్యత్తు కోసం ధైర్యంగా నిలిచిపాల్గొన్నారు బాల్యవివాహాన్ని నిరాకరించాలని సూచించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సెక్టార్ సూపర్వైజర్ జి రాజ్యలక్ష్మి గ్రామం మహిళా సంరక్షణ కార్యదర్శి వై రాజేశ్వరి క్రాఫ్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవిబాబు వారి సిబ్బంది ఏఎన్ఎం జి సుహాసిని, పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్స్ ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లిపాక గ్రామంలో ఘనంగా సెమిక్రిస్మస్ వేడుకలు

-ప్రసంగించిన దైవజనులు జార్జ్ ముల్లర్



ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక

నెల్లిపాక గ్రామంలో తండ్రి ప్రత్యక్షత మినిస్ట్రీస్ పాస్టర్ కె. వై రత్నరాజు ఆధ్వర్యంలో మరియు విశ్వాసుల సహకారంతో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆహ్లాదకరంగా జరిగాయి, ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నుండి విచ్చేసిన దైవజనులు జార్జ్ ముల్లర్ ప్రసంగించారు. చిన్నపిల్లలు ప్రదర్శించిన "యేసు పుట్టుక" అనే క్రైస్తవ నాటిక ఆకట్టుకుంది . ఈ కార్యక్రమంలో రాణి, రిబ్క, సుహాసిని , భద్రమ్మ , కళావతి, మేఘన, శిరీష, గూడపాటి వరప్రసాద్ గూడపాటి రవికుమార్ , గాడిద భాస్కరరావు , పేరాల లవకుమార్, పేరాల నాగేశ్వరావు, గ్రామస్తులు విశ్వాసులు పాల్గొని క్రీస్తును ఆరాధించారు.

## మంగళగిరిలో నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన వే అవేర్స్ శాల ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే వర్మ

ప్రజాభూమి ప్రతినిధి-పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం మాజీ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ బుధవారం మంగళగిరిలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన వేఅవేర్స్ శాల సందర్శించడం జరిగింది. ఇందులో 20 మగ్గాలు నిర్మాణం చేశారు చేనేత కార్మికులు ఈ మగ్గాల మీద చీరలు రెగ్యులర్గా నేయడం జరుగుతుంది చేనేత కార్మికులు నేసిన చీరలను టాటా కంపెనీ అనగా తనేరా కంపెనీకు పంపించడం జరుగుతుంది. అనగా మార్కెటింగ్ వారు కొను క్కోవడం జరుగుతుంది దీనివలన వే అవేర్స్ సాలలో నేసిన చీరలకు మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా లాభదాయకమైన ధరకు తనేరా కంపెనీ కొనడం జరుగుతుంది. ఇది మన యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గెలిపించిన మంగళగిరిలో చేనేత కార్మికులకు మార్కెటింగ్ మద్దతు కల్పించి ఆర్థికంగా నిలబెట్టి రుణం తీర్చుకుంటున్నారు ఇది ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి.

## స్వయం ఉపాధిలో మహిళల ముందంజు వెయ్యాలి

### ఎగ్ కోర్టు సముదాయాన్ని ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో ' డీఆర్డీఏ ' ఆధ్వర్యంలో ఉన్నతి పథకం ద్వారా ఏర్పాటు చేసిన ఎగ్ కోర్టు వ్యాపార సముదాయాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , మహిళల ఆర్థిక స్థిరత్వం, స్వయం ఉపాధి అభివృద్ధి, కుటుంబోత్థానానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు సాగేందుకు ఉన్నతి పథకం కీలక పాత్ర పోషిస్తోందని, కామయ్యపాలెం గ్రామానికి చెందిన ఆముదాలపల్లి నాగ తులసి, కుమార్ కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఈ కోర్టు ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. గ్రామీణ స్థాయిలో స్వయం సహాయక సమూహాలు, మహిళా శక్తీకరణ, ఉపాధి అవకాశాల విస్తరణ కోసం ఇలాంటి పథకాలు మరింత బలంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, గ్రామ ప్రెసిడెంట్ బండారు అనిల్, బండారు ధనయ్య, కూటమి నాయకులు గుడపాటి అరుణ్ కుమార్, మడకం మల్లేష్, గూడెల్లి లక్ష్మణ్, పానుగంటి శ్రీను, బండారు మధు, పేరం శ్రీను, పేరుబోయిన నాగరాజు, సిరిబత్తుల స్వామి, ఏలూరి ఏసేపు, డీఆర్డీఏ ఏపీఎం బళ్ళారి శ్రీనివాస్ మరియు సిబ్బంది మిగిలిన శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాలను పరిశీలించిన మంత్రి సారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి కొలుసు పార్థసారధి పరిశీలించారు. వైద్య సిబ్బంది సూచించిన సమస్యలపై స్పందిస్తూ టాయిలెట్‌లు, పేషెంట్ల వెయిటింగ్ హాల్‌ను త్వరలో నిర్మిస్తామని చెప్పారు. ప్రహరీ గోడ దెబ్బతినడంతో పాముల బెడద పెరుగుతున్నందున దానిని పునర్నిర్మిస్తామని తెలిపారు. పాత భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మాణంపై కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెబుతూ వైద్యులకు పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించడానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ పటిష్టమైన చర్యలు గైకొనాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కమిటీ చైర్మన్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించి ఉచిత ఇసుక పాలసీ టెండర్ల ప్రక్రియ అంశాలు కొత్త ఇసుక రీచ్‌లు అప్రూవల్, కొత్త ఇసుక రీచులకు టెండర్ నోటిఫి కేషన్ జారీ ఇత్యాది అంశాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సెమీ మేకనైజడ్ నాలుగు రీచ్ లకు టెండర్లు ప్రక్రియ ఈ నెల 12 నుండి నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. వీటిలో మెర్ల పాలెం, కపిలేశ్వ రపురం ఆలమూరు, జొన్నా డ రీచులు ఉన్నాయన్నారు. టెండర్ దార్ల నియమ నిబంధనలు అర్హతలు, సాంకేతిక క్యాబబులిటీ, వార్షిక ఆదాయ విధానాలు లైసెన్సులు వాటిపై సమీక్షించి తగు సూచ నలు చేశారు. స్టాక్ యార్డ లీజు అంశాలపై తాసిల్దార్లతో సర్టి ఫికేషన్ చేయించాలని సూచిం చారు అదేవిధంగా లీజు దారుల నో అబ్జెక్షన్ ధ్రువపత్రాలు తీసుకోవాలన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ కో ఆర్డినేట్స్ ఉండాలన్నారు. ఏటిగట్లపై ఇసుక లోడుతో రాకపోకలు రవాణాను నిర్వహించకుండా జల వనరుల శాఖ నిఘా ఉంచాలని, ప్రయాణం తగ్గుతుందనే ఉద్దేశంతో ఏటిగ ట్లపై ఇసుక లోడుతో రాకపోకలు సాగిస్తారని తద్వారా ఏటి గట్లు బలహీనపడే అవకాశం ఉంటుం దన్నారు. ప్రతిపాదిత నిర్దేశిత మార్గాలలోనే ఇసుక రవాణా జిపిఎస్ కోఆర్డినేట్స్ తో నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు బ్రిడ్జిలు వంతెనలు కండిషన్స్ ప్రకారం మాత్రమే వాహనాలు రాకపో కలు నిర్వహించాలన్నారు. ఈ నెల 12వ తేదీన ఈ నాలు గు రీచులకు టెండర్లు స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఛాంబర్ నందు ప్రక్రియ ప్రారంభించడం జరుగు తుందని ఈనెల 17వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు టెండర్లు దాఖలు చేయవచ్చునని 18 వ తేదీ టెండర్లు పరిశీలన అనం తరం అర్హత సాధించిన టెండర్ దారుల పేర్లతో తుది జాబితా ప్రకటన ఉంటుందన్నారు.

ఈ కార్య క్రమంలో జిల్లా గనులు భూగర్భ శాఖ ఎల్ వంశీధర్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ కార్య నిర్వాహక ఇంజనీర్ జి. శ్రీనివాస్, జిల్లా రవాణా అధికారి డి. శ్రీనివాసరావు, జి. ఎస్. డబ్ల్యూ. ఎస్. కో ఆర్డినేటర్ సువిజయ్ జిల్లా గ్రామీణ త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఏ.వీ.ఎస్. రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ హైస్కూల్ లో ఉల్లాసంగా.. ఉత్సాహంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం




రామచంద్రపురం పట్టణంలో ఎస్.ఎం.టి.జి.ఎం.డి.మోడరన్ హైస్కూల్ లో బుధవారం కోలాహలంగా స్పోర్ట్స్ వీక్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా క్రీడాజ్యోతిని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు వెలిగించారు. అనంతరం డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లుతో కలిసి స్పోర్ట్స్ వీక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పిఈటి శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం జి. వి.రావు మాట్లాడుతూ ప్రతి అకాడమిక్ ఇయర్ లో క్రమంతప్పకుండా స్పోర్ట్స్ వీక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా, వారి అభిరుచికి అనుగుణంగా వివిధ ఆటల్లో ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యుత్తమ మార్కుల సాధనతో పాటు వివిధ క్రీడల్లో విద్యార్థులు నైపుణ్యం చాటుకునేందుకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రీడల పట్ల మక్కువ పెంచేలా స్పోర్ట్స్ వీక్ లో విభిన్న గేమ్స్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వై. రాజు, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాశాఖ అధికారి. పడాల నాగేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిగా పడాల నాగేశ్వరరావు బుధవారం పదవి బాధ్య తలు స్వీకరించి అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థకు దార్శనిక నాయకత్వం వహించి దిక్సూచిగా నిలుస్తూ విద్య వ్యాప్తి ద్వారా జిల్లా యొక్క పేరు ప్రఖ్యాతులు రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసేలా అందరి సమన్వయంతో కృషి చేయాలని కోరారు. అదేవిధంగా జిల్లాలో విద్యా వ్యాప్తి ద్వారా ఎంతోమందినీ ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాలని ఆ దిశగా ముందడుగు వేయాలని సూచించారు.

## శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయ హుండీ ఆదాయం రూ 24,73,370/-లు

ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక ప్రసిద్ధిగాంచిన రెండో కాశీగా పేరుగాంచిన శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం పాదగయ క్షేత్రంలో హుండీ లెక్కింపు కార్యక్రమం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్న అధికారులు సమక్షంలో దేవస్థానం సిబ్బంది సేవా సంఘం భక్తులు పుర ప్రముఖులు పోలీస్ సిబ్బంది డి.ఇ.ఓ కనపర్తి నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్ వడ్డి ఫణీంద్ర కుమార్, పర్యవేక్షణలో ఆలయ సహాయ కమీషనరు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఏసీ ఈవో మాట్లాడుతూ 68 రోజులకుగాను ఆలయ హుండీల ద్వారా రూ. 23,32,155/- రూపా యిలు మరియు అన్నదానం హుండీ ద్వారా రూ. 1,41,215/- వెరసి రూ. 24,73,370/-లు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్త బృందం, బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాము చదివిన పాఠశాలకే తిరిగి వెలిగించిన వెలుగు... పూర్వ విద్యార్థుల హృదయస్పర్శి సేవ!



ప్రజాభూమి తొండూరు:

పూర్వ విద్యార్థుల ఉదారతకు నిలువెత్తు నిదర్శనంతొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల...ఒకప్పుడు వీధి చివరలో ఉన్న సాధారణ ప్రభుత్వ పాఠశాలగానే కనిపించినా, ఆ గదుల్లో ప్రతిధ్వనించిన పిల్లల నవ్వులు, ఉపాధ్యాయుల బోధనలు, విలువలు—ఇవే నేడు వందలాది జీవితాలకు పునాది అయ్యాయి.కాలం మారింది...అక్కడ చదివిన చిన్నారులు పెద్దయ్యారు...ఎవరెవరు ఉద్యోగాల్లో, ఎవరు వ్యాపారాల్లో, ఎవరు కుటుంబాల్లో బిజీగా—జీవితాలు మారినా, తమ పాఠశాలపై ఉన్న ప్రేమ మాత్రం ఎన్నడూ మారలేదు.సమ్మేళనం నుంచి సేవకు మారిన వినూత్న ఆలోచనఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది.ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సమ్మేళనం ముగిసిన తర్వాత వారి హృదయాల్లో ఒకే భావం పుట్టింది—“మన జీవితాన్ని తీర్చిదిద్దిన ఈ పాఠశాలకు ఏదైనా తిరిగి ఇవ్వాలి.”ఆ ఆలోచన వెంటనే కార్యరూపం దాల్చింది.మిగిలిన మొత్తాన్ని సాధారణంగా ఖర్చు చేయకుండా, పాఠశాల కోసం ఉపయోగించాలని నిర్ణయించారు.₹43,000 చెక్కు — కృతజ్ఞతకు ప్రతీకపూర్వ విద్యార్థులు కలిసి ₹43,000 విలువైన చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి గారికి అందజేశారు.“పాఠశాల అభివృద్ధికి ఉపయోగించండి” అని వినయంతో కోరడం—వారి మనసుల్లో ఇంకా నిలిచి ఉన్న అనుబంధానికి అద్దం పడుతుంది.ఈ చెక్కులో ఉన్నది కేవలం ద్రవ్య విలువ కాదు...ప్రేమ, కృతజ్ఞత, పాఠశాలపట్ల అనురాగం.తమలో ఒకరిని గుర్తించి చేసిన సత్కారంప్రస్తుతం అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న నగేష్‌ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా సత్కరించడం—పూర్వ విద్యార్థుల ఏకత, పరస్పర గౌరవానికి మరొక నిదర్శనం.ఈ కార్యక్రమంలో కుమార్, రామమునిరెడ్డి, షఫి, శివ, గంగాధరేశ్వర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రత్నం పాల్గొని తమ ప్రేమను, బాధ్యతను చూపించారు





## సైబర్ నేరగాళ్లు నుండిఫోన్ కాల్ వస్తే వెంటనే పోలీసులను సంప్రదించండి

ప్రజాభూమి అన్నమయ్య జిల్లా బ్యూరో

సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ కొండారెడ్డి పేర్కొన్నారు సైబర్ నేరాలపై సోమవారం ఈడికి పల్లెలోఅవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటిపి వచ్చింది చెప్పండి అని అడిగితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు అలాగే మీ ఆధార్ నెంబరు బ్యాంకు నెంబరు అడిగిన చెప్పొద్దని తెలియజేశారు.

అలాగే గ్రామంలో శాంతి పద్ధతులపై ప్రతి ఒక్కరూ పరుచుకోవాలి అన్నారు కోడి పందాలు జూదం ఆడిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు బాల్య వివాహాలపై ఐసిడిఎస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వారికి న్యాయం చేయాలన్నారు బాలికలు చదువుకునేటట్లు చూడాలన్నారు కొత్తవారు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఎస్సై రవీంద్రబాబు న్యాయవాది తుమ్మల వంశీకృష్ణ గ్రామ నాయకులు బాబుల్ రెడ్డి నందిని గ్రీన్ అంబాసిడర్లు ప్రజలు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో మెరిసిన వేముల కస్తూర్బా విద్యార్థి



ప్రజాభూమి ,వేముల

ఈ నెల ఏడో తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో నరసరావుపేట నందు నిర్వచించారు ఈ పోటీలలో రాష్ట్ర స్థాయి , టీములో ఆడుటకు వేముల కస్తూర్బా విద్యార్థి వి ఉదయశ్రీ ఎంపికయ్యారు ఈ టీములో పాల్గొని ఆడిన ప్రతిభను వారికి పిఈటి టీచర్ ఎం మనోహరి విద్యార్థిని వి ఉదయశ్రీని స్కూల్ ప్రిన్సిపల్ అయినటువంటి శారదమ్మ అభినందించారు విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలోని గ్రామాల్లో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీల ఏర్పాటు



ప్రజాభూమి, వేముల

పెర్నపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది పార్టీ బలోపేతానికే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సభల్లో అందరూ కలిసికట్టుగా పార్టీ బలో పేతానికి కృషి చేయాలని మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబశివారెడ్డి, జెడ్పిటిసి కోగటం బయపు రెడ్డి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెర్నపాడు గ్రామం లో కమిటీలు నిర్వహిం చారు, ఎంపీపీ చల్ల గంగా దేవి సర్పంచులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం

### - రూ.3 లక్షలు వితరణ



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ నందీశ్వర ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం అందజేసినట్లు కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి వెల్లడించారు. ఆ గ్రామంలోని శ్రీ నందిశ్వర ఆలయ నిర్మాణానికి వేంపల్లె సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైసిపి నాయకుడు రాచినేని వేణుగోపాల్ లు రూ.3 లక్షలు వితరణ చేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, నందిపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతల విరాళం ఎనలేనిదని కొనియాడారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి రెడ్డి



ప్రజాభూమి,వేముల

వేంపల్లె మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య గత కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి బుధవారం మాజీ సర్పంచ్ రామలింగయ్య స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటించి తొందరగా కోలుకోవాలని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం.. చేతల ప్రభుత్వం కాదు

### ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 18 నెలల్లో రాష్ట్రంలో ఏమి అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో అన్నదాతల గోడు పట్టించుకునే వారే కరువయ్యారని, ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించ లేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు. పులివెందుల నియోజకవర్గం లో మెడికల్ కాలేజీ లకు వ్యతిరేకంగా 90 వేల పైచిలుకు సంతకాలు ప్రజలు స్వచ్ఛందంగా చేశారన్నారు. ఆ పుస్తకాలను బుధవారం కడపకు చేర్చడం జరిగిందన్నారు. జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగిందన్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయ న్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజ కవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించా రు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.



## వైసీపీ పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు ఏర్పాటు

### - జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, చక్రాయపేట

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ టి.శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం మహదేవ పల్లె, గంగారపువాండ్ల పల్లె గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చక్రాయపేట వైసీపీ మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ బాలకృష్ణ, సర్పంచ్ శ్రీనివాసులు, రామాంజనేయ రెడ్డి, మోహన్ రెడ్డి, శేషారెడ్డి, జనార్దన్ రెడ్డి, ప్రతాప్, చెన్నారెడ్డి, వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.”

## హక్కుల్లేని జీవితం బానిస

### - విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్

ప్రజాభూమి, వేంపల్లె

హక్కుల్లేని జీవితం బానిస లాంటిదని పరిశ్రమల శాఖ విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి జీవనాభివృద్ధికీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.మల్లేశ్వరమ్మ, డా.ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, షఫివుద్దీన్, కిరణ్మయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీ రచ్చబండ కార్యక్రమం .పులివీడు లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ & రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు . పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. మరియు వైసీపీ నాయకులు సర్పంచ్ రఘునాథరెడ్డి. ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రాజీవ్ భాష. గొడుగు మస్తాన్. నన్నే సాబ్ . నారాయణరెడ్డి.బాలయ్య.బడే సాబ్. అశోక్ రెడ్డి. కొండా రమణారెడ్డి.పి.కృష్ణారెడ్డిఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ. జగనన్న ఆదేశాల మేరకు . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో. నిబద్ధత నిజాయితీ కలిగిన వారిని కమిటీలో ఎన్నుకోవాలని. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని ఇప్పుడు ఎన్నుకున్న వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని. గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు నాయకులకు గుర్తింపు లేదని. తెలుసుకున్న జగన్ అన్న. ఈసారి పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేక గుర్తింపు. మరియు ఆర్థికంగా ఆదాయం వనకుండే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుం



దని. ఇప్పటికే ఈ కూటమి ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు ఇచ్చిన .హామీలను అన్ని నెరవేర్చలేదని కేవలం ఆర్భాటం .హంగామా .తప్ప ప్రజలకు న్యాయం జరగడం లేదని. ప్రభుత్వ మెడికల్ కళాశాల లను ప్రైవేట్ వారికి అప్పగించడం జరుగుతున్నది .దీనివల్ల వైద్యం మరియు వైద్య విద్యార్థులకు పూర్తి అన్యాయం జరుగుతుందని. ఇప్పుడు రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పూర్తిగా కనుమరుగైంది. అని సామాన్యులకు విద్య .వైద్యం . సామాన్యులకు అందుబాటులో లేదని రైతులకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలై ఆత్మహ త్యలు చేసుకుంటున్నారని. ఇప్పుడు ప్రజలందరూ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజలు.అందరు కోరుకుంటున్నారని నాగార్జునరెడ్డి అన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి

### తిరుపతిజిల్లా జడ్జి రామచంద్రుడు

### విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం

### మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని ధ్యాన్చంద్ మైదానంలో టర్ఫ్ కోర్టులో జరుగుతున్న హాకీ మ్యాచ్లను తిరుపతి జిల్లా జడ్జి రామచంద్రుడు, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, హజ్ కమిటీ డైరెక్టర్ మహ బూబ్ భాషా లు బుధవారం వారు తిలకించారు. ఈ సందర్భంగా ముందుగా హాకీ ప్లేయర్స్ ను వారు పరిచయం చేసుకొని వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలో మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఈ మ్యాచ్లో గెలుపొందిన వారి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంద న్నారు. అంతకు ముందుగా వారిని శ్రీకాంత్ రెడ్డి , రాగెస్ బాబు, ప్రవీణ్ కిరణ్, కొండారెడ్డి, విజయ ప్రతాప్ రెడ్డి లు వారిని దుష్యాల్వాలతో సత్కరిం చారు. ఈరోజు జరిగిన మ్యాచ్ లో క్వాటర్ ఫైనల్ కు చేరుకున్న టీంలు విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం ,చిత్తూరు, వెస్ట్ గోదావరి, శ్రీకాకుళం, కడప ,ఈస్ట్ గోదావరి, జట్లు చేరుకున్నాయని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో ప్రతి ఎకరాకు డ్రిప్ పరికరాలు

### ఏపీ యం ఐ పి..పిడి యం. వెంకటేశ్వర రెడ్డి

### దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు డ్రిప్ పరికరాలు అందజేస్తాం

ప్రజాభూమి,వేముల

ఉద్యాన రైతులకు బిందు సేద్యం ఒక వరమని, దీనిని ప్రతి రైతు వినియోగించుకొని లబ్ది పొందాలని కడప జిల్లా ఏపీయంఐపి పిడి యం.వెంకటేశ్వర రెడ్డి అన్నారు.రైతు సోదరులు డ్రిప్ పరికరాల ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏపి యం ఐ పి కడప జిల్లా పిడి యం.వెంకటేశ్వర రెడ్డి అన్నారు.బుధవారం ఉదయం పులివెందుల నియోజకవర్గం వేముల మండలం లో డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను ఏపి యం ఐ పి కడప పి.డి యం.వెంకటేశ్వర రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఏపి యం ఐ పి కడప పిడి యం.వెంకటేశ్వర రెడ్డి డ్రిప్ పరికరాలు అమర్చిన తోటలను సందర్శించారు,డ్రిప్ పరికరాలపై రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.బిందు సేద్యం వల్ల భూగర్భ జలాల పరిరక్షణతో పాటు విద్యుత్ వినియోగం, సాగు ఖర్చులో ఆదా అవుతుందని, రైతుకు రాబడి అధికంగా వస్తుందని తెలిపారు. నీటి వసతి, విద్యుత్ సౌకర్యం ఉన్న వారెవరైనా ఈ పథకం కింద సూక్ష్మనీటి సేద్య పరికరాలు పొందుటకు అర్హులని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరలను అందిస్తుందని, ఇప్పటికే అన్ని గ్రామాల్లో డ్రిప్, స్ప్రింక్లర్స్ ను అందిస్తున్నామన్నారు, దరఖాస్తు చేసుకున్నటువంటి రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అందిస్తామని, ప్రతి ఒక్కరు డ్రిప్ పరికరాలతో వ్యవసాయం చేయడం లాభదాయకం అని వారు అన్నారు,ఇరిగేషన్ అనేది రూట్ జోన్ ల్లో పంటలకు నీటిని మరియు పోషకాలను అనువర్తించే సమర్థవంతమైన విధా నం డ్రిప్ పద్దతి అని,డ్రిప్ వాడకం వల్లనీటి నష్టాలను కనిష్టం చేయడం ద్వారా 50% వరకు సాగు నీటిని ఆదా చేస్తుంది అని,అలాగే విద్యుత్ వినియోగాన్ని ఆదా చేయడం జరుగుతుంది అని,నాణ్యమైన అభివృద్ధితోపాటు దిగుబడిలో 30% కంటే



ఎక్కువ పెరుగుదల వస్తుంది అని,పొలంలో తయారు చేయడం, ఇరిగేషన్, కలుపు తీయడం మరియు ఎరువుల దరఖాస్తు సమయంలో 70% వరకు లేబర్ ఛార్జీలను ఆదా చేయడం జరుగుతుంది అని,50% తగ్గించిన ఎరువులపై ఖర్చు మరియు ఎరువులను డ్రిప్ సిస్టమ్ ద్వారా సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు అని, డ్రిప్ ద్వారా నీటి పారుదల కొరకు సెలైన్ నీటిని ఉపయోగించే అవకాశం ఉంది అని,వాతావరణ తేమ తక్కువగా ఉండటం వల్ల చీడపీడల దాడి తక్కువగా ఉంటుంది అని,డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం ద్వారా సాగు మొత్తం ఖర్చు 40% వరకు అధా అవుతుంది అని వారు అన్నారు, డ్రిప్ పద్దతిలో అరటి పంట లో అధిక దిగుబడి సాధించ వచ్చు అని, అరటిలో అధిక వర్షాల వలన సిగటోగ ఆకు మచ్చ తెగులు వస్తుందని సరైన యాజమాన్య పద్ధతులు పాటించి నివారించుకోవాలి.

ప్రారంభదశలో ఉన్నప్పుడు కార్బండిజమ్ మాంకోజెబ్ లేదా షాప్ మినరల్ ఆయిల్ వంటివి కలుపుకొని పంట ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు అలాగే పలు అంశాలపై అవగా హన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎకరాల వరకు 90ఈ కార్యక్రమం లో వీరితో పాటు అధికారులు ఏపీ యం ఐ పి ఎంఐ ఇంజనీర్ శ్రీనివాసులు,కడప జిల్లా మేఘ కంపెనీ డి సి ఓ చల్లా సునీల్ కుమార్, సిగ్నేట్ భాస్కర్ రెడ్డి, హైదర్, వివిధ కంపెనీల ప్రతినిధులు,సిబ్బంది రైతులు ఉన్నారు.

ప్రజాభూమి

జనరల్ 16

గురువారం 11, డిసెంబర్ 2025

## ఊబలంక హైస్కూలులో సైబర్ క్రైమ్ - డ్రగ్స్ అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రావులపాలెం – మండలంలోని స్థానిక హై స్కూల్‌లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రగ్ అవగాహన కార్యక్రమాన్ని రావులపాలెం టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. శేఖర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలు, ముఖ్యంగా గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువులో ముందుకు సాగి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఉన్నతమైన ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ మొబైల్ ఫోన్ల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని, అనవసర లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఎవరైనా బెదిరించినా భయపడకూడదని, అలాంటి మోసాలకు అత్యాశకు లోనై డబ్బులు కోల్పోకూడదని హెచ్చరించారు. ఎవరైనా డబ్బులు పోగొట్టుకున్న పక్షంలో



1930 నంబర్‌కు 24 గంటల్లో కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విధంగా, మైనర్ పిల్లలకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదని, ఏదైనా ప్రమాదం జరిగితే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయబడతాయని ఇన్‌స్పెక్టర్ శేఖర్ బాబు స్పష్టం చేశారు.

## సిఐటియు అఖిల భారత మహాసభలకు జనవరి 4 చలో విశాఖ

### జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) అఖిలభారత 18 వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ జనవరి 4 తేదిన చలో విశాఖ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు బుధవారం పిలుపు నిచ్చారు. శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ అధ్యక్షతన జిజిహెచ్ ప్రాంగణంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్కా వెంకటరమణ మాట్లాడుతూ 1970 లో సిఐటియు ఏర్పడిందని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సిఐటియు అఖిలభారత మహాసభలు జరుగుతాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరంలో హైదరాబాదులో మహాసభ జరిగిందన్నారు. ప్రస్తుతం 18 వ అఖిలభారత మహాసభలు విశాఖ నగరంలో జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ లేబర్ కోడ్ లు తీసుకొచ్చిందన్నారు. కార్మిక హక్కుల రక్షణ, చట్టాల పరిరక్షణకై ఈ మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. పలివెల వీరబాబు మాట్లాడుతూ సిఐటియు అఖిలభారత మహాసభల నేపథ్యంలో డిసెంబర్ 15వ తేదీన ప్రతి కార్మికుడు తమ ఇంటిపై అరుణ పతాక ఆవిష్కరణ చేయాలన్నారు. కార్మికుల నివాస ప్రాంతాలలో సిఐటియు మహాసభల గురించి ప్రచారం నిర్వహించాలన్నారు. సంఘాల్లో లేని కార్మికులను సంఘటితం చేయాలని సిఐటియు పిలుపు ఇస్తోందన్నారు.ఈ సమావేశంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు జె. శేషు ఆర్. రమేష్ ఎం. ఏసు ఎస్. వాసు, జి. కళ్యాణ్ బి. కృష్ణవేణి బి. మంగతాయారు డి. శారద బి .శ్రీకాంత్ డి. దుర్గాప్రసాద్, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

కాకినాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రత్న మాణిక్యం విచ్చేసి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవుడు స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి మానవ హక్కులు ఊతమిస్తాయన్నారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ ఎలాంటి వివక్షకు గురికాకుండా సమాన హక్కులతో జీవించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1948 డిసెంబర్ 10 తేది న పారిస్ వేదికగా ప్రపంచంలోని దేశాలన్నీ ఓ ఒప్పందంపై సంతకం చేసినప్పటి నుండి డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్. అప్పనమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత ప్రజలకు ఆరు ప్రాథమిక హక్కులను ప్రసాదించడం జరిగిందన్నారు. ఆ హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులు న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డా. వై. పద్మ, డా. కె. శకుంతల, జి. హారతి, కే. శైలజ, ఆర్. మౌనిక, బి. శ్రీనివాస్ రావు, ఎన్. ఆనంద్, కె. కీర్తి, ఆర్. కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నోబెల్ డే

- ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు అధిరోహించలి.
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.డి.సునీత




ప్రజా భూమి ప్రతినిధి – ఏలేశ్వరం

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నోబెల్ డే కార్య క్రమాన్ని రసాయన శాస్త్ర విభాగ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో ఆల్ఫ్రెడ్ నోబెల్ (అల్‌ఫ్రెడ్ నోబెల్ ) ఒక స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త అని , ఇంజనీర్, ఆవిష్కర్త, వ్యాపారవేత్త, డైనమైట్‌ను కనుగొనడం ద్వారా ప్రసిద్ధి చెందారని తన సంపదతో మానవాళికి గొప్ప సేవ చేసిన వారికి ఇచ్చే నోబెల్ బహుమతులను (నోబెల్ ప్రైజెస్ ) స్థాపించారని తెలిపారు. ఇంకా ఆమె మాట్లాడుతూ ఆయన వీలునామా ద్వారా ఈ బహుమతులు 1895లో ప్రారంభమయ్యాయని చెప్పారు , ఇవి శాంతి, సాహిత్యం, వైద్యం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఆర్థికశాస్త్ర రంగాలలో ఇవ్వబడతాయయని అంటే కాక ఆయన జీవిత చరిత్ర ఆవిస్కరణలు విపులంగా వివరించారు. 2025 సంవత్సరానికి సంబందించిన నోబెల్ బహుమతుల పొందిన వ్యక్తుల పరిశోదనల గూర్చి విద్యార్డులకు విపులంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి. సునీత వివరించారు.ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ ఆర్ఆర్సి కొ–ఆర్డినేటర్ డా. ఎస్కే మదీనా, అద్యపకులు వి. రామ రావు , కె. సురేష్. డా. శివప్రసాద్. వీరభద్ర రావు, లక్ష్మి,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన పుష్పా సతీశ్ అద్యపకేత సిబ్బంది అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్డులు పాల్గొన్నారు.

## పిసి అండ్ పిఎన్డిటి యాక్టర్‌ను ప్రతిష్టాత్మకంగా జిల్లాలో అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి




ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ

పిసి అండ్ పి ఎన్ డి టి యాక్ట్ ను ప్రతిష్టంగా అమలు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను బుధ వారం ఆదేశించారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశం మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, పోలీస్ , స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియెట్ అథారిటీ, జిల్లా స్థాయి పీసీ అండ్ పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలన్నారు. కాకినాడ జిల్లా లో ఉన్న 159 స్కానింగ్ కేంద్రాలలో 280 ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా 48 స్కానింగ్ సెంటర్లో డేకాయిట్ ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న పి. హెచ్. సి, సి. హెచ్. సి, సచివాలయం మరియు ప్రైవేటు స్కాన్ సెంటర్ ప్రైవేటు హాస్పిటల్ లలో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ కు సంబందించి టోల్ ఫ్రీ నెంబర్ మరియు వాట్స్ యాప్ మొబైల్ నెంబర్ యొక్క స్టికర్ ను స్కాన్నింగ్ సెంటర్ / హాస్పిటల్ లో రిసెప్షన్ / వెయిటింగ్ హాల్ లో విధిగా ప్రదర్శించే లా చూడాలన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, జిల్లా స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. స్కాన్ సెంటర్స్ నిర్వహిస్తున్న డాక్టర్స్ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిస్తే పీసీ పీఎన్‌డీటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కాన్ సెంటర్‌ను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో 4 నూతనంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు .రెండు అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో నూతన మిషనరీ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని రెండు అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లలో మిషనరీ చేంజ్ చేసేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని, మూడు అల్ట్రాసౌండింగ్ స్కాన్ కేంద్రాలలో ఎంప్లాయిస్ ని మార్చుకునేందుకు అనుమతిని జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక సంస్థలో నూతన ఎంప్లాయిస్ ను చేర్చుకునేందుకు అనుమతి మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పిండ లింగ నిర్ధారణ చట్టం పై ప్రతి గ్రామ స్థాయిలో వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంయుక్తగా గర్భిణీ స్త్రీ గృహాలను సందర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. జిల్లా లో చట్ట వ్యతిరేకంగా గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ కేంద్రాల సమచారము లేక నమోదు చేసి కానీ స్కానింగ్ కేంద్రాలు మరియు అర్హత లేని వైద్యులు వివరములు ఈ దిగువ టోల్ ఫ్రీ నెంబర్ (1800 425 3365 ) మరియు వాట్సాప్ నెంబర్ 9494113365 కు తెలియ చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో డి ఎం అండ్ హెచ్ ఓ జె .నరసింహ నాయక్ , కాకినాడ , ఎస్ బి డి ఎస్ పి కే. సత్యనారాయణ, జీజీహెచ్ సూపరెంటెంట్ డా.జి. మెహర్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ కే. మహేశ్వరరావు, డి ఐ ఓ డా.కెవి సుబ్బారావు, పెద్దాపురం డివిజన్ సూపర్వైజింగ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ .ప్రశాంతి , జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి. నాగార్జున, జి జి హెచ్ రేడియాలజీ డాక్టర్ బి. అనురాధ, జి జి హెచ్ పీడియాట్రిక్ డాక్టర్ బి. రమేష్ బాబు, జిజిహెచ్ పెథాలజీ హెచ్ ఓ డి డా. ఆర్. సంజీవ స్వప్న, చేంజెస్ ఎన్జీవో నుండి కె. వెంకటేశ్వరరావు, ఎస్. అప్పలనాయుడు ఎన్జీవో సభ్యులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రజల నుండి అనూహ్య స్పందన

### భారీ బైక్ ర్యాలీ తో కాకినాడ లో హెూరెత్తించిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి






ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ

ప్రభుత్వ పేదల వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను తక్షణమే నిలుపుదల చేయాలంటూ చేస్తున్న సంతకాల సేకరణ ఉద్యమం కాకినాడలో హెూరెత్తించింది. మాజీ సీఎం, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు కాకినాడ సిటీ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , కాకినాడ సిటీ మేజర్‌గా ఇంచార్జ్ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ముమ్మరంగా సాగింది. పార్టీ నాయకులు కార్యకర్తలు కాకినాడ నగరంలో ప్రజల వద్ద నుండి సేకరించిన 57,812 సంతకాల ప్రతులను కాకినాడ నగరంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో జిల్లా పార్టీ కార్యాలయానికి భారీగా బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పనులు భూస్థాపితం చేయాలన్న చంద్రబాబు కుట్రతో 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని ద్వారంపూడి విమర్శించారు.. రాష్ట్రంలో ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు కొనసాగు తున్నాయని ఆరోపించారు. మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వల్ల వాటికి అనుబంధంగా ఉండే బోధన ఆసుపత్రులలో పేదలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందదని చెప్పారు. ఇంకా రోగనిర్ధరణ అలాగే ఇన్ పేషెంట్ మెడిసిన్స్ కి చార్జ్ చేస్తారని ఆరోపించారు. ఇదిలా ఉండగా మరో వైపు రాష్ట్రం పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో జగన్ ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం ఒక చరిత్రగా అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం పి పిపి పేరిట డ్రామాలు ఆడుతోందని ప్రజలకు అర్థమైందని వివరించారు. వైయస్ జగన్ ప్రభుత్వం హయాంలోనూ 7 మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తికాగా అయిదు కాలేజీలో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి అని చెప్పారు. మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశలలో ఉన్నట్లు వెల్లడించారు. వైయస్సార్సీపి ప్రభుత్వం దిగిపోయేసరికి వాటిలో దాదాపు 3 వేల కోట్లరూపాయలు విలువైన పనులు జరిగినట్లు పేర్కొన్నారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా రూ. 1000 కోట్ల రూపాయలు చొప్పున అయిదు ఏళ్ళు వ్యయం చేస్తే చాలని, కానీ ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా, పి పి పి పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయం తీసుకుందని ధ్వజమెత్తారు. వీటన్నిటి నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి అన్నిటిని ప్రభుత్వం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసాన్నసాగర్, మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, నల్లబెల్లి సుజాత, పసుపులేటి వెంకటలక్ష్మి, శంకర్, రాంబాబు, కార్పొరేటర్లు బన్నీ, కంప్ర బాబి, సంఘాని నందం, అజ్జు, అల్లి రాజబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పలగుప్తంలో డ్వాక్రా సంఘాలకు నాలుగు రోజులు శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి – ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్ప లగుప్తం మండలం మహిళా సమాఖ్య కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావే శంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి, కృష్ణ, డిఆర్‌డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ అయితా బత్తుల సురేంద్రబాబు సమక్షంలో మహిళా సమాఖ్య డ్వాక్రా సంఘలు, సభ్యులు గ్రామ సమాఖ్య లలో రాబోవు 5 సం. కాలంలో ఏ విధంగా అభివృద్ధి చెందాలి. ఆలా అభివృద్ధి చెందడానికి కావలసిన వనరులు ఏమిటి అభివృద్ధి చెందే సమయంలో ఎదురయ్యే ఆవారోదాలు ఏమిటి వాటిని ఎలా అదిగమించాలి వ్యక్తి గత కల, కుటుంబ కల, సామజిక కల అనే విజన్ బిల్డింగ్ పై మండలంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు ,ఈ శిక్షణ కార్యక్రమంలో 42 గ్రామ సంఘాల అధ్యక్షులు మరియు 17 పంచాయతిల వి ఓ ఏ లు పాల్గనడం జరిగిందని, ఈ విజన్ బిల్డింగ్ శిక్షణ 4 రోజులు జరుగుతుందని అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఏ,సురేంద్ర బాబు తెలియజేసినారు.

## విద్య ద్వారానే సమాజంలో గౌరవం. సముచిత స్థానం

- ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ,
- ఘనంగా చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాల రజతోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి ,– ఉప్పలగుప్తం

ఉన్నత విద్య ద్వారానే సమాజంలో సముచిత స్థానం, అరుదైన గౌరవం లభిస్తుందని అమలా పురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఆడపిల్లలకు అసలైన సౌందర్యం విద్య ద్వారానే కలుగుతుందని,విద్యద్వారా లభించిన గౌరవం, హెూదా ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లిలోని చిక్కం సత్తిరాజు మెమోరియల్ జూనియర్ కళాశాల 25 వసంతాల రజతోత్సవ వేడుక బుధవారం ఘనంగా నిర్వహిం చారు. చిక్కం సత్తిరాజు జూనియర్ కాలేజ్ అండ్ అన్నదాన సత్రం, ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ చిక్కం ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ఆనందరావు తోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణ బాబు,అముడా ఛైర్మన్ అల్లాడ సోంబాబు, జనసేన నాయకుడు చిక్కం భీముడు తదితర నాయకులు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లా డుతూ గొల్లవిల్లి లాంటి గ్రామీణ ప్రాంతంలో 25 ఏళ్ల క్రితం చిక్కం, మోటూరి కుటుంబ సభ్యులతో పాటు ఎన్. కొత్తపల్లి కు చెందిన మునసబు రాజు, పొత్తూరు వెంకట పతి రాజు, నడింపల్లి సూర్య నారాయణ రాజు కుటుంబాల దాతృత్వం లో విద్యాసంస్థను నెలకొల్పి నేటికీ పేద వర్గాల పిలల అభ్యు న్నతి కోసం కృషిచే యడం అభినందనీయం అన్నారు. . కళాశాలకు వెళ్లే రోడ్డు మార్గంకు నిధులు మంజూరు చేస్తున్నట్ల వెల్లడించారు.గత 25 ఏళ్లుగా వేలాది మంది పేద విద్యార్థులకు విద్యనందించిన ఏకైక సంస్థగా చిక్కం సత్తి రాజు జూనియర్ కాలేజీ నిలుస్తుందన్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు ఎంతో పేరుగడించి, ఎంతో బిజీగా ఉన్నా కూడా సొంత ఊరిలో వారి పూర్వికులు స్థాపించిన కళాశాల కోసం పరితపించడం అభినందనీయం అన్నారు. మెట్ల రమణ బాబు మట్లా డుతూ గ్రామీణ స్థాయిలో ఉన్న ఇటువంటి విద్యా సంస్థలను ప్రోత్సహించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇంకా ఇక్కడ అగ్రికల్చర్ కోర్సులు వచ్చేందుకు తమ వంతు కృషిచేస్తాన న్నారు. కళాశాల ఛైర్మన్ డాక్టర్ చిక్కం ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా కేవలం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఈ విద్యా సంస్థను తమ పూర్వి కులు స్థాపించారని తెలిపారు. అనంతరం కళాశాలలో చదివి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సహాకాలను, జ్ఞాపికలను ఎమ్మెల్యే ఆనందరావు తదితర నాయకుల చేతుల మీదుగా అందించారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్ర మాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, ఏ ఎం సీ ఛైర్మన్ అధికారి వెంకటజయలక్ష్మి, జనసేన నాయకులు నాగ మానస, చిక్కాల సతీష్, కరస్పాండెంట్, సెక్రటరీ చిక్కం రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు తాళ్ల రవి, చిక్కం బాలసుబ్రహ్మణ్యం, జనసేన నాయకులు నాగుల్లపల్లి రాజు, చిక్కం ఉమామహేశ్వ రరావు, యాళ్ల సతీష్, చిక్కం వెంకటకృష్ణ, సలాది నాగరాజు, కోడి శివ,గనిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల్లేని జీవితం బానిస

### – విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్



ప్రజాభూమి – వేంపల్లె

హక్కుల్లేని జీవితం బానిస లాంటిదని పరిశ్రమల శాఖ విశ్రాంత మేనేజర్ జీ.గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మానవ హక్కులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి జీవనాభివృద్ధికీ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.మల్లేశ్వరమ్మ, డా.ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు గంగాధర్, శ్రీకాంత్ రెడ్డి, షఫివుద్దీన్, కిరణ్మయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల ఒత్తిడి భరించలేకనే మహీధర్‌రెడ్డి ఆత్మహత్యాయత్నం

- నాలుగవ అంతస్తు నుంచి ఎలా దిగుతారు ? ఎలా ఎక్కుతారు ?
- అర్ధరాత్రి అన్నం కోసం బయటకు వెళ్లారంటే అర్థం ఏమిటి
- మీరు అన్నం పెట్టడం లేదనా..? ఆ అన్నం బాగలేదనా ?
- నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం సమాధానం చెప్పాలి.
- వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి





ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి – తిరుపతి

చదువుల ఒత్తిడిని భరించలేకనే మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఆత్మహత్యాయత్నంకు పాల్పడితే ఆ విషయం పక్కదారి పట్టించి అర్ధరాత్రి ఆ పిల్లాడు అన్నం కోసం దొంగ దారిలో బయటకు వెళ్లే ప్రయత్నం చేసి కింద పడినట్టు కళాశాల సిబ్బంది చెబుతున్నారు అని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి ఆరోపించారు. అర్ధరాత్రి వరకు అన్నం పెట్టలేదా, ఒక వేళ మీరు అన్నం పెట్టినా అది బాగోలేక బయట తినడానికి వెళ్లారా,అది కూడా నాలుగవ అంతస్తు నుంచి కిందకు ఎలా దిగుతారు ? మళ్లీ ఎలా ఎక్కుతారు ? రెండు చేతులు కూడా సక్రమంగా పట్టని కిటికీ నుంచి కొందకు దూకారని చెబితే ఎవ్వరు నమ్ముతారన్న ఆలోచన కూడా కాలేజీ సిబ్బంది కళ్లబొల్లి మాటలు చెబుతున్నారంటే వీరిని ఏమనాలి..? నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సూచన మేరకు బుధవారం సంఘటన జరిగిన కాలేజీ ముందు బుధవారం ఆందోళన చేపట్టారు. చంద్రగిరి మండలం అగరాల వద్దనున్న నారాయణ విద్యాసంస్థలో అన్నమయ్యజిల్లా కలికిరికి చెందిన మహీధర్‌రెడ్డి అనే యువకుడు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఆ యువకుడు రక్తపు గాయాలతో పడుండగా కాలేజీ సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ఏం జరిగిందని ఆరా తీయగా అతను కిటికీలో నుంచి బయటకు వచ్చి పైపుల ద్వారా కిందకు దిగే ప్రయత్నంలో కిందపడి దెబ్బలు తగిలినట్టు బుకాయిస్తున్నారన్నారు. నిజంగా పైపుల ద్వారా కిందకు దిగాలని అనుకుంటే చేయి జారితే చచ్చిపోతామని ఆ పిల్లాడికి తెలియదా..? ప్రాణాలకు తెగించి అన్నం కోసం బయటకు వెళతరా ? కాలేజీ సిబ్బంది చెబుతున్న మాటలు చూస్తుంటే అనుమానంగా వుందని, ఆ పిల్లాడిపై చదువుల ఒత్తిడి తేవడం వల్లనే తట్టుకోలేక ఆత్మహత్యప్రయత్నం చేసినట్టుగా తెలుస్తోందన్నారు. నిజాలు బయటకు రావాలంటే పోలీసులు నిశ్పక్షపాతంగా విచారణ జరపాలని, నారాయణ విద్యాసంస్థల యజమాని రాష్ట్ర మంత్రి కావడం వల్ల పోలీసులు ఆ కేసును అణగదొక్కుతారు తప్ప లోతుగా విచారణ చేపట్టరని ఆరోపించారు. లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేసే నారాయణ విద్యాసంస్థల యజమాన్యం పిల్లల రక్షణలో అశ్రద్ధ చూపడం పట్ల విద్యార్థుల సంఘం నుంచి పోరాడుతామని, అవసరమైతే న్యాయ స్థానాల్లో కేసులు వేస్తామని హెచ్చరించారు. అంతకుముందు నారాయణ విద్యాసంస్థ ముందు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో చంద్రగిరి మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు వినోద్, ఎస్వీయూ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆర్సీపురం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, వైవీపాలెం అధ్యక్షులు శేషారెడ్డి, ఎన్ఎల్ఎస్‌పి విద్యార్థి నేత సుందర్, బీఎన్ఎస్ విద్యార్థి సంఘం నేత విక్రమ్ యాదవ్, బీసీ స్టూడెంట్ యూనియన్ నాయకులు తిరుమలేశులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి ఫస్ట్

## 116 గ్రామ పంచాయతీలు 1,16,000 సంతకాలు - తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు చేరిన ప్రతులు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రవైటేకీరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో చంద్రగిరి నియోజకవర్గం ఫస్ట్ ప్లేస్ దక్కించుకుంది. మూడు రోజులకు ముందుగానే కోటి సంతకాల సేకరణకు సంబంధించిన ప్రతులను మండలాల నుంచి తీసుకువచ్చి నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అప్పగించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కష్టపడి సంతకాలు సేకరించిన వారందరికీ ఆత్మీయ విందును ఏర్పాటు చేసి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. అనంతరం మండలాల వారీగా సేకరించిన సంతకాల ప్రతులను ప్రత్యేకంగా తయారు చేయించిన అట్టపెట్టెల్లో పెట్టి సీల్ వేయించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు బుధవారం తిరుపతి జిల్లా పార్టీ కార్యాలయంకు ప్రత్యేక వాహనంలో తరలించారు. తిరుపతి పద్మావతీపురంలోని జిల్లా పార్టీ కార్యాలయంకు తీసుకువెళ్లిన చంద్రగిరి నియోజకవర్గ కోటి సంతకాల ప్రతులను జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు. ఈ అప్పగింత కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు అందుబాటులో లేనందున హాజరుకాకపోవడంతో స్థానిక పార్టీ నేతలు తీసుకువెళ్లి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించారు.

**116 పంచాయతీలు 1,16,000 సంతకాలు :** చంద్రగిరి నియోజకవర్గంలోని 116 గ్రామ పంచాయతీలు,108 గ్రామ సచివాలయల పరిధిలోని పల్లెల్లో కోటి సంతకాల ప్రజా ఉధ్యమాన్ని స్థానిక పార్టీ నేతలు ప్రతి ఇంటికీ తీసుకు వెళ్లారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడం వల్ల కలిగే ఇబ్బంది, జరిగే నష్టాలను వివరించి వారి నుంచి సంతకాలు సేకరించారు. రాజ్యాంగ బద్ధంగా గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం తీసుకున్న ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా ఒత్తిడి తీసుకువచ్చేందుకు వైఎస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఒకేఒక్క పిలుపుతో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సంతకాలు పెట్టి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. తిరుపతి, చిత్తూరు జిల్లాల పరిధిలో ఏ నియోజకవర్గం చేయనంతగా చంద్రగిరి నుంచి అత్యధిక సంతకాలు సేకరించి అందించడంతో భూమన కరుణాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలను అభినందించారు.

# వాకాడు ఏపీ.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు




తిరుపతి జిల్లా వాకాడు మండలం వాకాడు తాలూకా ఎన్నికలు వాకాడు ఇరిగేషన్ కార్యాలయం నందు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలకు గూడూరు తాలూకా కార్యదర్శి ఓ.తనూజ్ కుమార్ ఎన్నికల అధికారిగా తిరుపతి తాలూకా కోశాధికారి ఎం.శ్రీనివాసులు సహఎన్నికల అధికారిగా తిరుపతి జిల్లా కమిటీ కోశాధికారి బి.లలిత్ కుమార్ పరిశీలకులుగా వ్యవహరించారు, మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో ఒక్కొక్క పోస్టుకు గాను ఒక్కొక్క నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికల అధికారి ఓ.తనూజ్ కుమార్ ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు.

**నూతన కార్యవర్గంలో వాకాడు తాలూకా :** అధ్యక్షులుగా టి.కృష్ణయ్య, సహ అధ్యక్షుడు డి.అఖిల్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం.ఎస్ ప్రసాద్, సిహెచ్.కృష్ణారావు, కె.రవీంద్ర కుమార్, కార్యదర్శిగా వై.శంకరయ్య, సంయుక్త కార్యదర్శులుగా జి.సంపూర్ణ డి.మహేంద్ర, టి.సురేష్, మహిళ సంయుక్త కార్యదర్శిగా ఆర్ సరోజనమ్మ, కోశాధికారిగా జె చిట్టెమ్మ, ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వాకాడు కార్యవర్గ సభ్యులు చేత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు, ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ చైర్మన్ ఎస్.సురేష్ బాబు మాట్లాడుతూ..యువతకు, మహిళలకు, గెజిటెడ్ అధికారులకు, సమ ప్రాధాన్యత ఇస్తూ కార్యవర్గాన్ని ఎన్నుకున్న వాగాడు తాలూకా ఎన్జీవో సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి.విద్యాసాగర్ మరియు ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ, నాయకత్వం బలోపేతం అయ్యేవిధంగా సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఉద్యోగల సమస్యల పరిష్కారంలో చురుగ్గా పాల్గొనాలని పటిష్ట నాయకత్వంతో తిరుపతి జిల్లాలో బలమైన తాలూకాగా వాకాడు తాలూకా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు తాలూకా అధ్యక్షులు శ్రావణ్ కుమార్, మరియు నాయుడుపేట అధ్యక్షులు శ్రావణ్, గురు కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి-ప్రమాదాల నుంచి ప్రాణాలు కాపాడుకోండి

## హెల్మెట్ల వాడకంపై గీతాంజలి విద్యార్థులు అవగాహన ర్యాలీ






ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను ధరించి వాహనాలు నడపాలని, హెల్మెట్లు ధరించడం వల్ల ప్రమాదాలు సంభవిస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని ఎం ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు అన్నారు. బుధవారం ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వాహన చోదకులు హెల్మెట్స్ ధరించాలని వినూతన అవగాహన ర్యాలీ నిర్వహించారు. గీతాంజలి పాఠశాల లోని విద్యార్థులు హెల్మెట్లు ధరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించి పాఠశాల నుండి ఆర్ సి పురం వరకు ర్యాలీ చేపట్టారు. పాఠశాల ప్రిన్సిపల్ మాధవి హెల్మెట్లు ధరించడం వల్ల ఉపయోగాలను వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఎస్సై భక్తవత్సలం మాట్లాడుతూ 15వ తారీకు నుండి హెల్మెట్ ధరించని వాహనాలకు పెట్రోల్ బంకు యజమానులు పెట్రోలు నింపరని పేర్కొన్నారు. నో హెల్మెట్.... నో పెట్రోల్ అని నినాదంతోని ఫ్లెక్సీలను పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ నిర్వహించే వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే భారీ జరిమానాలతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వాహన చోదకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల రికార్డులను కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద గీతాంజలి పాఠశాల విద్యార్థులు హెల్మెట్లు ధరించి వినూత్నంగా మానవహారంగా నిలబడి నినాదాలు చేస్తూ వాహన చోదకుల మనసు కలిగేలా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, వెంకటేష్, సి రాజశేఖర్, ఓబుల్ రెడ్డి, ధనంజయులు, మహేష్, రాజేష్, స్థానిక యువత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వాహన చోటుకులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలో వేదాంతపురం అభివృద్ధికి మహర్దశ

## - 3300 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 20.24 లక్షల మంజూరు






ప్రజా భూమి ప్రతినిధితి,రుపతి రూరల్

టిడిపి ప్రభుత్వ హయాంలోనే చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం అభివృద్ధికి మహర్దశ పట్టిందని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చెరుకుల పరంధామ్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం వేదాంతపురం గ్రామపంచాయతీలో కాలనీలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) చొరవతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, అభివృద్ధి పనులకు రూ 20 కోట్ల 24 లక్షలు నిధులు మంజూరు చేయించారని ఆయన పేర్కొన్నారు. తిరుపతి రాయలచెరువు రోడ్డు నుండి చెంచులక్ష్మి కాలనీ వరకు, కొండోళ్ళ కాలనీలో ఆరు వీధులకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డి తెలిపారు. సీనియర్ టిడిపి నాయకులు శ్యామ్ బాబు మాట్లాడుతూ వేదాంతపురం పంచాయతీలో 3300 మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రభుత్వం నుండి ఉపాధి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు చంద్ర, ప్రసాద్, సాయి, మాధవ్ శంకర్, సచిన్, రఘురామిరెడ్డి, గౌతమి కుమార్ స్వామి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్డుకు భూములు పరిశీలించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్



తిరుపతి జిల్లా తిరుపతి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి భవిష్యత్తు అవసరాలు మరియు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి నగర చుట్టు ప్రక్కల ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రోడ్డుకు భూముల సర్వే నిర్వహించారు.



ప్రస్తుతం తిరుపతికి విచ్చేస్తున్న వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి మాస్టర్ ప్లాన్ నిర్మించడం కోసం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా సిబ్బందితో కలిసి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా పరిధిలోని తిరుపతి రూరల్, చంద్రగిరి, ఆర్.సి పురం, రేణిగుంట, వడమాలపేట మండలాలను కలుపుతూ మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి తుడా సిబ్బందితో కలసి సర్వే చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ, ఈఈ, యస్.ఈ, ప్లానింగ్ అధికారి, తుడా అధికారులు పాల్గొన్నారు...

# ఇళ్లత్తూరు ఎం.పి.యు.పి స్కూల్ కాంపౌండ్ వాల్‌కు రు.10 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి – విజయపురం

మండలం ఇళ్లత్తూరు ఎం.పి.యు.పి స్కూల్ కాంపౌండ్ నిర్మాణం చేపట్టి విద్యార్థుల కు రక్షణ కల్పించాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇటీవల గ్రామంలో పర్యటించిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే ఈ సమస్యను చిత్తూరు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విజ్ఞప్తి మేరకు 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

# టీటీడీకి రెండు కార్లు విరాళం

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల



తిరుపతికి చెందిన లోటస్ ఎలక్ట్రిక్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పేరుతో అర్జున్ కొల్లికొండ అనే భక్తుడు బుధవారం టీటీడీకి రూ.10 లక్షల విలువైన సిట్రాయెన్ (ఈసీ3) ఎలక్ట్రిక్ కారును విరాళంగా అందించింది. అదేవిధంగా చెన్నైకు చెందిన శరవనన్ కరుణాకరన్ అనే భక్తుడు రూ.9 లక్షలు విలువైన సిట్రాయెన్ (బసాల్ట్ ఎక్స్ ప్లస్ యంటీ) కారును విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు శ్రీవారి ఆలయం ముందు కార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ రామకృష్ణకు తాళాలు అందించారు.

# శ్రీవారిని దర్శించుకున్న మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠాధిపతి



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

మంత్రాలయ రాఘవేంద్ర మఠానికి చెందిన శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ బుధవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. తిరుమలకు చేరుకున్న టిటిడి ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ అర్చకులు ఆలయం ముందు ఆలయ గౌరవ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు. టిటిడి బోర్డు సభ్యుడు నరేష్, ఆలయ డిఇవో లోకనాథం, పరపతియేదార్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వాకాడులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రమైన వాకాడులోని బుధవారం భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఈ కో – ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ లు ఆనంద్, నసీం అలీ, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొని దివ్యాంగుల పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కో – ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పరికరాల ద్వారా దివ్యాంగుల పిల్లలకు అవగాహన కల్పిస్తూ..పలు యంత్రాల ద్వారా వికలాంగుల పిల్లలకు దిశ నిర్దేశం కల్పిస్తున్నామన్నారు. ఎంఈఓ ఆనంద్ మాట్లాడుతూ..ప్రభుత్వం, దాతల సహకారంతో పిల్లలకు మెరుగైన విద్యుత్ తో పాటు, అనేక యంత్రాల పరికరాల ద్వారా అర్థం చేసుకున్నట్లు విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు...

# గూడూరు అన్న క్యాంటీన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను శాసనసభ్యులు పాశం. సునీల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ భోజనం తీసుకుంటున్న ప్రజలతో కలసి నిలబడి మాట్లాడారు. అనంతరం స్వయంగా ఐదు రూపాయల భోజనం తీసుకుని ప్రజలతో కలిసి భోజనం చేశారు. అన్న క్యాంటీన్‌లో అందిస్తున్న భోజనం నాణ్యత పై ప్రశ్నించగా..అక్కడ భోజనం చేస్తున్న ప్రజలు "ఐదు రూపాయలకే మంచి, రుచికరమైన భోజనం అందిస్తున్నందుకు చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్శనలో ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు...

# చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామంలో ఘనంగా గంగమ్మ జాతర -ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి– తిరుపతి.



చంద్రగిరి మండలం ఐతేపల్లి గ్రామంలో ఘనంగా గంగమ్మ జాతర ప్రారంభమైంది. ఈ జాతరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామస్థులు గ్రామపెద్దలు, నాయకులు,కార్యకర్తలు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాల మధ్య అమ్మవారికి ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్టు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐతేపల్లి గంగమ్మ జాతర లో పాల్గొన్నఎమ్మెల్యే పులివర్తినాని

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించినఎమ్మెల్యే



**ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:** చంద్రగిరి మండలం పరిధిలోని ఐతే పల్లి గ్రామ పంచాయతీలోనడివీధిశ్రీ గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు.ఈ జాతర వేడుకలను పురస్కరించుకొనిప్రముఖ పారిశ్రామికవేత్త క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఏ.వి.రమణమూర్తి,మాజీ జడ్పీటీసీ సరిత,ఎంపీటీసీ ఏ.సీ.శేఖర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఐతే పల్లి గ్రామానికి చేరుకోగానే స్థానిక గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు,ఎమ్మెల్యే పులివర్తి నాని ని శాలువాతో సత్కరించిఘన స్వాగతం పలికారు.ఏ.వి. రమణమూర్తినివాసం నుండిఎమ్మెల్యే పులివర్తి నాని మేళ తాళాలు మధ్య అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, పూజలు నిర్వహించారు.అమ్మవారి దర్శనం అనంతరం,తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్టుతెలిపారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ యార్డ్ చైర్మన్ గౌస్ బాషా,సింగల్ విండో చైర్మన్ రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వీరంగారి రమేష్ రెడ్డి,టిడిపి మండల అధ్యక్షుడు ఎ.జి.పల్లి బాల,ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్,లోకాద్రీనాయుడు,డాక్టర్ వాసు, క్వారీశ్రీధర్ నాయుడు, శానంబట్ల సురేష్ రెడ్డి,జయ చంద్రారెడ్డి,కన్నయ్య నాయుడు,మంగాపురం భాస్కర్ రాయల్,చంద్రబాబు,ఉస్మాన్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసిన చంద్రగిరి ఎమ్మెల్యే నాని



**ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి:** టిటిడి పరిపాలన భవనంలో ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ తో చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని మర్యాదపూర్వకంగా బుదువారం కలిసారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి, 2021 వరదల్లో దెబ్బతిన్న నాలుగు వంతెనల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలి అని ఎమ్మెల్యే టిటిడి ఇవో ను కోరారు. నియోజకవర్గంలోని యర్రవారిపాలెం, పాకాల, తిరుపతి రూరల్ మండలాలలోని ఆలయాలు అభివృద్ధికి ముళ్ళపూడి, పాడిపేట, రామాపురం, తనపల్లి వంతెనల పునర్నిర్మాణం కోసం సాగర్ అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నెరబైలు పంచాయితీలో వెలసిన తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం పునఃనిర్మాణ లో భాగంగా 22 కోట్ల రూపాయలను మంజూరు చేసిన టీటీడీ, మంజూరు చేసిన 22 కోట్ల రూపాయలను త్వరితగతిన అందించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని, శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న కోనేరుకు మరింత నిధులు మంజూరు చేయాలని కోరారు. చంద్రగిరి పట్టణం లో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహిసున్న కొండ చుట్టూకు టిటిడి తరపున నిధులు మంజూరు చేయాలని ఈవో ని ఎమ్మెల్యే కోరారు. తిరుపతి రూరల్ మం డలం పరిధిలోని వెలసిన వకుళమాత ఆలయంలో తెలంగాణ రాష్ట్రం బాసరలో సరస్వతి దేవి ఆలయంలో జరిగే చిన్న పిల్లలకు అక్షర భాస్యం ఎంత ముఖ్యమో అదే తరహాలో వకుళమాత ఆలయంలో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. పాకాల మండలంలోని పలు ఆలయాల అభివృద్ధికి టీటీడీ నిధులు మంజూరు చేయాలని కోరారు. శంకంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రహరీ గోడ, వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఊట్లవారిపల్లి శ్రీవల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి సహకరించాలని, సామిరెడ్డి పల్లి గ్రామంలో అత్యంత పురాతనమైన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కోదండ రామ స్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆలయ పునఃనిర్మానానికి టీటీడీ సహకారం అందించాలని ఈవో ప్రత్యేకంగా కలిసి ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు.

# స్విమ్స్ రేడియాలజి విభాగం ఆధ్వర్యంలో అతిథి ఉపన్యాసం



**ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి**: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ రేడియాలజి విభాగం ఆధ్వర్యంలో శ్రీపద్మావతి మహిళా వైద్యకళాశాల లెక్చరర్ కార్డియాక్ ఎం.ఆర్.ఐ.బేసిక్స్ %ఢ% హెడ్, మెడ క్యాన్సర్లలో గ్లోబల్ ట్రెండ్స్ నందు అనే అంశాలపై అతిథి ఉపన్యాసం నిర్వహించినట్లు మెడికల్ సూపరిటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ డీన్ డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, రేడియాలజి విభాగాధిపతి డా. విజయలక్ష్మి, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషా కళావత్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ మరియు రేడియాలజీ ప్రొఫెసర్ డా. శిల్పా కడియాల డా. అశ్విని కుమార్, డా. ప్రీతిబాల వత్సవ సంయుక్తంగా జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



కన్సల్టెంట్ రేడియాలజిస్టు, క్లినికల్ లీడ్, జార్జ్ ఎలిలాట్ హాస్పిటల్, నేషనల్ హెల్త్ సర్వీసెస్ ట్రస్టు యుకె నుండి విచ్చేసిన డా. అశ్వినికుమార్ కార్డియక్ ఎంఆర్ఐ బెసిక్స్ అనే అంశంపై వివరిస్తూ గుండె యొక్క నిర్మాణాన్ని పనితీరును మరియు వ్యాధులను వివరింగ తెలుసుకోవడానికి మ్యాగ్నెటిక్ రెసోనెన్స్ ఇమెజింగ్‌ను ఉపయోగిస్తారని, ముఖ్యంగా గుండె కండరాల వైఫల్యం కార్డియోమయోపతి, ఇస్కీమిక్ గుండె జబ్బులు గుండె పోటు తర్వాత గుర్తించడంలో ప్రాధాన్యత వుంటుందని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. కన్సల్టెంట్ రేడియాలజిస్టు, స్పెషాలిస్టు ఇన్ హెడ్ అండ్ నెక్ రేడియాలజీ, యూనివర్సిటీ హాస్పిటల్స్ బిర్మింగ్‌గమ్, నేషనల్ హెల్త్ సర్వీసెస్ ట్రస్టు, యు.కె. నుండి విచ్చేసిన డా.ప్రీతిబాల వత్సవ అనే అంశంపై ఉపన్యసించారు. తల మరియు మెడ క్యాన్సర్ ఏడవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా వుంటుందని దీనికి పొగాకు మరియు హెచ్‌పివి వంటి ప్రధాన కారణాలని, ఇవి పురుషులలో 5వ స్థానంలో మహిళల్లో 12వ స్థానంలో నమోద్కెనాయని,ఇవి ప్రదానంగా నోట్లో నయంకాని పుండ్లు, మెడలో గడ్డలు, నిరంతరం దగ్గు గొంతులో మార్పులు చెవి నొప్పి వంటి లక్షణాలుంటాయని ఇలాంటి లక్షణాలు వున్నప్పుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించి మెరుగైనచికిత్స పొందలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు.రేడియాలజీ విభాగాధిపతి డా. విజయలక్ష్మి మాట్లాడుతూ. ఈ క్యాక్రమానికి అనుమతినిచ్చిన స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అతిథులుగా విచ్చేసిన డా. అశ్వినికుమార్ మరియు డా. ప్రీతిబాల వత్సవ కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యూక్లియర్ మెడిసిన్ విభాగాధిపతి డా. కళావత్, రేడియాలజీ డాక్టర్స్ డా. సరళ, డా. పవన్, డా.అమిత విక్రమ, పి.జి.డాక్టర్లు, వివిధ వైద్య విభాగాధిపతులు, పి.జి వైద్య విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నో హెల్మెట్‌నో పెట్రోల్ పై అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి :** తిరుపతి జిల్లా ఎస్ పి ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, చంద్రగిరి మండలంలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున, వాటి నివారణ నిమిత్తం ప్రత్యేక కార్యాచరణ రూపొం దించబడింది.ఇందులో భాగం గా చంద్రగిరి సి ఐ సురేష్ కుమార్ సూచనల మేరకు, చంద్రగిరి మండలం, తొండవాడ పంచాయతీ, బస్టాండ్ వద్ద ఎస్సైలు రవీంద్రనాథ్, అనిత మరియు సిబ్బంది కలసి వాహనదారులను తనిఖీలు నిర్వహించి, నో హెల్మెట్ ఎనో పెట్రోల్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు వాహనదారులకు సూచనలు సలహాలు అందించారు.హెల్మెట్ లేనివారికి హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని, ఆగస్టు 15 నుంచి హెల్మెట్ ధరించని వారికి వాహనాలకు పెట్రోల్ నింపరని, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సురక్షితంగా గమ్యాన్ని చేరాలని సూచనలు అందించారు.ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, మరియు మైనర్లు వాహనాలు నడపడం వంటి అనేక అంశాలను వాహనదారులకు వివరించారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయకండి

## వైసీపీ కోట మండలం ప్రధాన కార్యదర్శి పాముల.సురేంద్ర



**ప్రజాభూమి ప్రతినిధి - కోట**: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడం కోసమే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అమలు చేస్తోందని అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండలం ప్రధాన కార్యదర్శి పాముల.సురేంద్ర పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా గూడూరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలలో ప్రజల నుండి సేకరించిన సంతకాల పత్రాలను బుధవారం ఉమ్మడి నెల్లూరుజిల్లా ఎమ్మెల్సీ, గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మెరిగ మురళీధర్ ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా కార్యాలయానికి జెండా ఊపి తరలించారు. గూడూరులో జరిగిన కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాముల.సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాముల.సురేంద్ర మీడియాతో మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడనే ఉద్దేశ్యంతో జననేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో దూర దృష్టితో పేద విద్యార్థులు అతి తక్కువ ఫీజులతో వైద్య విద్యను అభ్యసించాలన్నా సదుద్దేశ్యంతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి అందులో 7 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తిచేసి 5 కళాశాలలో తరగతులు సైతం ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు వైద్యం అందించాలని బృహత్ సంకల్పంతో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తే 2024 ఎన్నికల్లో కల్లబొల్లి హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న వైద్య కళాశాలల నిర్మాణం పూర్తి చేస్తే జగన్ కు మంచి పేరొస్తుందనే దుర్బుద్ధితో కళాశాలల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు విడుదల చేయలేదని అన్నారు. అంతటితో ఆగకుండా పిపిపి పేరిట కుట్రపూరితంగా దుర్మార్గంగా కళాశాలలను ప్రైవేటీకరణ చేసిందన్నారు. దీంతో తమ పార్టీ అధినేత కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తూ కోటి సంతకాలు సేకరించి గవర్నర్ కు అందజేసి తద్వారా ప్రజాభీష్టాన్ని గవర్నర్ కు స్పష్టంగా తెలియజేయాలని నిర్ణయం తీసుకొన్నారన్నారు. జగన్ ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ - ప్రజా ఉద్యమంలో భాగంగా కోట మండలంలో కోటి సంతకాల సేకరణ ఉద్దేశ్యాన్ని, పీపీపీ విధానం వల్ల కలిగే నష్టాలను క్షేత్ర స్థాయిలో బహిరంగ సభల ద్వారా ప్రజలను చైతన్యపరచి వారి నుండి స్వచ్ఛందంగా సంతకాలు సేకరించామన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలి

## విజన్ బిల్డింగ్ పై శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ పీడీ శోభన్ బాబు




**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలని డి.ఆర్.డి.ఏ పీడీ శోభన్ బాబు ఆకాంక్షించారు. బుధవారం పిచ్చాటూరు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంసీఎల్ఎఫ్ సిఐఎఫ్ స్థాయిలలో విజన్ బిల్డింగ్ ట్రైనింగ్ డెమోస్ట్రేషన్ పై బుధవారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్ బాబు హాజరై శిక్షణార్థులకు దిశ నిర్దేశం చేశారు.ఎంసీఎల్ఎఫ్ సిఐఎఫ్ స్థాయిలో విజన్ బిల్డింగ్ ద్వారా సమూహాలు ఆత్మనిర్భరత సాధించే దిశగా ముందుకు సాగాలి అని ఆయన తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో ఐబీడీపీఎం వెంకటేష్ , ఐబీఏపీఎమ్ రాధమ్మ హెచ్డి ఏపీఎం చంద్రబాబు మాట్లాడుతూ సంఘాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీల పారదర్శకత, ఫండ్ వినియోగం, భవిష్యత్ ప్రణాళికలు, క్లస్టర్ లెవల్ ఫంక్షనింగ్‌పై తార్కికంగా వివరించారు.

# సూళ్లూరుపేటలో ప్రజాదర్బార్ ప్రజా సమస్యల స్వీకరణ పరిష్కారం



**ప్రజాభూమిప్రతినిధి - నూళ్లూ రుపేట టౌన్**: సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11:00 గంటలకు సూళ్లూరుపేటలోని ఎంపిడిఓ కార్యలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అని ఒక ప్రకటనలో ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఈ ప్రజాదర్బార్‌లో ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసి, తక్షణ పరిష్కార మార్గాలు పొందే అవకాశం ఎమ్మెల్యే అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. సమస్యలను అర్జీ రూపంలో స్పష్టంగా వ్రాసుకొని, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్,అర్జీ లో స్పష్టంగా వ్రాసుకొని రావాలి. అని ప్రజలకు తెలిపారు.దానితోపాటు సంబంధిత పత్రాలు తప్పనిసరిగా జతచేయాలి. అని తెలియజేశారు.

# ఎస్బిఐ ద్వారా రైతులకు చేయూత

## రైతులు బ్యాంకు లను సద్వినియోగం చేసుకోండి

## ఎస్బిఐ ద్వారా అన్నీ రకాల రుణాలు అందిస్తాం : బ్రాంచ్ మేనేజర్ అంజద్ అలీ



**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వివిధ రుణాల ద్వారా రైతులకు చేయూత నందిస్తుందని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎం. దేవ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో రైతులకు ఎస్బిఐ అందించే రుణాలు పై అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ మేనేజర్ దేవ ప్రసాద్ మాట్లాడుతూ డ్రిప్, రెయిన్ గన్, స్పింకర్లు, పాల ఉత్పత్తి, డైరీ వంటి రకరకాల రుణాలు తన బ్యాంకు అందిస్తుందన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి లాభదాయకమైన వ్యవసాయం చేయడానికి రైతులకు తమ సంస్థ రుణాలు అందిస్తుందని, వాటికి ప్రభుత్వం నుండి సబ్సిడీ వస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పిచ్చాటూరు బ్రాంచ్ మేనేజర్ బి.అంజద్ అలీ మాట్లాడుతూ రైతులు ఎస్బిఐ ద్వారా వివిధ రుణాలు పొందడానికి అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ ను సంప్రదించాలని ఆయన వెల్లడించారు. లేకుంటే మీరు కట్టే డబ్బులు ప్రీమియం కాలం పూర్తయిన వెంటనే వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని ఎస్బిఐ లైఫ్ మేనేజర్ ఈ. రాజేష్ కుమార్ వివరించారు. అనంతరం బ్యాంక్ అధికారులు, రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బి.అంజద్ అలీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా జరిమానాలు తప్పవు

## ద్విచక్ర వాహనదారులకు సూచనలు పిచ్చాటూరు ఎస్సై బి. రాఘవేంద్ర



**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :**మండలం లోని కీలపూడి బైపాస్ వద్ద బుధవారం నూతన ఎస్సై బి. రాఘవేంద్ర పర్యవేక్షణలో పోలీసులు ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. హెల్మెట్ లేకుండా బైక్ నడిపే వారిని ఆపి, వారికి కౌన్సెలింగ్ ఇస్తూ చట్టపరమైన నియమాలను వివరించారు. వాహనం నడపేటప్పుడు లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా వెంట ఉండాలని ఎస్సై తెలిపారు. ఇవి లేకుండా బండి నడపడం చట్ట ఉల్లంఘన అవుతుందని, తప్పనిసరిగా జరిమానాలు, చట్టపరమైన చర్యలు ఎదురవుతాయని హెచ్చరించారు.

# గ్యాస్ బిల్ అమౌంటు కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్న వారిపె

## చర్యలు తీసుకుంటాం , జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య




**ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్**: గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేసే గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య గ్యాస్ డీలర్లను హెచ్చరించారు. బుధవారం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లాలోని గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐ వి ఆర్ ఎస్ పాజిటివ్ ప్రిస్క్రిప్షన్ సర్వే మీద మన జిల్లాలో 28 గ్యాస్ డీలర్ల పై ఎక్కువ పాజిటివ్ కాల్స్ వచ్చాయని అన్నారు. గ్యాస్ డీలర్లకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ చేసినప్పుడు గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేయుచున్నారని ఐవిఆర్ఎస్ రిపోర్ట్స్ లో పాజిటివ్గా వచ్చాయని, కావున మీ గ్యాస్ డెలివరీ బాయ్స్ కి నియమ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు. ఇలాంటివి జిల్లాలో మరల పునరావృతం అయితే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

## రెవెన్యూ భూసమస్యలు, రీ సర్వే అంశాలపై సమీక్షా

## జిల్లా, డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో సమీక్ష




**ప్రజాభూమి కలేక్టరేట్ - తిరుపతి:**జిల్లాలోని డివిజనల్, మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ,జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్. వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లాలోని,డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పి ఎమ్ ఎ వై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులర్జేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ - వెబ్ ల్యాండ్, మాటేషన్ ఐ వి ఆర్ ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు.